ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-3-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 35, పేజీలు : 10+4 వెల : 6.50

రేవంత్‌కు అదనపు భద్రత: హైకోర్టు ఆదేశం 2లో
జిహెచ్‌ఎంసిలో 31 వేల బర్త్, డెత్ సర్టిఫికెట్లు రద్దు 7లో

# కార్పొరేట్ కాలేజీలపై కొరడా




## సాత్విక్ ఆత్మహత్య నేపథ్యంలో నార్సింగ్ శ్రీచైతన్య గుర్తింపు రద్దు

### ఇంటర్‌బోర్డు నిర్ణయం.. కాలేజీల ప్రచారం నియంత్రణకు కమిటీ

### నోటిఫికేషన్ ఇచ్చాకే అడ్మిషన్లు.. ముందే జరిపితే కఠిన చర్యలు

### కళాశాలలు, టిపిజెఎంఎ ప్రతినిధుల సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీలపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. ఇకపై వచ్చే ఏడాది నుంచి కార్పొరేట్ కాలేజీల ప్రచారంపై నియంత్రణ చేపట్టనుంది. అలాగే అడ్మిషన్లను కూడా ఇంటర్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసిన సమయంలోనే తీసుకోవాలని.. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కార్పొరేట్ కాలేజీలను ప్రభుత్వం హెచ్చరించింది. సాత్విక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న నార్సింగిలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీకి వచ్చే ఏడాది 2023-24లో గుర్తింపును ఇవ్వొద్దని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న నేపథ్యంలో కార్పొరేట్ కాలేజీల ప్రతినిధులతో పాటు.. తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజ్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమవారం సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణతోపాటు.. కార్పొరేట్ కాలేజీల నియంత్రణకు తీసుకోవల్సిన చర్యల కోసం ప్రత్యేకంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న నార్సింగి శ్రీచైతన్య కాలేజీ యాజమాన్యం ఇంటర్‌బోర్డుకు క్షమాపణలు చెప్పినట్టు తెలిసింది. 2023-24 విద్యా సంవత్సరంలో నార్సింగిలోని శ్రీచైతన్య కాలేజీకి గుర్తింపు ఇవ్వబోమని అధికారులు శ్రీచైతన్య ప్రతినిధులకు స్పష్టం చేశారు. అలాగే వచ్చే ఏడాది నుంచి కార్పొరేట్ కాలేజీలు చేసే ప్రచారంపై పూర్తిస్థాయిలో నియంత్రణ చేపట్టాలని నిర్ణయించింది. కార్పొరేట్ కాలేజీల ప్రచారంపై నియంత్రణ చేపట్టడానికి 7 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కమిటీలో శ్రీచైతన్య, నారాయణ కార్పొరేట్ కాలేజీల నుంచి ఒక్కో ప్రతినిధి, టీపీజేఎంఏ నుంచి ఒకరు, మేడ్చల్ మల్కాజ్‌గిరి డీఐఈవో, ఇంటర్ బోర్డు నుంచి ఉన్నతాధికారి ఒకరు, కార్పొరేట్ కాలేజీల నుంచి మరికొందరు ప్రతినిధులతో కమిటీని ఏర్పాటు ≫7


సోమవారం రాజ్‌భవన్‌లో ప్రసంగిస్తున్న గవర్నర్

# విమర్శించినా.. వివక్ష చూపినా వెనక్కి తగ్గను

## నన్ను దూషించిన వారికి రివార్డులా?

### రాజ్‌భవన్ మహిళా దినోత్సవంలో గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి6:** అత్యున్నతమైన రాజ్‌భవన్ కూడా అవమానపరుస్తున్నారని గవర్నర్ తమిళిసై సౌందరాజన్ పేర్కొన్నారు. సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఆమె ఉద్వేగపూర్వకంగా ప్రసంగించారు. తనను అవమానించిన వ్యక్తిని శిక్షించకుండా బహుమతిని అందించారని విమర్శించారు. ఈ చర్యతో తెలంగాణ ప్రజలకు సిఎం సమాధానం చెబుతున్నారని గవర్నర్ ప్రశ్నించారు. నన్ను తీవ్ర పదజాలంతో దూషించిన వారికి రివార్డులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళాలోకానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఆమె ప్రశ్నించారు. తనకు ఎలాంటి వ్యక్తిగత లక్ష్యాల్లేవని... గవర్నర్‌గా పరిధికి లోబడి పనిచేస్తున్నానని తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. తన గురించి సామాజిక మాధ్యమాల్లో ఇష్టారీతిన వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు. తనపై ఎన్ని విమర్శలు చేసినా... వివక్షచూపినా వెనక్కి తగ్గనని తేల్చి చెప్పారు. ఎవరెన్ని మాటలన్నా పట్టించుకోనని... ఓ సోదరిలా ≫2



# తీహార్ జైలుకు సిసోడియా

## మరో రెండు వారాలు రిమాండు

### గోరంట్ల బుచ్చిబాబుకు షరతులతో బెయిలు

### లిక్కర్ స్కాంలో కీలక పరిణామాలు



**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో సోమవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయి సిబిఐ కస్టడీలో వున్న ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీలోని రౌస్‌అవెన్యూ కోర్టు సోమవారం రెండు వారాల రిమాండు విధించింది. సిసోడియా కస్టడీ ముగియడంతో ఆయనను సిబిఐ అధికారులు సోమవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన న్యాయస్థానం సిసోడియాకు రెండు ≫2



సిరిసిల్లలో సోమవారం ముస్లిం షాదీఖాన భవనాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

# వచ్చే 9 నెలలు అంతా అప్రమత్తం

### రాష్ట్రంలో గురుకుల విద్యపై యేటా ఆరు వేల కోట్ల ఖర్చు

### విదేశాల్లో 7 వేల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం

### మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 6, ప్రభాతవార్త:** రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలలు మనం అందరం అప్రమత్తంగా ఉండాలి.. ఎందుకంటే లేని పంచాయితీలు పెట్టి కులం, మతం పేరిట గెలికి కయ్యాలు పెట్టుకునేవారున్నారు..వారిని ఓ కంట కనిపెట్టుకుంటూ వారి ఉచ్చులో పడకుండ ఉండాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సోమవారం మంత్రి కెటిఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. సిరిసిల్ల పట్టణంలో మైనారిటీ సంక్షేమశాఖ, ఎమ్మెల్యే నిధులు ఒక కోటి 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ముస్లీం షాదీఖాన భవనంను మంత్రి ప్రారంబించారు. అనంతరంజరిగిన సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ కొంత మంది కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఏ కులం, మతంలో పుట్టినా పేదవాడు పేదవాడేనని అందుకే సిఎం కెసిఆర్ పేదరికమే గీటురాయిగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణలో పేదలకు కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని పెర్కొన్నారు. గురుకులాల ద్వారా మంచి శిక్షణ అందించి ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల పిల్లలను ≫2

# గోదావరి, కావేరి లింక్‌కు ఓకే!

### ఆరు రాష్ట్రాల సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకారం

### మిగులు జలాలపై తెలంగాణ విజ్ఞప్తిని పరిశీలిస్తామన్న జాతీయ జల అభివృద్ధి సంస్థ


సోమవారం హైదరాబాద్‌లో ఆరు రాష్ట్రాల అధికారుల సమావేశం దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి6:** గోదావరి-కావేరీ నదుల అనుసంధానంపై హైదరాబాద్ జలసౌధలో జాతీయ జల అభివృద్ధి సంస్థ భేటీ జరిగింది. సోమవారంనాడు ఎన్‌డబ్ల్యుడిఏ సంస్థ ఛైర్మన్ భోపాల్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్‌తో పాటుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు,కేరళ రాష్ట్రాల ఉన్నతాధికారులు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ సమావేశం వివరాలు వెల్లడించారు. ఈ భేటీలో రెండులో రెండు లింక్స్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఒకటి రాజస్తాన్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఉపయోగపడే.. పర్వతీ-చంబల్ లింక్‌పై చర్చ జరిగిందని తెలిపారు. వీటిపై చర్చించి ఆయా రాష్ట్రాల అధికారులకు అభిప్రాయాలు పంపించినట్లు వెల్లడించారు. ఇక రెండోది దక్షిణాది రాష్ట్రాలకు,ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు ఉపయోగపడే ప్రాజెక్టు గోదావరి,కృష్ణా,పెన్నా,కావేరి లింక్ గురించి చర్చించినట్లు వివరించారు. డిపిఆర్‌పై ఇప్పటికే అన్ని రాష్ట్రాలు అభిప్రాయాలు తెలిపాయన్న వెదిరె శ్రీరామ్.. సూత్రప్రాయంగా అన్ని రాష్ట్రాలు ఆమోదం తెలిపాయన్నారు. తమ ప్రాజెక్టులను ఆమోదించిన తర్వాత మిగులు జలాలను తీసుకుంటే ఇబ్బంది లేదని తెలంగాణ తెలిపిందని వెల్లడించారు. డిపీఆర్‌లను ఆమోదించాలని కోరారని తెలిపారు. మార్గదర్శకాలకులోబడి డిపీఆర్‌లు ఆమోదిస్తామని చెప్పామని స్పష్టం చేశారు. సాంకేతిక అంశాలను పరిశీలించి ఇచ్చంపల్లికి అటూ ఇటుగా ఆనకట్ట నిర్మిస్తామని చెప్పారు. తమ వాటాకు ఇబ్బంది ఉండరాదని ఏపీ పేర్కొన్నట్లు చెప్పారు. ఏపీ,తెలంగాణ కేటాయింపులు కాకుండా మిగిలిన జలాలనే తరలిస్తామని వెల్ల డించారు. దీనిపై ఛత్తీస్‌గఢ్ ఆమోదం తీసుకున్న తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. తమకు వాటా పెంచాలని తమిళనాడు,పుదుచ్చేరి,కేరళ రాష్ట్రాలు కోరాయని తెలిపారు. 90:10 నిష్పత్తిలో నిధుల ఖర్చు జరిగిందన్నారు. అన్ని రాష్ట్రాలు ఒప్పించే ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. రెండు,మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. చత్తీస్‌గఢ్‌లో విడిగా చర్చలు జరుపుతామన్న ఆయన... వాళ్ల మిగులు నీటి వినియోగం, పరిహారం అంశాలపై చర్చిస్తామని వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి స్థాయిలో చత్తీస్‌గఢ్‌తో చర్చ జరుగుతోందని, ఆరు నెలల్లో గోదావరి-కావేరి లింక్‌పై రాష్ట్రాలు ఏకాభిప్రాయం సాధిస్తామని తెలిపారు. జాతీయ నదుల అనుసంధాన సంస్థ-నీరా త్వరలో ఏర్పాటవుతుందని పేర్కొన్నారు. నదుల అనుసంధానంపై అన్ని రాష్ట్రాలు సానుకూలంగా స్పందించాయని తెలిపారు. గోదావరి-కావేరీ అనుసంధానంలో మొదటి దశలో141 టిఎంసీల నీటిని తరలించాలని ప్రతిపాదన ఉందన్నారు. 43వేలకోట్లు వ్యయం అవుతుందని అంచనా ఉందని, గోదావరిలో ≫7

# రాకేష్ నేరస్తుడే

### ఎన్ఆర్ఐ జయరాం హత్య కేసులో నాంపల్లి కోర్టు నిర్ధారణ.. తొమ్మిదో తేదీన శిక్ష ఖరారు

### ముగ్గురు పోలీసు అధికారులు సహా 11 మంది నిందితులపై అభియోగాలు కొట్టివేత

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలో సంచలనం రేపిన ఎన్ఆర్ఐ చిగురుపాటి జయరాం దారుణ హత్యోదంతంలో హైదరాబాద్‌కు చెందిన కరుడు గట్టిన నేరగాడు రాకేష్ రెడ్డి నేరం చేసినట్లు నాంపల్లి క్రిమినల్ కోర్టు నిర్ధారించింది. ఈ కేసులో మార్చి తొమ్మిదవ తేదీన రాకేష్ రెడ్డికి శిక్షను ఖరారు చేయనున్నట్లు సో మవారం సాయంత్రం నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రకటించింది. కాగా ఇదే కేసులో అభియోగాలు ఎదుర్కొన్న ముగ్గురు పోలీసు అధికారులతో పాటు 11 మంది సహ నిం దితులను నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే రాకేష్ రెడ్డిని భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఆర్ఐ చిగురుపాటి జయరాం హత్య ఎంత సంచలనం రేపిందో అందరికి తెలిసిందే. 2019 జనవరి 31వ తేదీన జయరాంను రాకేష్ రెడ్డితో పాటు మరో 11 మంది జుబ్లీహిల్స్‌లోని రాకేష్ రెడ్డి ఇంట్లో దారుణంగా హత్య చేయడం తెలిసిందే. ఇనుపరాడ్లతో కొట్టి, గొంతు నులమడం ద్వారా జయరాంను హ త్య చేసిన దుండగులు ఆ తరువాత ఆయన శవాన్ని కారులో ఎపిలోని కృష్ణా జిల్లా నందిగామకు తీసుకువెళ్లి అక్కడ రోడ్డు పక్కన కారులో వుంచి, శవం ముఖంపై కొ ం బీరు చల్లి, చేతిలో బీరు సీసాను వుంచి అక్కడి నుంచి పారిపోయారు. మరుసటి రోజున అంటే ఫిబ్రవరి ఒకటవ తేదీన జయరాం మృతదేహం కారులో రోడ్డు పక్క న వుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. చూసేవారికి ఇది మద్యం మత్తులో జరిగిన ప్రమాదంగా కనిపించినా పోలీసులు తమదైన శైలి లో విచారణ చేబట్టి జయరాంది హత్యగా నిర్ధారించారు. అనంతరం దీనిపై మరింతగా ఆరా తీస్తే జయరాంను హైదరాబాద్‌లో హత్య చేసి ఆయన శవాన్ని నందిగామ కు తరలించినట్లు తేలింది. దీంతో ఈ కేసును ఎపి నుంచి హైదరాబాద్‌కు బదిలీ చేశారు. దీని తరువాత జయరాం కేసును జూబ్లీ హిల్స్ పోలీసులు విచారణ చేబట్టి అన్ని కోణాల్లో విచారించగా ఈ కేసులో మొదటి నిందితుడుగా ≫2

# తైవాన్‌కు రండి

### మీ విజన్ ప్రేరణాత్మకం

### సిఎం కెసిఆర్‌కు ఫ్యాక్స్‌కాన్ గ్రూప్ ఛైర్మన్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి6:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కల్వకుం ట్ల చంద్రశేఖరరావు చేస్తున్న కృషి, ఆయన విజన్ తనకు ఎంతో ప్రేరణ ఇచ్చిందని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూపు ఛైర్మన్,యంగ్ లియూ పేర్కొన్నారు. కొంగర కలాన్‌లో ఫాక్స్‌కాన్ ఉత్పత్తి తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు ఆయన వెల్లడించారు. మార్చి రెండో తేదీన ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూ... ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యంగ్ లియు సోమవారం సిఎం కెసిఆర్‌కు లేఖ రాశారు. జరిగిన సమావేశంలో సిఎం కెసిఆర్‌తో జరిగిన చర్చలను తన లేఖలో ఛైర్మన్ ప్రస్తావించారు. హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా తనకు,తన బృందానికి అందించిన ≫7

# హాసన్, నిహారిక అరెస్టు

### నవీన్ హత్యకేసు కొత్త మలుపు

### హరిహరకృష్ణ విచారణలో మరిన్ని ఆసక్తికరమైన అంశాలు వెల్లడి

### పోలీసులకు లొంగిపోయే ముందు నవీన్ అవయవభాగాలను తగులబెట్టిన నిందితుడు

### వివరాలు వెల్లడించిన డిసిపి సాయిశ్రీ

### మరికొందరు అరెస్టయ్యే అవకాశం


సోమవారం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ

**అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 6 ప్రభాతవార్త:** సంచలనం రేపుతున్న బిటెక్ విద్యార్థి నవీన్ హత్య కేసులో హరిహరకృష్ణ స్నేహితులు, హసన్, నిహారికరెడ్డిలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గత నెల 17వ తేదీన నగర శివారులో అబ్దుల్లాపూర్‌మెట్‌లో జరిగిన బిటెక్ విద్యార్థి నెనావత్ నవీన్ హత్యకు సంబంధించి నిందితుడు హరిహరకృష్ణ 24వ తేదీన పోలీసులకు లొంగిపోవడంతో పోలీసులు అతనిని రిమాండ్‌కు తరలించి తదుపరి విచారణకోసం పోలీసు కస్టడీకి తీసుకున్నారు.

కాగా నిందితుడు హత్య చేసిన రోజు బ్రాహ్మణ పల్లిలో నివసించే అతని స్నేహితుడు హాసన్‌వద్దకు వెళ్లి హత్య వివరాలు చెప్పి మృతదేహంయొక్క అవయవభాగాలను నిందితుడు హరిహరకృష్ణ, స్నేహితుడు హాసన్ కలిసి మన్నెగూడ ప్రాంతంలో పడవేసారు. అనంతరం నిందితుడికి హాసన్ వాళ్లింట్లో షెల్టర్ ఏర్పాటు చేసాడు. మరుసటిరోజు 18వ తేదీన నిందితుడు హరిహరకృష్ణ హస్తినాపురంలో నివసించే తన స్నేహితురాలు నిహారికరెడ్డి కలిసి నవీన్ హత్య వివరాలను తెలియజేసి రూ. 1500 తీసుకుని హత్య చేసిన ప్రాంతానికి తీసుకెళ్లి కొద్ది దూరం నుండి నిహారికరెడ్డికి సంఘటనా స్థలాన్ని చూపించి నిందితుడు హరిహరకృష్ణ అక్కడినుండి వెళ్లిపోయాడు. నిందితుడు హరిహరకృష్ణ పోలీసులకు లొంగిపోయేముందు తన స్నేహితుడు హాసన్‌తో కలిసి పడేవేసిన మృతదేహానికి సంబంధించిన అవయవ భాగాలను హత్య జరిగిన ప్రాంతానికి తీసుకువచ్చి హత్యకు సంబంధించి ఎలాంటి ఆనవాలు లభించకుండా తగులబెట్టి నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు. హత్య జరిగిన అనంతరం నిందితుడు వారి స్నేహితులు హాసన్, నిహారికరెడ్డికి విషయాన్ని చెప్పి వారి సహకారం తీసుకున్నప్పటికీ వారిద్దరూ హత్యకు సంబంధించి స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, పోలీసులకు చెప్పకపోవడంతో పరోక్షంగా నిందితుడికి సహకరించడంతో సోమవారం హాసన్, నిహారికరెడ్డిలను పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ తెలిపారు. పోలీసు కస్టడీలో ఉన్న నిందితుడు హరిహరకృష్ణ వద్దనుండి మరికొన్ని అంశాలను రాబట్టే విధంగా విచారణ చేపడుతున్నారు. ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తున్నాయి.


గంపలో పులి పిల్లలు

# పిల్లి పిల్లలు కాదు.. పులి పిల్లలే!

### తల్లి వస్తే ఏమవుతుందోనని గ్రామస్థుల ఆందోళన

### నంద్యాల జిల్లా పెద్దగుమ్మడాపురంలో ఘటన

**కొత్తపల్లి,మార్చి 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలో నాలుగు పులి పిల్లలు కనిపించడంతో పెద్ద కలకలం రేపింది. సోమవారం ఉదయం ఓ యువకుడు బహీర్భూమికి వెళుతుండగా సమీపంలో ముళ్ళ పొదలలో పిల్లల శబ్దాలు రావండతో వెళ్ళి చూడగా నాలుగు ≫2



సోమవారం న్యూఢిల్లీలో ఎన్‌డిఎంఎ మెంబర్ సెక్రటరీ కమల్ కిషోర్ మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

# వెనక్కి తగ్గను

ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు.ఎరాష్ట్రంలో యువత ఆత్మహత్యలు బాధాకరమని,మెడికో ప్రీతి మరణం తనను చాలా కలచివేసిందని విచారం వ్యక్తం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో గవర్నర్‌తో పాటు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ తదితరులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో రాణించిన వారికి గవర్నర్ అవార్డులు అందించారు.

# పులి పిల్లలే!

పులి పిల్లలు ఉండడాన్ని చూసి భయంతో పరుగులు తీసి గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. స్థానికులు అందరు వెంటనే అక్కడికి వెళ్ళి తప్పి పోయిన పిల్లల కోసం తల్లి వస్తుందని కొంత సేపు వేచి చూచి రాకపోవడంతో వెంటనే అటవిశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వెంటనే వాటిని ఓ గదిలో వేశారు. విషయం తెలుసుకున్న అటవిశాఖ అధికారులు అక్కడికి చేరుకొని పశు వైద్యుల పర్యవేక్షణలో ఆపిల్లల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి ఆరోగ్యంగా ఒడడంతో వెంటనే వాటిని తల్లి కోసం లభ్యమైన ప్రాంతంలో వదిలి కొంత సేపు వేచి చూచారు. అయితే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో వాటి ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని చల్లని ప్రదేశంలో ఉంచేందుకు వైద్యశాలకు తరలించినట్లుగాశ్రీశైలం ఆర్ఆర్ఓ మోయాద్ హోయాద్ తెలిపారు. అవి ఆదివారం రాత్రి ప్రాంతానికి వచ్చి వుంటాయని ఇక్కడ కుక్కల అరుపులకు, జనాల శబ్దాలకు విని తల్లి పిల్లలు వేరు అయ్యాయన్నారు. వీలు అయినంత తొందరలో తల్లి వద్దకు పిల్లలను చేరుస్తామన్నారు.ఇంతకు పిలి ఏమైందనే, ఎక్కడ ఆనారోగ్యంతో ఉందా మరి ఏదైనా జరిగిందా అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. నెలలోపు ఉన్న తన కూనలను వదిలి పులి ఉండలేదని కొన్ని గంటలు గడిచిన అది రాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుఉతున్నాయి. పులి పిల్లల కోసం ఎప్పుడు వస్తుందో వస్తే మా పరిస్థితి ఎలా ఉంటుందని అత్యంత సమీప గ్రామాలైన చిన్నగుమ్మడాపురం, ముసలిమడుగు గ్రామాల ప్రజలు ఆంధోళన వ్యక్తం చేస్తు అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందోనని పులి పిల్లలను చూచిన స్తానికులు బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారు. వన్య ప్రాణులను సంరక్షించాల్సి న అటవిశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్తానికులు ఆరోపిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఆత్మకూరు సి.ఐ.సుబ్రమణం పరిశీలించారు.

# 9 నెలలు అంతా అప్రమత్తం

ప్రపంచంతో పోటీపడే పౌరులుగా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా అంకితబావంతో కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు 1000 గురుకులాలను ఏర్పాటు చేసి ప్రతి ఏటా గురుకుల విద్యపై 6 వేల కోట్లను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని గురుకుల పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఏటా 1.20 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ఏర్పడ్డకా సిఎం కెసిఆర్ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కుల, మతాలకు అతీతంగా పనిచేశారని, ప్రజలను ప్రజలుగా చూశారే తప్ప మతం పేరు మీద, కులం పేరు మీద ఎప్పుడు రాజకీయం లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశానికే తలమానికంగా నిలుస్తాయని తెలిపారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముదుసలి వరకు పథకాలతో పేద ప్రజలు లబ్దిపొందుతున్నారని తెలిపారు. గత ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, జెఎన్‌టియూ కళాశాల సహా అనేక కళాశాలలు తెచ్చి విద్యాభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. ఓవర్సిస్ విద్యా నిధి కింద విదేశాల్లో ఏడు వేల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నా ఏకైన ప్రభుత్వం తెలంగాణ అని తెలిపారు. పథకాలు లబ్ది పొందేందుకు కుల, మత రాజకీయ, వర్గ బేదాలేమి లేవన్నారు. అర్హులైతే చాలు పక్కాగా వారికి సంక్షేమ పథకాలు వర్తింప జేస్తున్నట్లు తెలిపారు. బాద్యాతాయుత ప్రతి పక్షాలు నిరాదారమైన ఆరోపణలు కాకుండ తాము ఏం చేశారో, ఏం చేస్తారో చెప్పి ప్రజల మనసులు గెలుచుకోవలన్నారు. పల్లె దవాఖానాలు, బస్తీ దఖాఖానాలతో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. బిడ్డ పుడితే కెసిఆర్ కిట్ ఇచ్చి మగయితే 12 వేలు, ఆడబిడ్డయితే 13 వేలు ఇస్తుండడంతో సర్కార్ దవాఖానాల్లో ప్రసూతీలు పెరిగాయని తెలిపారు. తెలంగాణ రాకముందు 30 శాతం ప్రసవాలు జరిగేవని ఈ రోజు 32 శాతం ప్రసూతీలు సర్కారీ దవాఖానాల్లోనే జరుగుతున్నాయని తెలిపారు. దీంతోనే ప్రజలకు వైద్యంపై నమ్మకం కుదిరిందో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాదాన్యత ఇస్తుందన్నారు. ఒకవైపు మనం మంచి చేసుకుంటే పోతుంటే కొంతమంది నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వాళ్లు బాగా అయ్యారని కులం, మతం పేరుతో పంచాయతీలు పెట్టే పనిలేనోళ్లు చాలమంది మార్కెట్లో తిరుగుతున్నారని ప్రతిపక్షా నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యనించారు. నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడడం, కులం, మతం పేరుతో శత్రువుల్లా చూసుకునే వాతవరణం నుంచి కలిసి మెలిసి ఈ దేశాన్ని ముందకు తీసుకుపోయే బాద్యత బాద్యత గల పార్టీల నాయకులపై ఉందని హితవు పలికారు. ఆశా వర్కర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో కంటే ఎక్కువగా వేతనాలు అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దిన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఃల్ మహాజన్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 628841
2nd Prize Rs.7000/- 65094
3rd Prize Rs.3500/-
12448 34806 36061 45749 48256
57064 66170 66920 70229 73067
4th Prize Rs.200/-
0693 1263 2136 3812 4032 5177 5676
6302 7318 7364
5th Prize Rs.100/-
2203 2989 3769 4317 4723 5939 6267
6620 7055 8410
6th Prize Rs.50/-
0253 1369 3143 4660 6412 7988 9043
0265 1596 3218 4705 6503 8073 9199
0412 1650 3246 4706 6515 8086 9344
0422 1845 3328 4789 6656 8155 9362
0592 1994 3443 4801 6661 8174 9527
0686 2054 3742 4854 6741 8191 9563
0697 2238 3923 4898 6758 8219 9569
0710 2383 3980 5046 6876 8252 9625
0716 2468 4077 5298 6936 8272 9633
0763 2620 4187 5373 7029 8667 9670
0797 2677 4293 5477 7482 8673
0894 2821 4344 5711 7610 8771
0897 2918 4542 5758 7775 8789
1019 3055 4556 6238 7866 8790
1199 3084 4621 6320 7959 8969

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 782965
2nd Prize Rs.7000/- 23973
3rd Prize Rs.3500/-
08197 38405 41215 53451 62249
66995 81856 89950 90014 91465
4th Prize Rs.200/-
1141 1928 2246 4103 5099 5565 5604
5846 6360 8600
5th Prize Rs.100/-
1078 1600 3090 3852 4575 4750 6081
6587 8652 9511
6th Prize Rs.50/-
0030 1716 3754 5130 6321 8159 9252
0085 1751 3770 5150 6378 8165 9313
0110 2042 4000 5302 6387 8184 9507
0241 2068 4151 5453 6727 8309 9568
0325 2081 4339 5515 6820 8327 9601
0603 2214 4519 5558 6884 8554 9648
0698 2489 4572 5590 6897 8564 9812
0701 2670 4654 5625 7180 8587 9898
0782 2882 4830 5677 7216 8611 9932
0966 2961 4867 5790 7429 8669 9988
1037 2992 4873 5804 7508 8778
1406 3195 4894 5844 7731 8837
1522 3512 5003 6093 7734 8922
1593 3596 5058 6107 7803 9036
1662 3702 5090 6113 8118 9129

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 194357
2nd Prize Rs.7000/- 59556
3rd Prize Rs.3500/-
01659 17485 25547 29026 41457
64222 64455 71482 75009 92643
4th Prize Rs.200/-
0935 1395 1785 2069 2456 3541 4738
4895 6029 8378
5th Prize Rs.100/-
0177 1931 2872 2895 3354 5684 7432
7966 8923 8971
6th Prize Rs.50/-
0115 1196 2672 4462 5658 7213 8682
0130 1253 2713 4538 5732 7649 8726
0182 1266 2747 4568 5886 7656 9174
0433 1608 2966 4624 5913 7726 9195
0463 1795 2997 4808 6075 7734 9452
0668 1821 3059 4914 6115 8323 9603
0688 1867 3120 4954 6194 8403 9913
0843 1879 3357 4984 6214 8425 9971
0881 1883 3563 4996 6261 8435 9982
0894 2070 3695 5061 6387 8539 9991
0975 2124 3714 5254 6568 8569
0984 2155 3926 5273 6795 8575
1039 2235 3927 5450 7045 8581
1084 2309 4031 5520 7123 8620
1150 2484 4070 5591 7132 8681

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 236389
2nd Prize Rs.7000/- 68581
3rd Prize Rs.3500/-
07621 10790 10860 15887 20409
50130 60075 79185 84219 97082
4th Prize Rs.200/-
0192 4100 4300 5191 6922 7109 7414
8072 9699 9735
5th Prize Rs.100/-
0762 1511 3755 3849 3851 4434 6732
8108 8708 9737
6th Prize Rs.50/-
0041 1741 3435 4478 5950 7070 8767
0536 1811 3544 4562 6009 7119 8797
0609 1831 3587 4594 6053 7360 9011
0671 1929 3594 4595 6078 7378 9149
0681 2049 3642 4903 6082 7568 9325
0685 2105 3812 4925 6243 7661 9754
0748 2242 3942 4929 6511 7681 9829
0992 2413 4004 5000 6521 7748 9944
1025 2497 4108 5070 6607 7898 9982
1116 2712 4186 5075 6664 8003 9990
1279 2774 4299 5221 6811 8161
1299 2830 4355 5400 6876 8324
1339 2893 4372 5478 7016 8391
1355 2969 4396 5538 7040 8541
1389 3016 4467 5668 7047 8572

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 425438
2nd Prize Rs.7000/- 65714
3rd Prize Rs.3500/-
02761 07253 08316 08609 54010
54299 54519 81360 84695 91316
4th Prize Rs.200/-
1172 1631 1676 3822 4645 5835 6249
8066 8459 9867
5th Prize Rs.100/-
1016 1967 1986 3110 3138 3358 4059
4642 4985 8423
6th Prize Rs.50/-
0068 1759 3736 5452 7059 7970 9071
0114 1909 3783 5641 7096 8013 9205
0527 1955 3900 5664 7135 8034 9434
0714 1989 4115 5899 7249 8077 9599
0844 2261 4415 6082 7361 8111 9672
0882 2337 4535 6142 7602 8262 9766
0903 2380 4557 6195 7658 8381 9808
1047 2431 4710 6373 7717 8481 9946
1075 2599 4749 6463 7739 8507 9956
1167 2603 5018 6501 7753 8532 9963
1182 2688 5122 6628 7799 8543
1203 2737 5207 6660 7826 8790
1275 2780 5296 6696 7831 8793
1672 3128 5343 6939 7832 8837
1681 3661 5424 7050 7915 8902

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 521372
2nd Prize Rs.7000/- 52104
3rd Prize Rs.3500/-
15229 18080 21580 24721 27536
33845 35385 56915 77090 90710
4th Prize Rs.200/-
0845 1646 2208 2351 2548 2907 4507
6648 9157 9960
5th Prize Rs.100/-
0326 3269 5269 5699 6854 6863 7511
8184 8396 9901
6th Prize Rs.50/-
0083 1156 2696 4391 6118 7518 9258
0312 1194 2710 4399 6136 7650 9316
0454 1450 2734 4662 6230 7771 9365
0533 1537 2974 4699 6241 7938 9412
0551 1648 3051 4800 6314 8002 9590
0593 1716 3426 4944 6325 8015 9658
0645 1904 3588 5059 6486 8292 9786
0662 1945 3616 5144 6530 8339 9814
0790 1971 3855 5191 6554 8596 9900
0801 2080 3950 5367 6663 8614 9969
0818 2315 3954 5539 7070 8636
0819 2359 4002 5689 7134 8661
0823 2448 4010 5811 7260 9035
0895 2451 4028 6007 7339 9071
1036 2690 4322 6095 7440 9155

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 419868
2nd Prize Rs.7000/- 55431
3rd Prize Rs.3500/-
12857 23368 24963 48605 50630
63184 68981 72534 80006 92616
4th Prize Rs.200/-
0815 1123 1459 2138 2352 2578 3746
4150 7189 9879
5th Prize Rs.100/-
0215 1564 2015 4524 4806 5057 6842
7615 7741 9896
6th Prize Rs.50/-
0364 2178 3763 4857 6403 7900 9154
0377 2300 3826 5072 6482 7971 9175
0432 2423 3886 5205 6566 8024 9219
0564 2475 3900 5452 6569 8030 9321
0568 2507 4004 5530 6664 8074 9486
0715 2550 4024 5536 6675 8098 9496
1131 2631 4166 5748 6772 8213 9497
1155 2676 4207 5756 6996 8374 9860
1496 2795 4260 5951 7028 8412 9915
1533 2972 4280 5957 7047 8616 9934
1607 3327 4345 6065 7291 8772
1766 3506 4439 6211 7410 8807
1856 3531 4555 6285 7766 8845
1912 3628 4777 6289 7839 8931
2089 3713 4840 6299 7878 9101

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 135890
2nd Prize Rs.7000/- 52682
3rd Prize Rs.3500/-
18080 20548 29523 67923 71513
80657 81994 83399 90320 92132
4th Prize Rs.200/-
0248 1234 1449 2688 4549 5209 5573
5773 6405 9577
5th Prize Rs.100/-
0807 1033 1488 4172 4614 4709 4846
6017 6328 8842
6th Prize Rs.50/-
0000 0857 1900 3767 4787 6557 8271
0023 0862 1954 3820 4799 6708 8423
0073 0987 2013 3843 4804 6756 9055
0235 0992 2273 3868 5015 6813 9143
0309 1020 2349 4044 5092 6976 9424
0417 1094 2434 4110 5171 6980 9443
0418 1198 2765 4131 5482 7203 9469
0572 1203 2797 4311 5515 7281 9534
0621 1305 2851 4404 5738 7421 9701
0622 1436 2990 4453 5987 7516 9748
0648 1480 3101 4460 6064 7748
0655 1581 3273 4466 6137 7815
0708 1599 3279 4469 6176 8126
0796 1696 3368 4619 6228 8160
0856 1759 3538 4708 6277 8224

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 364319
2nd Prize Rs.7000/- 54153
3rd Prize Rs.3500/-
00842 02311 17252 21869 54102
56277 66491 73243 87216 99613
4th Prize Rs.200/-
0153 0935 3133 3898 4020 5572 6537
7008 7241 9474
5th Prize Rs.100/-
0799 1862 3649 4044 4149 4635 5478
7691 9643 9660
6th Prize Rs.50/-
0081 1406 2917 4366 5944 6845 9000
0103 1614 2948 4382 5998 6918 9029
0116 1890 3112 4412 6058 6973 9073
0148 1921 3191 4463 6107 7149 9123
0231 1953 3192 4755 6169 8038 9534
0348 2028 3195 4989 6173 8042 9655
0415 2232 3196 5112 6227 8077 9688
0468 2389 3249 5260 6309 8164 9698
0811 2400 3452 5266 6313 8200 9951
0928 2484 3609 5335 6317 8214 9955
0942 2501 3780 5506 6328 8241
1077 2546 3999 5512 6361 8332
1180 2593 4217 5628 6435 8417
1359 2716 4285 5778 6797 8722
1383 2771 4359 5853 6837 8817

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 754889
2nd Prize Rs.7000/- 42406
3rd Prize Rs.3500/-
00706 06713 15459 30470 40686
46148 73425 88441 89382 94486
4th Prize Rs.200/-
0303 0531 5266 5406 6163 6472 6671
6866 8694 9582
5th Prize Rs.100/-
0313 0664 1164 2287 4466 5995 7054
7391 9880 9980
6th Prize Rs.50/-
0168 1523 3624 4815 6309 7404 9062
0217 1636 3665 4872 6538 7555 9145
0309 1707 3697 5006 6543 7840 9194
0401 1831 3733 5084 6613 7905 9371
0462 1988 3783 5131 6753 7931 9568
0522 1996 3821 5155 6934 8060 9601
0602 2270 3836 5383 6936 8331 9687
0751 2449 3961 5403 7220 8387 9712
0834 2607 3997 5408 7242 8401 9946
1019 2717 4044 5521 7253 8643 9951
1203 2807 4085 5523 7275 8784
1241 2865 4233 5641 7287 8790
1290 3146 4503 5701 7319 8823
1335 3445 4580 5832 7377 8987
1471 3611 4746 5996 7400 9001

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/03/23

DAY - SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 468245
2nd Prize Rs.7000/- 79812
3rd Prize Rs.3500/-
13206 13976 24312 35506 46819
57442 68702 79132 81513 92631
4th Prize Rs.200/-
0369 1562 1567 4022 4689 4988 7900
8576 8684 9880
5th Prize Rs.100/-
0373 1636 1774 3188 4905 5366 5957
6193 6834 8433
6th Prize Rs.50/-
0047 2191 4231 5399 6479 8223 9645
0130 2237 4297 5410 6484 8269 9652
0160 2249 4311 5533 6502 8337 9669
0245 2284 4485 5827 6684 8353 9739
0368 2394 4726 6051 6697 8409 9842
0852 2581 4737 6069 6931 8639 9849
0868 2601 4928 6071 6939 8647 9856
0947 2648 4952 6081 6982 8821 9863
1018 3195 5023 6164 7123 8846 9893
1377 3384 5087 6169 7311 8859 9907
1381 3422 5208 6208 7371 8945
1441 3619 5231 6330 7452 9092
1478 3671 5285 6336 7646 9136
1664 3770 5307 6341 7705 9251
2117 4146 5312 6380 8112 9473

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 745880
2nd Prize Rs.7000/- 67148
3rd Prize Rs.3500/-
12263 12767 23577 34504 45783
56353 67413 78571 89773 91394
4th Prize Rs.200/-
0019 0139 2320 2885 3302 4522 4630
4973 7766 8298
5th Prize Rs.100/-
0841 1569 1858 2001 2468 3204 5623
6431 6897 9260
6th Prize Rs.50/-
0056 2337 3472 5072 6691 7882 9256
0089 2419 3639 5305 6833 7984 9304
0530 2650 3906 5428 6889 8023 9379
0692 2785 4201 5514 6959 8049 9441
0817 2791 4370 5570 6965 8159 9512
0825 2902 4416 5577 7070 8281 9514
1259 2923 4653 5826 7191 8315 9582
1283 2930 4698 6037 7222 8365 9691
1335 2977 4769 6178 7355 8371 9717
1345 3247 4782 6397 7416 8490 9893
1353 3274 4797 6478 7602 8572
1588 3276 4851 6534 7611 8776
2015 3297 4873 6546 7626 9051
2134 3359 4922 6606 7639 9098
2255 3425 4992 6636 7671 9246

# ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు 8న సెలవు

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణలో ఈ నెల 8వ తేదీన మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు ప్రకటిస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులందరికీ మహిళా దినోత్సవం నాడు సెలవు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ప్రైవేటు సంస్థల్లో పనిచేసే మహిళలందరికీ స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహిళా ఉద్యోగులు అందరికీ తప్పనిసరిగా సెలవు ఇవ్వాలని వెల్లడించింది. కాగా ప్రతీ ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటిస్తోంది. అలాగే ఈ ఏడాది కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోపక్క మార్చి 8వ తేదీన హోలీ పండుగ కూడా ఉండటంతో విద్యా సంస్థలకు అదే రోజు సెలవు ప్రకటిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# కొత్త చిగురుల కొత్త కాలానికి హోలీ స్వాగతం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి6:** వసంత రుతువుకు నాంది ప్రస్తావనగా,పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని, వినూత్నంగా పున: ప్రారంభమయ్యే ప్రకృతి కాల చక్రానికి హోళి పండుగ స్వాగతం పలుకుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోళీ రూపంలో స్వాగం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయమైనదని అన్నారు. రాష్ట్ర,దేశ ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు హోళీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. హోళి పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో,కోలాటాల చప్పుళ్లతో ఉత్తేజం వెల్లివిరిస్తుందని సిఎం తెలిపారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేళీ కేరింతలతో సాగే హోళీ,మానవ జీవితమే వొక వేడుక అనే భావనను,ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకందిస్తుందన్నారు. బేదభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్దమైన రంగులతో హోళీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సిఎం సూచించారు. స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి కార్యాచరణ,తెలంగాణలోని దళిత బహుజన.సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందని సిఎం తెలిపారు. దేశ ప్రజలందరి జీవితాల్లో నూతన్తోజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

# రేవంత్‌కు అదనపు భద్రత.. హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేస్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర సందర్భంగా ఆయనకు అదనపు భద్రత కల్పించాలని హైకోర్టు సర్కారును ఆదేశించింది. ఇప్పుడు కల్పిస్తున్న భద్రత ట్రాఫిక్ నియంత్రణకే సరిపోతున్నందున అదనంగా మరింత భద్రత కల్పించాలని ఆదేశించింది. తన పాద యాత్రలో భద్రత సరిగ్గా లేదని రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సోమవారం విచారించి ఈ మేరకు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి పాదయాత్రలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని హైకోర్టు పేర్కొంది. దీనిపై ప్రభుత్వ తరపు న్యాయవాది మాట్లాడుతూ రేవంత్ రెడ్డి భద్రతపై ఇప్పటికే అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు డిజిపి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిని ఆయన కోర్టుకు సమర్పించారు.

# ఊరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య



నిఖిత (ఫైల్)

**అచ్చంపేట, మార్చి 06 ప్రభాతవార్త:** అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నిఖిత అనే విద్యార్థిని సోమవారం సాయంత్రం తరగతి గదిలో ఎవరు లేని సమయంలో తన చున్నితో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతి చెందిన బాలిక పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందినది. విషయం తెలుసుకున్న పోలీసులు వసతి గృహానికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడియర్ బిడి మిశ్రాతో భేటీ అయిన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్

# రాకేష్ నేరస్తుడే

కరుడుగట్టిన నేరగాడు రాకేష్ రెడ్డి వున్నట్లు తేలింది. అనంతరం అతన్ని అరెస్టు చేసి విచారించగా మరో 11 మంది పేర్లు కూడా వెలుగులోకి వచ్చాయి. వీరందరిని వరుసగా నెల రోజుల వ్యవధిలో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇదే సమయంలో ఈ కేసులో జ యరాం మేనకోడలు త్రిషా చౌదరి పాత్రపైనా ఆరోపణలు రావడంతో ఆమెను కూడా విచారించారు. అయితే ఆమె పాత్ర ఏమీలేదని తేలడంతో ఆమెను కేవలం సాక్షిగా నే పరిగణించారు. కాగా ఈ కేసులో నిందితుల్లో జయరాం మినహా మిగతా నిందితులు కొన్ని నెలల తరు వాత బెయిలుపై విడుదలయ్యారు. జయరాం మాత్రం అప్పటి నుంచి జైల్లోనే వున్నాడు. ఇదే సమంయలో ఈ కేసులో అప్పటి ఇబ్రహీంపట్నం ఎసిపి మల్లారెడ్డి, రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నల్లకుంట ఇన్‌స్పెక్టర్ రాంబా బులపైనా అభియోగాలు వచ్చాయి. జయరాంను హత్య చేసిన తరువాత శవాన్ని రాకేష్ రెడ్డి కారులో వుంచుకుని నేరుగా నల్లకుంట పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో మం తనాలు జరిపినట్లు తేలింది. ఇదే సమయంలో జయరాం శవాన్ని ఏం చేయాలనే దానిపై రాకేష్ రెడ్డి ఎసిపి మల్లారెడ్డి, రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ రాం బాబులతో మంతనాలు సాగించినట్లు విచారణలో తేలింది. దీంతో ఈ ముగ్గురు పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేశారు. ఈ కేసులో వారిపై శాఖాపరమైన వి చారణకు ఆదేశించారు. ఇదే సమయంలో ఈ కేసులో రాకేష్ రెడ్డి సహా నిందితులందరికి కఠిన శిక్షలు పడేలా చేసేందుకు జూబ్లీహిల్స్ పోలీసులు పగడ్బందీగా కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో వాదించేందుకుగానూ ముగ్గురు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను రంగంలో దించారు. మరోవైపు ఈ కేసులో తనకు బెయిలు మంజూరు చేయాలని జయరాం సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఇందులో ప్రతివాదులుగా అప్పటి పశ్చిమ మండల డిసిపి ఏ.ఆర్ శ్రీనివాస్ సహా పలువురు పోలీసులను అతను చేర్చాడు. ఇదే సమయంలో ఈ కేసులో రాకేష్ రెడ్డికి బెయిలు ఇవ్వరాదని పోలీసులు కోర్టును కోరడంతో అతని బెయిలు పిటిషన్ డిస్మిస్ అయ్యింది, దీంతో రాకేష్ రె డ్డి నాలుగేళ్లుగా చంచల్‌గూడ జైల్లోనే వున్నాడు. ఈ కేసుకు సంబంధించి నాంపల్లి క్రిమినల్ కోర్టు సోమవారం సాయంత్రం తీర్పును వెలువరించింది. ఈ కేసులో రాకేష్ రెడ్డిని దోషిగా నిర్ధారించింది. ఇతనికి ఈ నెల తొమ్మిదవ తేదీన శిక్ష ఖరారు చేస్తామని కోర్టు ప్రకటించింది. ఇదే సమయంలో ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొన్న ముగ్గురు పోలీసు అధికారులను నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. దీంతో పాటు 11 మంది నిందితులపై మోపిన అభియోగాలకు రుజువు లేనందున వారిని కూడా ని ర్దోషులుగా ప్రకటించింది.

**తీర్పు కాపీ అందిన తరువాత హైకోర్టులో అప్పీలు చేస్తాం...పిపి వెల్లడి**

ఇదిలావుండగా జయరాం హత్య కేసులో తీర్పు కాపీ ఇంకా తమకు అందలేదని, ఇది అందిన తరువాత దీనిపై హైకోర్టులో అప్పీలు చేస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. ఈ కేసులో రాకేష్ రెడ్డి అసలు హంతకుడని, ఇదే సమయంలో మిగతా 11 మంది కూడా దోషులేనని ఆయన తెలిపారు. నాంపల్లి కోర్టు తీర్పుపై హైకోర్టు లో అప్పీలు చేస్తామని ఆయన తెలిపారు. కాగా రాకేష్ రెడ్డికి యావజ్జీవ కారాగార శిక్ష లేదా పదేళ్లకు పైగా కఠిన కారాగార శిక్ష పడే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

**7-3-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాభాద్ర
పూర్ణిమ సా.05-40; పుబ్బ రా.02-06
వర్జ్యం ఉ.08-39 ల 10-23
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. సన్మాన యోగం.ఆరోగ్యం బాగుంటుంది.

**వృషభం:** విద్యార్థులకు విజయం. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన లాభం.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యంగా ఉంటుంది.

**సింహం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**తుల:** ధన ప్రాప్తి సూచనలున్నాయి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**వృశ్చికం:** శుభ కార్యాలకు అనుకూలం. మిత్రులతో ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** రుణాలు తీరుస్తారు. మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

**మకరం:** ఆచి తూచి మాట్లాడటం మంచిది. సహనంతో వ్యవహరించండి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మీనం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తీహార్ జైలుకు సిసోడియా

వారాల రిమాండు విధించింది. అనంతరం సిబిఐ అధికారులు భారీ భద్రత మధ్య తీహార్ జైలుకు తరలించారు. మరోవైపు సిసోడియా బెయిలు దరఖాస్తుపై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరగాల్సి వుంది, సిసోడియా బెయిలు పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించడం తెలిసిందే.

ఈ విషయంలో హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం కోర్టు వెల్లడించడం తెలిసిందే. దీంతో సిసోడియా తన బెయిలు పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేశారు. తన భార్య అనారోగ్యంతో బాధపడుతున్నందున తనకు అత్యవసరంగా బెయిలు మంజూరు చేయాలని సిసోడియా ఢిల్లీ హై కోర్టును కోరడం విదితమే. అయితే సిసోడియా బెయిలు పిటిషన్‌ను సిబిఐ వ్యతిరేకించింది.

**గోరంట్ల బుచ్చిబాబుకు షరతులతో బెయిలు ఈడీ అధికారులు అరెస్టు చేసే అవకాశం?**

మరోవైపు ఇదే కేసులో హైదరాబాద్ వాసి ఆడిటర్, చార్టెడ్ అకౌంటంట్ గోరంట్ల బుచ్చిబాబుకు సిబిఐ ప్రత్యేక కోర్టు సోమవారం నాడు షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. గత ఫిబ్రవరి నెలలో బుచ్చిబాబును సిబిఐ అధికారులు లిక్కర్ స్కాంలో అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం ఆయన్ను కస్టడీలోకి కూడా తీసుకు ని విచారించడం విదితమే. దీని తరువాత బుచ్చిబాబును రిమాండుకు తరలించగా అప్పటి నుంచి అతను తీహార్ జైల్లో వున్నాడు. కాగా బుచ్చిబాబు బెయిలు పిటిషన్ పై శనివారం నాడు విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు సోమవారం నాడు దీనిపై తీర్పు వెలువరించింది. రెండు లక్షల రూపాయల పూచీకత్తుతో బెయిలు మంజూరు చేసి ంది. దీంతో పాటు పాస్‌పోర్టును సిబిఐ అధికారులకు సరెండర్ చేయాలని ఆదేశించింది. బుచ్చిబాబు హైదరాబాద్‌కు చెందిన రామచంద్ర పిళ్లై వద్ద చార్టెడ్ అకౌంటంట్ గా పనిచేశాడు. దీం తో పాటు సిఎం కెసిఆర్ తనయ కవిత వద్ద పిఎగా కూడా కొంత కాలం పనిచేశాడు. లిక్కర్ స్కాంలో దక్షిణాది గ్రూప్‌లో బుచ్చిబాబు కీలకంగా వ్యవహరించాడని సిబిఐ అభియోగాలు మోపింది.

ఈ క్రమంలోనే బుచ్చిబాబును సిబిఐ అరెస్టు చేసింది. లిక్కర్ స్కాంలో సిబిఐ ప్రత్యేక కోర్టు బుచ్చిబాబుకు బెయిలు మంజూరు చేసినా ఈడీ కేసులో అతన్ని అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తీహార్ జైల్లో వున్న బుచ్చిబాబును ఈడీ అధికారులు కస్టడీలోకి తీసుకోవాలని భావి స్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# విద్యుత్ ఉత్పత్తిలో 12 శాతం వృద్ధి సాధించిన ఎన్టీపిసి

### 364.2 బిలియన్ యూనిట్లకు చేరిన ఉత్పత్తి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రంగ విద్యుత్ దిగ్గజం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) విద్యుత్ ఉత్పత్తిలో వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలోని ఏప్రిల్ నుండి గత నెలాఖరు వరకూ విద్యుత్ ఉత్పత్తిలో 12 శాతం వృద్ధిని సాధించి 364.2 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. ఎన్టీపీసీ సోమవారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. ఇక ఎన్టీపీసీ దాని క్యాప్టివ్ గనుల నుండి బొగ్గు ఉత్పత్తిలో పెరుగుతున్న ధోరణిని ప్రదర్శిస్తూనే ఉంది. 2.6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగ్గా 2.5 మిలియన్ టన్నులను రవాణా చేసింది. ఈ విధంగా అంతకు ముందు సంబంధిత సంవత్సరం ఫిబ్రవరిలో వరుసగా 80 శాతం, 87 శాతం చొప్పున బలమైన వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 20 మిలియన్ టన్నులు దాటింది. ఎన్టీపీసీ తన బొగ్గు గనుల నుండి ఉత్పత్తిని పెంపొందించడానికి పలు చర్యలు చేపట్టింది.

# వైఎస్సార్ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌రెడ్డికి లేదు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** మహానేత వైఎస్సాఆర్ పాలన తెస్తానంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దొంగ జపం చేయడం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ మేరటకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు విసిరిన ఎంగిలి మెతుకుల కోసం ఆనాడు వైఎస్సాఆర్‌ను ఆజన్మశత్రువు అన్నది ఈ దొంగ కాదా అంటూ ప్రశ్నించారు. అద్దెకు తెచ్చుకున్న ఉద్ధర లీడర్ రేవంత్ అన్నారు. ఏ ఎండకు ఆ గొడుకు పట్టే రేవంత్ వైఎస్సాఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కులేదన్నారు. కారులో తిరుగుతూ ఆట విడుపులా పాదయాత్ర చేస్తూ పాదయాత్ర అనే పదాన్ని అపహాస్యం చేస్తున్నాడన్నారు. ఇలాంటి ప్రబుద్ధుడు ఉరూరా తిరిగి పొర్లు దండాలు పెట్టినా జనం నమ్మరన్నారు. వైఎస్సాఆర్ సంక్షేమ పాలన కోసం పుట్టిన ఏకైక పార్టీ వైఎస్సాఆర్‌న తెలంగాణ అన్నారు. ఆ మహానేత ఆశయ సాధన కోసం 3800 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ప్రజా సమస్యలపై అలపెరుగని పోరాటం చేసానన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం.. ప్రభుత్వ ఉదాసీనత వల్లే ప్రదీప్ మృతి

- బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత



చిన్నారి ప్రదీప్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** అంబర్‌పేటలో వీధికుక్కల దాడిలో చిన్నారి ప్రదీప్ మృతి చెందడానికి ప్రభుత్వం, జిహెచ్ఎంసి నిర్లక్ష్యమే కారణమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండి పడ్డారు. ఈమేరకు సోమవారం చిన్నారి ప్రదీప కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులను ఓదార్చి తన సాలరీ నుంచి లక్షల రూపాయల ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా మృతి చెందిన బాలుడి అక్క చదువుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానన్నారు. పసిబాలుడు కుక్కకాటుతో చనిపోవడం అందిరినీ బాధ కలిగించిందని ఎవరెవరికో సహాయం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ..వారి నిర్లక్ష్యం వల్ల బాధపడుతున్న కుటుంబానికి తక్కువ సాయం చేయడం దారుణమన్నారు. ప్రదీప్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం పెంచాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వీధి కుక్కల సమస్య పరిష్కారానికి పోరాటం చేయాలన్న కిషన్‌రెడ్డి..హైదరాబాద్ ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. హైదరాబాద్ బస్తీల్లో పేద పిల్లలు ఎక్కువగా రోడ్లపైనే ఆడుకుంటారని..అక్కడే కుక్కలు ఎక్కువగా ఉంటున్నాయ న్నారు. తన అనుభవంతో జిహెచ్ఎంసికి కొన్ని సూచనలు చేశానన్నారు కిషన్‌రెడ్డి, కుక్కలను పట్టుకోవడం, వాటిని దూరంగా ఒకచోట పెట్టడం, వాటికి ఆహారం అందించడం, దీనికి ఎంత బడ్జెట్ కేటాయిస్తారో చెప్పాలనని కోరానన్నారు.

ఫిర్యాదు చేస్తే కుక్కలకు పట్టుకుని ..కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిన మళ్లీ వదిలేస్తున్నారని మండిపడ్డారు. జిహెచ్ఎంసి కమిటీల పేరుతో తూతూమంత్రంగా కాలయాపన చేయడం సరికాదన్నారు. ప్రజల ప్రాణాలకు కాపాడటమే తమ లక్ష్యమన్న కిషన్‌రెడ్డి ..ఇందలో రాజకీయాలు చేయాలను కోవడం లేదన్నారు. అయితే ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బాలుడు ప్రాణం పోవడంతోనే తాము ప్రశిస్తున్నామన్నారు. ఈసందర్భంగా బిజెపి కార్పొరేటర్లు సైతం ప్రదీప్‌కుటుంబానికి మరోలక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు.

# నిమ్స్ ఆసుపత్రి జాతీయ రికార్డు..

### ఒకే నెలలో 15 కిడ్నీ మార్పిడి సర్జరీలు

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి జాతీయ రికార్డు సృష్టించింది. ఈ ఏడాది జనవరిలో 15 కిడ్నీ మార్పిడి(కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్) శస్త్ర చికిత్సలు నిర్వహించింది. ఒకే నెలలో అత్యధిక కిడ్నీ మార్పిడులు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిగా జాతీయ రికార్డు సాధించింది నిమ్స్. ఈ సందర్భంగా ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నిమ్స్ యూరాలజీ విభాగాన్ని అభినందించారు. సిఎం కెసిఆర్ ఆదేశాలమేరకు అవయవమార్పిడి సర్జరీలకు ఖర్చుకు వెనుకాడకుండా ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిమ్స్ యూరాలజీ విభాగం హెచ్ఓడి డాక్టర్ రాహుల్ దేవరాజ్ నేతృత్వంలో డాక్టర్ సిహెచ్.రామ్‌రెడ్డి, డాక్టర్ ఎస్.విద్యాసాగర్, డాక్టర్ జి.రామచంద్రయ్య, డాక్టర్ జీవవీ.చరణ్‌కుమార్, డాక్టర్ ఎస్ఎస్ఎస్.ధీరజ్‌తో కూడిన బృందం ఈ సర్జరీలను విజయవంతంగా నిర్వహించింది. డాక్టర్ పద్మజ, డాక్టర్ జె.నిర్మల నేతృత్వంలో అనస్థీషియా విభాగం, డాక్టర్ టి.గంగా ధర్, డాక్టర్ భూషణ్ రాజ్ నేతృత్వంలో నెఫ్రాలజీ విభాగం వారికి సహకరించారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

### ప్రభుత్వానికి తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఫిబ్రవరి నెల వేతనాన్ని వెంటనే చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. కొట్లాడి తెచ్చుకున్న ధనిక రాష్ట్రం తెలంగాణ 8 సంవత్సరాలకే అప్పులపాలవడం దేనికి నిదర్శనమని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదనాయక్ ప్రశ్నించారు. 33 జిల్లాల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు గత కొన్ని నెలల నను౦చి సక్రమంగా వేతనాలు అందకపోవడం దారుణమన్నారు. ప్రతి నెలా కూడా సక్రమంగా వేతనాలు చెల్లించకపోవడం వలన బ్యాంకు రుణాలు, ఇతర ప్రైవేట్ లోన్స్‌కు సంబంధించిన నెల నెల చెల్లించాల్సిన వాయిదాలు సకాంలో చెల్లించలేకపోవడంతో అపరాధ వడ్డీని బ్యాంకులు వసూలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగులను చిన్నచూపు చూసి ప్రజలోలన గౌరవం లేకుండా చేయడం తగదన్నారు. ప్రతినెలా 1వ తేదిన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రీతి కేసును ప్లాన్ ప్రకారమే నీరుగారుస్తున్న సర్కారు



### మహిళల తరుపున పోరాడుతున్న ఏకైక పార్టీ బిజెపి
### మహిళలపై అఘాయిత్యాలకు నిరసనగా పార్టీ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టిన బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలన మాన, ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని, సిఎం బిడ్డ చేతికున్న వాచీకున్న విలువ మహిళలకు లేకుండా పోయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మండిపడ్డారు. సిఎం బిడ్డ చేతి వాచి విలువ రూ.20లక్షలు అయితే మెడికో విద్యార్థి ప్రీతి చనిపోతే రూ.10లక్షలు ఇస్తాననడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణలో మహిళలపై కొనసాగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపి డా.లక్ష్మణ్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు అరుణ, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, తమిళనాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.ఇంద్రసేనారెడ్డి, ఈటల రాజేందర్, వివేక్ వెంటకస్వామి, గిరకపాటి మోహన్‌రావు, విజయశాంతి, విజయరామారావు, బూరనర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధులు సిహెచ్ విఠల్, ఎన్‌వి సుభాష్, రాణి రుద్రమదేవిలు ఈ దీక్షకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు ఎక్కువ అయ్యాయని, శాంతి భద్రతలను కాపాడటంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అందుకే ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.

మెడికో విద్యార్థి ప్రీతి నాయక్ హత్యను నిరసిస్తూ బిజెపి వివధరూపాలలో నిరసన వ్యక్తం చేస్తూనే ఉందని, ప్రజల పక్షాన మొదటి నుంచి కొట్లాడుతుంది బిజెపి మాత్రమే అన్నారు. తెలంగాణ వచ్చింది మహిళల వంటావార్పు నుంచి కన్నపేగుల బలిదానాలతో అన్నారు. ఎప్పుడు ఏ బిఆర్ఎస్ గుండా వచ్చి దాడి చేస్తారోననే భయం పట్టుకుందన్నారు. జుబ్లిహిల్స్, నిర్మల్, మంథనితో సహా రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినులపై వరుసగా అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా సిఎం పట్టించుకోవడం లేదన్నారు. పూటకో అత్యాచారం, రోజుకో హత్య జరుగుతున్నా నోరు విప్పడం లేదన్నారు. సిఎం వ్యవహారం చూస్తుంటే మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు చేసే వాళ్లకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లలేదన్నారు. మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిని బిజెపి పోరాడుతుందని అండగా భరోసా ఇస్తుందని, వాళ్లలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తుందని, వారికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు ధర్నాలతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుమన్నారు. ఈ సారి బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు గుణాపాఠం చెప్పాలని మహిళలు నిర్ణయించుకున్నారన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో ఉన్నారని, వాళ్లకు భరోసా ఇచ్చేందుకు ఈ నిరసన దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఏ ఆశయం కోసం తెలంగాణ సాధించుకున్నామో ఆ ఆశయాలు నెరవేరాలంటే మహిలలకు రక్షణ ఉండాలంటే అదిబిజెపితోనే సాధ్యం అన్నారు.

# ప్రాజెక్టు కె షూటింగ్‌లో ప్రమాదం
# బిగ్-బి అమితాబ్‌కు గాయాలు

### గచ్చిబౌలి ఎఐజిలో చికిత్స అనంతరం ముంబయికి పయనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 6, ప్రభాతవార్త:** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతి ష్టాత్మక చిత్రం ప్రాజెక్టు కె షూటింగ్‌లో స్వల్పఅపశ్రుతి చోటుచేసుకుంది. ప్రాజెక్టు కెలో కీలక పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ బిగ్-బీ అమితాబ్‌బచ్చన్‌కు షూటింగ్‌లో చోటుచేసుకున్న ప్రమాదంలో స్వల్పగాయాలయ్యాయి. దీంతో అమితాబ్ బచ్చన్ నగరంలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న అనంతరం విశ్రాంతి తీసుకునేందుకు ముంబయిలోని తన నివాసానికి వెళ్లిపోయారు. ఈ నెల 4న చోటుచేసుకున్న ఈ ఘటనపై అమితాబ్‌బచ్చన్ తన ప్రత్యేకబ్లాగ్‌లో సోమవారం వెల్లడించారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ప్రతిష్టాత్మ కంగా తెరకెక్కుతున్న ప్రాజెక్టు కె షూటింగ్ హైదరాబాద్ నగర శివారులో కొనసాగుతున్నది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు బిగ్-బి అమితాబ్‌బచ్చన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ నెల 4న నగరశివారు పరిధిలో ఈ సినిమా కోసం యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా అమితాబ్ ప్రమాదవశాత్తూ గాయపడ్డారు. ఈ విషయాన్ని అమితాబ్‌బచ్చన్ తన బ్లాగ్‌లో సోమవారం వెల్లడించారు. ప్రాజెక్టు కె షూటింగ్ సందర్భంగా ఈ నెల 4న తనకు గాయా లయ్యాయని, వెంటనే ఏఐజీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లడంతో డాక్టర్లు స్కానింగ్ తీసి పక్కటెముక కండరాలకు గాయాలైనట్లు గుర్తించారని తెలిపారు. దీంతో అక్కడే చికిత్స తీసు కొని, డాక్టర్ల సూచన మేరకు విశ్రాంతి తీసుకునేందుకు ముంబయికి చేరుకున్నానని అమితాబ్ తన బ్లాగ్‌లో వెల్లడించారు. ఈ వారం తనను కలుసుకునేందుకు తన నివాసం వద్దకు ఎవ్వరూ రావద్దని, తాను విశ్రాంతి తీసుకుంటున్నానని అమితాబ్ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. కాగా అమితాబ్‌బచ్చన్ చికిత్సపై గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు.

# వెబ్‌సైట్‌లో ఇంటర్ హాల్‌టికెట్లు

### ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను బోర్డు వెబ్ సైట్‌లో పొందుపరచినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, కాలేజీల ప్రిన్సిపాల్స్ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న విషయం తెలిసిందే. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. వెబ్‌సైట్‌లో పొందుపరిచిన హాల్ టికెట్స్‌లో విద్యార్థులు తమ ఫోటో, సంతకం, పేరు, మీడియం, హాజరు కానున్న సబ్జెక్టుల వివరా లను పరిశీలించుకోవాలని.. ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్ లేదా జిల్లా ఇంటర్ విద్యాధికారి(డీఐఈవో) దృష్టికి తీసుకురావాలని సూచించారు.

డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్లను కూడా అనుమతితంచాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్స్‌ను బోర్డు కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్రంలో 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే ఇంటర్ వార్షిక పరీక్షల కోసం 1473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 9,51,022 మంది వార్షిక పరీక్షలకు ఫీజును చెల్లించారు.

# టీచర్ల పదోన్నతులపై బిఆర్ఎస్ ప్రభుత్వం అవమానవీయంగా వ్యవహరిస్తోంది

### ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్లకు సంబంధించి పదోన్నతుల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవమానవీయంగా వ్యవహరిస్తుందని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మేము అధికారంలోకి వస్తే నెల మొదటి రోజే జీతాలు పడేలా చూస్తామన్నారు. టీచర్ల తరుపున గెలిచిన వాళ్లు, అధికార పార్టీలో చేరి టీచర్లను పట్టించుకోవడం లేదన్నారు. హర్షవర్తన్‌రెడ్డి 18 సంవత్సరాలుగా టీచర్‌గా పనిచేసిన అనుభవం ఉందని, ఆయనను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌సైతం బలపరిచిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. టీచర్ల సంక్షేమం కోసం పోరాడే కెపాసిటీ ఉన్న నేత హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. రాజస్థాన్ మాదిరిగా ఇక్కడ అధికారంలోకి వచ్చిన తరువాత సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకుని వస్తామన్నారు. 317 జిఓ వల్ల కోల్పోయిన స్థానికతతను తీసుకుని వస్తామని, కెజిబివీ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సాత్విక్ మరణంపై నిందితులను శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించాలి

### పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురిచేయడమే కాకుండా భౌతిక దాడులు చేస్తున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజన్ మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒక ప్రైవేటు కళాశాలలో ఇటీవల మరణించిన సాత్విక్‌ది బలవన్మరణమని అన్నారు. సాత్విక్ మరణానికి కారణమైన నిందితులను శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టాలన్నారు. విచారణ కమిటీ నివేదికలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయన్నారు. విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. రక్తం వచ్చే విధంగా కొట్టి విద్యార్థులను ఆ రక్తంతోనే కడిగించారన్నారు. సాత్విక్ తన సుసైడ్ నోట్‌లో ఇలాంటి సంఘటనలు నాతోనే ఆగిపోవాలని కోరడం బాధకలిగిస్తుందన్నారు. విదేశాల్లో చదువుకున్న మంత్రి కెటిఆర్ చోద్యం చూస్తున్నాన్నారు. అక్కడి విద్యార్థులకు ఎలాంటి హక్కులు ఉన్నాయో, ఆ విధానం ఇక్కడ కూడా అమలు చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఉన్నత స్థాయి సమావేశాలు అంటూ కాలయాపన చేస్తున్నారని, ఇది సబబు కాదన్నారు. కమిటీ ఇచ్చిన నివేదికపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

# 72 లక్షలకు చేరిన యాసంగి

### ఒక్క వరి 56.20 లక్షల ఎకరాల్లో సాగు

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 150.64 శాతం మేర 72 లక్షల 08 వేల 793 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. యాసంగి సాగు సాధారణ విస్తీర్ణం 47 లక్షల 85 వేల 513 ఎకరాలు కాగా, గత ఏడాది ఇదే సమయానికి 54 లక్షల 38 వేల 211 ఎకరాల్లో సాగు కాగా, ఈ ఏడాది అంతకన్నా 17 లక్షల 70 వేల ఎకరాల్లో ఎక్కువగా సాగు కావడం విశేషం. ఇందులో ప్రధానంగా వరి పంట విషయానికి వస్తే 167.57 శాతం సాగైంది. వరి సాధారణ విస్తీర్ణం 33 లక్షల 53 వేల 921 ఎకరాలు కాగా, ఈ యాసంగిలో 56 లక్షల 20 వేల 057 ఎకరాలు సాగైంది. గత ఏడా ఇదే సమయానికి 37 లక్షల 79 వేల 837 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఇక మరో ప్రధాన పంట మొక్కజొన్న 137.50 శాతం చొప్పున 6 లక్షల 37 వేల 489 ఎకరాల్లోను, జొన్న 1 లక్ష 22 వేల 695 ఎకరాల్లో, శెనగలు 3 లక్షల 63 వేల 484 ఎ మినపకరాల్లో, వేరుశెనగ 2 లక్షల 42 వేల 510 ఎకరాల్లో సాగు చేశారు. అయితే పప్పు ధాన్యాల సాగు మాత్రం అంతంత మాత్రంగానే జరిగింది. శెనగలతో కలిపి మిగిలిన కందులు, పెసలు, మినుములు తదితర పప్పు ధాన్యాలు కేవలం 4 లక్షల 31 వేల 809 ఎకరాల్లో సాగు చేశారు. వీటిలో కందులు 2 వేల 564 ఎకరాల్లో, మినుములు 45 వేల ఎకరాలు, పెసలు 12 వేల ఎకరాలు, బొబ్బర్లు 1,185 ఎకరాల్లో, ఉలవలు 7 వేల 282 ఎకరాల్లో సాగు చేశారు. అలాగే వేరుశెనగ మినహా మిగిలిన ఆయిలు పంటల సాగు కూడా అంతంత మాత్రంగానే నమోదైంది.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# కార్పొరేట్ శక్తులకు బుద్ధి చెప్పాలి

### చెన్నకేశవరెడ్డికి 33 సంఘాల మద్దతు: టీచర్ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 13న జరగనున్న హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలోలన కార్పొరేట్ శక్తులకు తగిన బుద్ధి చెప్పాలని టీచర్ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పీఆర్‌టీయూ టీఎస్ మద్దతుతో హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని రఘోత్తమ్‌రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. చెన్నకేశవరెడ్డికి మద్ధతు ఇస్తున్న పీఆర్‌టీయూ టీఎస్‌తోపాటు 33 సంఘాలు సోమవారం మహా ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాన్ని నిర్వహించాయి. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షత వహించగా.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తోపాటు 33 సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలన్నీ చెన్నకేశవరెడ్డికి మద్ధతు ప్రకటించాయని.. ఆయన గెలుపు నల్లేరుపై నడక అని ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఉపాధ్యాయ, అధ్యాపకుల ఆత్మగౌరవానికి పరీక్ష అన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరూ ఏకతాటిపైకి వచ్చి చెన్నకేశవరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి.. కార్పొరేట్ శక్తులకు తగిన బుద్ధి చెప్పాలని రఘోత్తమ్‌రెడ్డి ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. టీటీజేఏసీ ఛైర్మన్ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కేవలం పీఆర్‌టీయూ టీఎస్‌తోనే సాధ్యం అవుతుదన్నారు.

# ప్రీతిది హత్యే.. టాక్సికాలజీ నివేదిక అందలేదు

### మృతురాలి తండ్రి నరేందర్ వెల్లడి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన వైద్య విద్యార్థిని ప్రీతి బాయి ఆత్మహత్యోదంతం మరో మలుపు తిరిగింది. ఈ కేసులో టాక్సికాలజి నివేదిక తమకు ఇంకా అందలేదని ప్రీతి తండ్రి నరేందర్ తెలిపారు. సోమవారం నాడు డిజిపి కార్యాలయంలో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్‌ను కలిసిన ఆయన తన కుమార్తె మరణంపై సమగ్రంగా విచారణ చేయాలని కోరారు. తన కుమార్తెది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ హత్యేనని ఆయన తెలిపారు. అనంతరం న రేందర్ డిజిపి కార్యాలయం ఎదుట మీడియాతో మాట్లాడుతూ తన కుమార్తె ప్రీతి ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు, వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల అధి కారులు చెబుతున్నారని, కాని ఇది ముమ్మాటికి అబద్ధమని అన్నారు. తన కుమార్తెను సైఫ్ దారుణంగా హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించాడని, ఈ విషయంలో కొందరు సైఫ్‌కు సహకరించారని నరేందర్ తెలిపారు. తన కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లుగా వైద్యుల పరీక్షలో తేలలేదని, దీనిపై పోస్టుమార్టం నివేదిక కూడా ఇదే విషయాన్ని తేటతెల్లం చేసిందని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి టాక్సికాలజి నివేదిక పోలీసుల నుంచి తనకు ఇంకా అందలేదని ఆయన వెల్లడించారు.

తన కుమార్తె మరణంపై పోలీసులు, కాకతీయ వైద్య కళాశాల అధికారులు అసలు విషయాలు దాచి పెడుతున్నారని, అవాస్తవాలను చెబుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని తాను అదనపు డిజిపిని కోరినట్లు ఆయన తెలిపారు. తన కుమార్తె మరణంపై ఆదివారం నాడు మట్టేవాడ పోలీ సులు మరోసారి తన ఇంటికి వచ్చి తన వాంగ్మూలం తీసుకున్నారని ఆయన తెలిపారు. తన కుమార్తె మరణంపై టాక్సికాలజి నివేదిక రిపోర్టు అందినా అందులో ప్రీతి మరణానికి గల కారణాలు స్పష్టంగా చెప్పలేదని ఆయన తెలిపారు. టాక్సికాలజి కోసం తన కుమార్తె రక్త నమూనాలను వరంగల్‌లోని ఎంజిఎంలో కాకుండా నిమ్స్‌లో తీసుకున్నారని, అందువల్ల సరైన ఫలితాలు రాలేదని డాక్టర్లు చెబుతున్నారని నరేందర్ తెలిపారు. దీనిపైనా సమగ్ర విచారణ సాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

### జాతీయ మైనార్టీ కమిషన్ సలహాదారుల మండలి సభ్యుడిగా
# అర్షద్ అయున్‌ఖాన్

**విజయవాడ, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ మైనార్టీ కమిషన్ సలహాదారుల మండలి సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎం. అర్షద్ అయున్‌ఖాన్‌ను నియమితులయ్యారు. ఆ మేరకు కేంద్రమైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి షరిక్ సయీద్ ఉత్తర్వులు జారీ చేసారు. కేంద్ర మైనార్టీ సంక్షేమశాఖ జాతీయ మైనార్టీ కమిషన్ అన్ని రాష్ట్రాలకు సలహాదారులను ఎంపిక చేసారు. ఇందులో ఎపి తరపున చిత్తూరు జిల్లాకు చెందిన ఎం, అర్షద్ అయున్‌ఖాన్ ఉన్నారు. ఎం, అర్షద్ అయున్‌ఖాన్ గతంలో పాత్రికేయునిగాను, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, (మైనార్టీ సంక్షేమ శాఖ)కు పీఆర్వోగా వ్యవహరించారు. తనకు బాధ్యతాయుత మైన పదవిని అప్పగించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి, కేంద్ర మైనార్టీ సంక్షేమ శాఖా స్మృతి ఇరానీకి, జాతీయ మైనార్టీ కమిషన్ చైర్మన్ ఈక్బల్ సింగ్ లాలాపురాకు, సభ్యురాలు సయ్యద్ షహజా దికి ఎం, అర్షద్ అయున్‌ఖాన్‌ను కృతజ్ఞతులు తెలి పారు. మైనార్టీల అభ్యుదయం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# వేడుకగా నాల్గవరోజు మలయప్ప జలవిహారం

**తిరుమల, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై కోనేటిరాయుడికి వేడు కగా జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవ రోజు సోమవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేతుడై శ్రీమలయప్పస్వామివారు తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. సాలకట్ల తెప్పోత్సవాలు ఐదురోజులు జరుగుతాయి. మూడవరోజు నుంచి చివరి రోజు వరకు మలయప్పస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై విహరిస్తారు. సోమవారం సాయంత్రం ఆలయం లోపల నుంచి వెలుపలకు తీసుకువచ్చిన మలయప్ప ఉభయదేవేరులను భక్తితో వాహనసేవకులు తమ భుజాలపై మోసుకుని ఆలయ మాఢవీధుల్లో విహరిస్తూ పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ స్వామివారిని తెప్పపై వేంచేపు చేసిన అర్చకులు కర్పూర హారతులిచ్చి ముందుకు కదిలించారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో ప్రదక్షిణలు చేసిన తరువాత స్వామి వారిని ఆలయానికిచేర్చారు. ఈ తెప్పోత్స వంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్‌ఇ 2 జగదీశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

వార్త


చెప్పవలసింది అంతా చెప్పడంలోనూ, అవసరానికి మించి ఏమీ చెప్పకుండా ఉండడంలోనే వాగ్ధాటి ఉంది.

-రోష్ ఫోకాల్ట్

# అవినీతే అసలు సమస్య!

పెరిగిపోతున్న అవినీతికారణంగా సమన్యాయ హామీ తీరనికలగా మిగిలిపోతున్నదని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆవేదన వ్యక్తం చేసింది. అధిక సంపాదన మీద ఉన్న దురాశే అవినీతి పెరగడానికి కారణమవుతున్నది. అదొక కేన్సర్‌లా వృద్ధిచెందుతున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. అవినీతిని న్యాయస్థానాలు ఏమాత్రం సహించకూడదని, దేశ పౌరుల తరపున బాధ్యతగా ఉంటూ అవినీతికి పాల్పడే వారికి న్యాయస్థానాలు అత్యంత కఠినంగా వ్యవహరించాలని స్పష్టంచేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై ఛత్తీస్‌గఢ్ మాజీ ప్రధాన కార్యదర్శి అమన్‌సింగ్,ఆయన సతీమణి యాస్మన్‌సింగ్‌పై 2020లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను ఆ రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. దీనిపై సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌కు గత శుక్రవారం జస్టిస్ ఎస్ రవీంద్రభట్, జస్టిస్ దీపాంకార్‌దత్తలతో కూడిన ధర్మాసనం హైకోర్టు తీర్పును పక్కన పెడుతూ కొన్ని కీలకవ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం ప్రకారం సంపద అందరికి సమానంగా పంచాలని, దీనికి అవినీతే ప్రధాన అవరోధంగా మారుతున్నందున కలగానే మిగిలిపోతున్నదని అభిప్రాయపడింది. అవినీతిపరులు కోర్టుల నుంచి కూడా తప్పించుకుంటే ఇక తప్పుచేస్తున్నామనే భయం కూడా వారికి ఉండదని, ప్రజాసేవలో ఉన్నవారిలో కొంతమంది వ్యక్తిగత ప్రయోజనాలకోసం వెంపర్లాడడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. వాస్తవంగా అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి కూడా ఏదోఒక రూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అవినీతి అసలు తలెత్తే ప్రసక్తే ఉండదు. అలాగని సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలని, రహదారులు, పరిశ్రమలు, సాగునీటి, మంచినీటి ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారిపట్టకుండా, దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత ఇటు పాలకులపైన, అటు అధికారగణంపైన ఉన్నది. కానీ ఇందులో అటు పాలకులు, ఇటు అధికారగణం విఫలమవుతున్నారని చెప్పకతప్పదు. చట్టాలు లేవని, అధికారాలు లేవని, చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఇవేమీ అవినీతిని అడ్డుకోలేకపోతున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. 'పసరంబు దొంగదైనా పసరి కాపరి తప్పు, అధికారులు అవినీతిపరులైతే పాలకుల తప్పు అనే వాదనను తోసిపుచ్చలేం. కంచే చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరుపాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. చిన్నస్థాయి నుండే కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఒక సర్పంచ్ వెంచర్‌కు అనుమతించేందుకు ఏకంగా పదమూడు లక్షల రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఉన్నతస్థాయిలో కొందరి రాజకీయనాయకులపై ఆరోపణలు వస్తున్నా నిర్దిష్టమైన,పటిష్టమైన విచారణ జరగడంలేదనే చెప్పొచ్చు. ఉన్నతస్థాయిలో వేలాది కోట్ల రూపాయలు స్వాహా చేసిన అనేక కుంభకోణాలు బయటపడ్డాయి, పడుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించి ఆస్తులు, అక్రమ కేసులు ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగేళ్ల పాటు జైలుశిక్ష అనుభవించింది. వాస్తవంగా జయలలితకు సంబంధించిన కేసులో ఆమె మరణానంతరం తీర్పు రావడంతో ఆమె పేరును తొలగించి శశికళతోపాటు మరో ఇద్దరిని చేర్చారు. ఒక్క తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా, కేంద్రమంత్రులుగా పనిచేసినవారు ఎందరో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానాన్ని కోల్పోయిన బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ఇప్పటికీ ఆరోపణల నుంచి బయటపడలేకపోతున్నారు. హర్యానాలో రెండువేల ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు ఎదుర్కొన్న అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్ చౌతాలా విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. రాజకీయ అవినీతిని కట్టడి చేయకుండా ఈ జాడ్యాన్ని పారద్రోలడం సాధ్యం కాకపోవచ్చు. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో లంచాల కేసులపై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. హంగేరి, ఇటలీ, దక్షిణకొరియా లాంటి దేశాల్లో లంచగొండితనం నిరోధక చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. చైనాలో లంచగొండి నేతలకు, అధికారులకు భారీ జరిమానాలతోపాటు కొన్ని సందర్భాల్లో మరణశిక్ష కూడా విధిస్తున్నారు. బ్రిటన్‌లో 2010 నుంచి అమలులోకి వచ్చిన చట్టం అవినీతిని నిరోధించేందుకు ప్రభుత్వానికి ఎంతో ఉపకరిస్తున్నది. మనదేశానికి సంబంధించి చట్టాలున్నా అమలులో జరుగుతున్న అవకతవకలు, లొసుగులతో అవినీతిపరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా, ఎన్నివేల లక్షల కోట్లు వెచ్చించినా అవినీతిని అదుపు చేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తిస్తేచాలు. దేశం ఆర్థికంగా ప్రగతిపథాన ఉంటుంది.




అరిస్టాటిల్

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యం పరిపుష్టం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు పునాది. అటువంటి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించే ఎన్నికల సంఘాన్ని ప్రక్షాళించే దిశగా సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయనుంది. ఇప్పటిదాకా కేంద్రప్రధాన ఎన్నికల అధికారి, కమిషనర్ల నియామకం అధికారంలో ఉన్నప్రభుత్వం కనుసన్నల్లో జరిగేది. ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పి ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని కమిటీ ఎంపిక మేరకు ఈ నియామకాలు ఉండాలని ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరించింది. నియామకం నుంచి నిర్వహణదాకా ప్రస్తుతవిధానం కార్యనిర్వాహక వర్గంలో చేతుల్లోనే ఉన్నందున కమిషనర్లు స్వతంత్రంగా వ్యవహరించ లేని పరిస్థితులుంటున్నాయని ప్రజాస్వామ్యవాదుల అభిప్రాయం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ర్యాగింగ్ భూతం

సరస్వతీ నిలయాలుగా పేరొందిన మనవిద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతం తిరిగి జడలు విప్పి విజృంభించడం దురదృష్టకరం. కొద్దిపాటి వినోదం కోసం ప్రారంభమై ఒక సాంప్రదాయంగా మారిన ర్యాగింగ్ వినోదపు హద్దుల్ని దాటి ప్రమాదకరస్థాయికి చేరడమే కాకుండా,ఇందులో కులం, మతం, వర్ణం, ప్రాంతీయ బేధాలు కూడా చొరబడడం అత్యంత దురదృష్టకరం. అడ్మిషన్ సమయంలోర్యాగింగుకు పాల్పడబోమంటూ విద్యార్థుల నుంచి తీసుకుంటున్న ప్రమాణ పత్రాలు,ర్యాగింగ్ నిరోధక కమిటీలు, నిఘా బృందాలు ఎందుకూ పనికిరావడం లేదన్న విషయం ఇటీవల పెచ్చుపెరుగుతున్న షూటింగ్ ఉదంతాలను బట్టి తెలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పొరేట్ విద్యావిధానం, పెరుగుతున్న సరదాలు,విద్యాసంస్థల యాజమాన్య నిర్లక్ష్యం, సినిమాలు, క్లబ్బు,పబ్బు సంస్కృతి కలిసి ఎంతో విశాలంగా ఆలోచించాల్సిన యువతను చెడువైపునుకు నెట్టేస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### ఉచితాలు ఎందుకు?

ఇటీవల కాలంలో మనదేశంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలకు అన్ని ఉచితంగా ఇస్తామంటున్నారు. ఇస్తున్నారు. ఇందువలన కొన్నిరోజులకు దేశ ఆర్థిక వ్యవస్థ చితికిపోతుంది. తాగునీరు, సాగునీరు ఇస్తేసరిపోతుంది. ప్రజలకు అన్నవస్త్రాలకు లోటులేకుండా చేస్తే సరిపోతుంది. కాని అన్ని రకాల ఉచితాలు వద్దు. ఇందువలన శ్రీలంక పరిస్థితి మనకు వచ్చే అవకాశం ఉంది. జనాభాకు తగ్గట్టు వనరులు పెంపొందింపచేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

### మౌలిక సదుపాయాలు ఏవి?

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి అపారమైన వనరులు ఉన్నాయి. ఇందులో రెండు అభిప్రాయాలకు తావులేదు. అయితే పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవానికి కనీస మౌలిక సదుపాయాలు లేకుండా చేసుకునే ఒప్పందాలు కార్యరూపం దాల్చడం అసాధ్యం. జిల్లాకో విమానాశ్రయం అని గత మూడుసంవత్సరాల నుంచి ఊరదగొడుతున్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రహదారుల పరిస్థితిదయనీయం. విద్యుత్‌కోతలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న అనేక పరిశ్రమల యాజమాన్యాలకు పాలకులువెన్నుదన్నుతో రాజకీయదళారుల బెదిరింపులు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. గతప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాల ద్వారా మన రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు గత నాలుగు సంవత్సరాలుగా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కోర్టు ఖర్చు మరింత భారం?

విశాఖ నుంచే పాలన అంటూ ముఖ్యమంత్రి విశాఖ వచ్చిన ప్రతి సందర్భంలోనూ ప్రకటిస్తున్నారు.గత మూడు సంవత్సరాలుగా ఇదే మాట చెబుతున్నారు. మరోవైపు కోర్టు కేసులు, కోర్టు ధిక్కరణ కేసులు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. పలు శాఖల అధికారులు తరుచూ కోర్టుకు రావాల్సిన పరిస్థితి. లోపభూయిష్ట పాలనతో ప్రతి ఒక్కరూ కోర్టుకు పోవాల్సిన దుస్థితి నెలకొంది. చివరకు కానిస్టేబుల్ రాత పరీక్షలో జరిగిన తప్పులకు కూడా కోర్టుకు పోయారంటే పాలన తీరు అర్థం చేసుకోవచ్చు.ఇకవిశాఖ నుంచి అధికారులు అమరావతి హైకోర్టుకు రావడానికి, పోవడానికి రాష్ట్ర బడ్జెట్ సరిపోతుందా లేక అందుకు కూడా బ్యాంకుల నుంచి రుణం తీసుకుంటారా?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### బస్ షెల్టర్లు నిర్మించాలి

హైదరాబాద్ నగరం దినదినాభివృద్ధి చెందుతూ విశ్వనగరంగా ప్రపంచ పటంలో పేరుగాంచుతుంది. అలాగే ప్రజలకు జనాభా తగ్గట్టుగా రవాణాసౌకర్యాలు మెరుగుపర్చేందుకుబస్, సబర్బన్ రైళ్లు, మెట్రో సౌకర్యాలు మెరుగుపడు తున్నవి. రహదారులను కూడావిస్తరించడంలో భాగంగా బస్ ప్రయాణీకుల బస్ షెల్టర్లు తొలగించి తరువాత రహదారులు వెడల్పు చేసిన తరువాత మరలషెల్టర్లు నిర్మించడంలో అధికారులు విస్మరిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, స్త్రీలు, రోడ్డుపై నిలబడి బస్సుల కొరకు ఎదురుచూడవలసిన పరిస్థితి నెలకొని ఉంది.

-ఎ. వేణు మాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న 'గుండెపోటు'!

*సంవత్సరానికి 20 శాతంపైనే యువతలో గుండెపోటు మరణాల రేటు పెరుగుతూపోతుంటే దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరో పదేళ్లలో మనదేశ పరిస్థితి ఏమిటి? ఈ విషయాల గురించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే మన పాలకులకు తెలియదా? లేక తెలిసి కూడా మిన్నకుంటున్నారా? అనేది ప్రశ్నార్థకం. గుండెపోటు మూలంగా మనదేశ యువతను గణనీయంగా తగ్గించుకొని దేశ భవిష్యత్‌ను అంధకారంలోకి వెళ్లిపోయే పరిస్థితులు తలెత్తకముందే ఇకనైనా మన పాలకులు మొద్దునిద్రను వీడి గుండెపోటుకు గురై చనిపోకుండా మనదేశ యువతను కాపాడుకోవడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. లేదంటే భవిష్యత్ భారతదేశం రోగపీడితదేశంగా మారిపోయి ప్రపంచ దేశాల నడుమ చతికిల పడే అవకాశాలను కొట్టిపారేయలేమేమో.*



శ్రీనివాస్ గుండోజు

గుండెపోటు గతంలో 70 యేళ్లకు పైబడిన వృద్ధులు అత్యధికంగా ఈ వ్యాధిబారిన పడి క్షణాల్లో ప్రాణాలు వదిలేవారు. అంతటి వృద్ధులకు ఇలాంటి క్షణకాలంలో చనిపోయే వ్యాధి రావడం అదృష్టంగానే భావించాలి. ఎందుకంటే 70 ఏళ్ల వయసులో తమ కాలకృత్యాలు సైతం తాము తీర్చుకోలేని స్థితి ఎదురయ్యే అవకాశాలు ఉంటాయి. కుటుంబ సభ్యుల ఆదరణ, సేవలు సైతం దొరకని స్థితిలో కృశించిపోయి ఏళ్లతరబడి మంచానపడి చనిపోయే బదులు ఒక్క క్షణంలో చనిపోయే వ్యాధి వస్తే బాగుండు అని వృద్ధులు సైతం కోరుకుంటారు కాబట్టి. కానీ అదే వ్యాధి జీవితంపై ఎన్నో ఆశలు,ఆశయాలు పెట్టుకొని జీవించే 25 నుండి 45 ఏళ్ల మధ్య వయసుగలవారిని పొట్టనపెట్టుకుంటే పరిస్థితి మరోవిధంగా ఉంటుంది. 25 నుండి 45 ఏళ్ల మధ్య వయసుగల వ్యక్తులపైనే ప్రతి దేశ భవిష్యత్, అభివృద్ధి ఆధారపడి ఉంది. ఎందుకంటే క్షణకాలం తీరిక లేకుండా గంటల తరబడి శ్రమించగలిగే శక్తియుక్తులు ఆ వయసుగల వ్యక్తులేకాబట్టి. మరి అలాంటి శక్తివంతమైన వ్యక్తుల సంఖ్యను దేశంలో తగ్గిస్తూ వెళ్లే పరిస్థితులు ఎదురైతే ఆ దేశ పరిస్థితి ఏంటి? భారతదేశంలో గత నాలుగేళ్లలో గుండెపోటు కారణంగా మరణించిన వారి సంఖ్య స్థిరంగా 25వేల వరకు ఉందని, అలాగే గత మూడేళ్లలో 28 వేలకు పైగా ఉందని, గత సెప్టెంబర్ 29న జరిగిన వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఇండియాలో గుండెపోటుకు సంబంధించిన గణాంకాలు వెల్లడించడం జరిగింది. ముఖ్యంగా భారతదేశంలో యువకులు వీధుల్లో తిరుగుతూ జిమ్‌లో పనిచేస్తూ లేదా పెళ్లి వేదికపై సైతం గుండె ఆగిపోవడం వల్ల హఠాత్తుగా చనిపోయే సంఘటనలు జరుగుతున్నాయి. 2021లో గుండెపోటుల సంఖ్య 2019 కంటే 1.6 శాతం పెరిగిందని, 2017 నుండి 2021 వరకు, గుండెపోటు కారణంగా మరణించిన వారి సంఖ్య 22 శాతం పెరగగా, గత 10 సంవత్సరాలలో 2012 నుండి 2021 వరకు గుండెపోటు మరణాలు 54 శాతం పెరిగాయని వైద్యరంగ నిపుణులు గణాంకాల ద్వారా తెలియపరచడం జరిగింది. 2021 సంవత్సరంలో 70శాతం మంది గుండెపోటు మరణాలు 30-60 ఏళ్ల మధ్య వయస్కులేనని గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ గణాంకాల కొనసాగింపును 2022-23 సంవత్సరానికి ఎంత శాతం పెరగవచ్చునని ఊహిస్తేనే గుండెపోటు వచ్చేలా ఉంది. దేశంలో ప్రస్తుత పరిస్థితులను పోల్చిచూస్తే మరో పదేళ్లలో దేశంలోని 25-45 ఏళ్లమధ్య వయసుగల యువత సంఖ్య ఈ గుండెపోటు మరణాల మూలంగా ఎంత శాతానికి పడిపోనుందో? అనే విషయం గురించి ఆలోచిస్తే దేశ మనుగడ ఎలా ఉండబోతోందో ఒక్కసారి ఊహించుకోవచ్చు. కొవిడ్ 19 గండెపోటు ప్రమాదాన్ని పెంచుతుందని, ఈ వ్యాధి మొదటి సంవత్సరంలోనే ప్రాణాంతక



గుండెపోటులో 14 శాతం పెరుగుదలను నమోదు చేసిందని,రక్తం గడ్డకట్టడం సంబంధిత మరణాల్లో వేగంగా పెరుగుదల ద్వారా కొవిడ్ మహమ్మారి తన ప్రతాపాన్ని కొనసాగించిందని, ఒమిక్రాన్ వేవ్, తేలికపాటిగా పరిగణించబడినప్పటికీ దీనికి గుండెపోటు ప్రమాదాలు మినహాయింపు కాదని, అలాగే కొవిడ్ మహమ్మారి రెండవ సంవత్సరం నాటికి25-44 సంవత్సరాల మధ్య వయసు గలవారికి 29.9 శాతం ఎక్కువ ప్రాణాంతక గుండెపోటు వచ్చే అవకాశం ఉన్నట్లు, 65ఏళ్లు పైబడిన వారికి 13.7 శాతం గుండెపోటు వచ్చే అవకాశం ఉన్నట్లు, 25-44 వయస్సు గలవారు రక్తం గడ్డకట్టడం సంబంధిత మరణాలకు ఎక్కువగా లోనయ్యే అవకాశాలున్నట్లు సెడర్స్‌సినాయ్‌లోని స్మిద్ధ్ హార్ట్ ఇన్స్టిట్యూట్ వారు వారి పరిశోధనల ద్వారా ఇటీవలే తెలుపడం జరిగింది. కొవిడ్ అనంతర రోగులలో గుండెపోటులు పెరుగుతున్నట్టు, ఈ ముప్పు కొవిడ్ ఇన్ఫెక్షన్ ఉన్నసమయంలో మాత్రమే కాకుండా కొవిడ్ తర్వాత ఒక సంవత్సరానికి కూడా ఉంటుందని, కోవిడ్ అనంతర టీకా ప్రారంభ దశలో సైతం గుండెపోటు సంభవం పెరుగుతోందని సాకేత్‌లోని మ్యాక్స్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ క్యాథ్‌లాబ్స్ ప్రిన్సిపల్ డైరెక్టర్ కం చీఫ్ డాక్టర్ ఒకరు ఓ ప్రముఖ భారతదేశ ఆంగ్ల పత్రిక ఇంటెలిజెన్స్ యూనిట్‌కు తెలిపారని సమాచారం. ఎమర్జెన్సీ మెడిసిన్ జర్నల్ ఎడిటర్ ఇన్ చీఫ్ ఒక ప్రముఖ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొవిడ్ తర్వాత ఒక సంవత్సరం వరకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందనడానికి చాలా నిరూపణలు ఉన్నాయని, యుఎస్‌వెటరన్స్ అడ్మినిస్ట్రేషన్ నుండి ఒక సంవత్సరం కొవిడ్ ఉన్న, లేని వారిని పోల్చిన ఒక అధ్యయనాన్ని నిర్వహించగా కొవిడ్ తర్వాత ఒక సంవత్సరం తర్వాత గుండెపోటు ప్రమాదం మరింత పెరిగిందని తెలిపారు. ఆహారంలో ఉపయోగించే సహజసిద్ధమైన మసాలా దినుసులు, సుగంధ ద్రవ్యాలు గుండెపోటును నియంత్రించగలిగేవే అయినప్పటికీ మన సంప్రదాయ ఆహారపు అలవాట్లలో వచ్చిన పెనుమార్పులు రీత్యా యువత జంక్ ఫుడ్స్‌కు, ఇతర వెస్ట్రన్ ఫుడ్ హాబీస్‌కు అలవాటుపడి లేని జబ్బులను కొని తెచ్చుకోవడం జరుగుతోందని భావించవచ్చు. ఏదిఏమైనా గుండెపోటు వ్యాధితో యువత మరణాలను కొవిడ్‌కు ముందు తర్వాత పోల్చి చూసినట్లయితే కొవిడ్ తరువాత ఈ మరణాలు యువతలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని పలువురు వైద్యరంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మరి కొవిడ్ మూలంగా యువతలో పెరిగిన గుండెపోటు మరణాలను కట్టడి చేసేందుకు మన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు? సంవత్సరానికి 20 శాతంపైనే యువతలో గుండెపోటు మరణాల రేటు పెరుగుతూ పోతుంటే దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరో పదేళ్లలో మనదేశ పరిస్థితి ఏమిటి? ఈ విషయాల గురించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే మన పాలకులకు తెలియదా? లేక తెలిసి కూడా మిన్నకుంటున్నారా? అనేది ప్రశ్నార్థకం. గుండెపోటు మూలంగా మనదేశ యువతను గణనీయంగా తగ్గించుకొని దేశ భవిష్యత్‌ను అంధకారంలోకి వెళ్లిపోయే పరిస్థితులు తలెత్తకముందే ఇకనైనా మన పాలకులు మొద్దునిద్రను వీడి గుండెపోటుకు గురై చనిపోకుండా మనదేశ యువతను కాపాడుకోవడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. లేదంటే భవిష్యత్ భారతదేశం రోగపీడితదేశంగా మారిపోయి ప్రపంచ దేశాల నడుమ చతికిల పడే అవకాశాలను కొట్టిపారేయలేమేమో. ●

# దేశంలో ఆకలికేకలను నియంత్రించలేరా?

మధుపాళీ

ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన భారతదేశం రెండవస్థానంలో ఉండడం ఒకవైపు సంతోషాన్ని కలిగిస్తున్నప్పటికీ, పోషకాహారలోపం సూచీల్లో అగ్రస్థానంలో ఉంటూనే ఆకలికేకల్లో భారత్‌తొలి స్థానంలో నిలవడం ఆశ్చర్యంతోపాటు విచారాన్ని కలిగిస్తున్నది. పాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమస్థానంలో ఉండగా బియ్యం, గోధుమలు, చక్కెర, పల్లికాయ, కూరగాయలు, పండ్లు, చేపల ఉత్పత్తిలో ద్వితీయస్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేనా పెరిగినా, అదే క్రమంలో ఆకలికేకలు కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. గత అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో, 30శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు. కరోనా వైరస్ విజృంభణతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలి కోరలలో చిక్కుకున్నారు. 2022-2023లో 326 మిలియన్ టన్నులు, 2021-22లో 316 మిలియన్ టన్నుల రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగి (2020-21లో 311 మిలియన్ టన్నులు, 2019-20లో 298 మిలియన్ టన్నులు, 2018-19లో 285 మిలియన్ టన్నులు) భారతదేశం ఆహారధాన్యాల్లో స్వయం సమృద్ధి స్థాయికి చేరినా, పోషకాహారలోపం 2018లో 13.8 శాతం ఉండగా 2020లో 15.3 శాతం వరకు క్రమంగా పెరుగుతూనే ఉన్నది. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి అధికమై, మిగులుస్థాయికి చేరినప్పటికీ నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహారలోపం,ఆకలిచావులు పెరుగుతూనే ఉన్నాయి. ఇండియాలో దాదాపు 14శాతం (అనగా 190 మిలియన్లు) ప్రజలు పోషకాహారలోపంతో, 20శాతం ఐదేళ్లలోపు పిల్లలు తక్కువ బరువుతో, 35శాతంపిల్లలు స్టంటెడ్ గ్రోత్‌తో, 52 శాతం 15-49 ఏళ్లలోపు మహిళలు రక్తహీనతతో సతమతం అవుతున్నారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 వివరాల ప్రకారం 121దేశాల్లో ఆకలి సూచికలో భారతదేశ స్థానం అట్టడుగున 107వస్థానంలో ఉండడం విస్మయాన్ని కలిగిస్తు



న్నది. 2020లో ఇండియా స్థానం 94 ఉండగా, 2021లో 101 వరకుమరింత దిగజారడం గమనార్హం. 2022 వివరాల ప్రకారం దక్షిణ ఆసియాలోని పొరుగు దేశాలైన శ్రీలంక (64) బంగ్లాదేశ్(84), నేపాల్ (81), పాకిస్థాన్ (99) హంగర్‌సూచికల స్థానాలతో పోల్చితే భారత్ వెనుకబడి ఉండడం విచారకరంగా ఉంది. ఐరాస ఆహార వ్యవసాయ సంస్థ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, యఫ్‌ఏఓ) నిర్వచనం ప్రకారం ఆకలి సూచికలను గణించడానికి పోషకాహారలోపం (అండర్‌నురిష్‌మెంట్), చైల్డ్ వేస్టింగ్ (ఎత్తు కన్న తక్కువ బరువు ఉండడం), చైల్డ్ స్టంటింగ్ (వయసు కన్న తక్కువ ఎత్తు ఉండడం) చైల్డ్ మోర్టాలిటీ (పిల్లల మరణాల రేటు) అనబడే నాలుగు అంశాలు పరిగణనలోకి తీసుకొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత కార్యక్రమం 1975లో ఇండియా సమగ్ర బాలల అభివృద్ధి సేవలను ప్రారంభించింది. భారతప్రభుత్వం చేపట్టిన పోషన్ అభియాన్, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, మధ్యాహ్నభోజన పథకం లాంటి పథకాలతో స్టంటింగ్, వేస్టింగ్, రక్తహీనత, తక్కువ బరువుగల శిశు జననాలను తగ్గించడానికి కృషి జరుగుతోంది. ఆహార భద్రత పథకంలో భాగంగా గర్భిణులు, పిల్లల తల్లులు, బాలలకు పోషకాహారం అందించే ప్రయత్నాలు ముమ్మరంగా చేపడుతున్నారు.పేదల కనీసఅవసరాలు తీర్చడానికి ఆయుష్మాన్ భారత్, అంత్యోదయ, పియం కిసాన్, స్వచ్ఛభారత్, ఉజ్వల 100 రోజుల పనికి ఆహార పథకం లాంటివి కూడా ప్రజారోగ్య కల్పనకు దోహదపడుతున్నాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి గరిష్ట స్థాయికి చేరినప్పటికీ, మిగులు నిల్వలు ఉన్నాయని సగర్వంగా చెప్పుకున్నప్పటికీ, పేదల కడుపుల్లో ఆకలి కేకలు వినపడడం ఆశ్చర్యాన్ని ఆవేదనని కలిగిస్తున్నది. ఆహార నిల్వలు గోదాముల్లో పందికొక్కుల పాలుకావడంతోపాటు మురికివాడల్లో గ్రామీణ నిరుపేదల కుటుంబాల కడుపుల్లో ఎలుకలు పరుగెడుతున్నాయి. మనదేశం స్థూలకాయం ఓవైపు, బక్కచిక్కిన అస్థిపంజర అభాగ్య భారతీయ పేదలు మరోవైపు పెద్ద సమస్యగా నిలుస్తున్నారు. ప్రజల్లో కొనుగోలు సామర్థ్యం పెంచడానికి ఉద్యోగ, ఉపాధుల కల్పన, ప్రజారోగ్య పరిరోణ చర్యలు, విద్యావసతుల కల్పన, లింగ సమానత్వ చర్యలు, జనాభా నియంత్రణ లాంటివి జరిగినప్పుడు అసమానతలు తొలగిపోయి అందరికీ పోషకాహారం అందుబాటులోకి వస్తుంది. ●

# ఇది కదా.. మహిళా సాధికారత!



డా.సంగని మల్లేశ్వర్

డెబ్బైఐదేళ్ల అమృత మహోత్సవ కాలంలో పరంపరాభివృద్ధికి పురుషుడే కారకుడని, హెన్రి మెయిన్, డ్యాగిట్ అనే తత్వవేత్తలు చెప్పి నట్లు కుటుంబంలోని పెద్దవాడైన తండ్రియే నిరంకుశుడుగా అధికారం నిర్వహిస్తాడని చెబుతుంది. సమానత్వంకోసం పోరాడుతున్న మహిళా సమస్యల గురించి ప్రతి ఇంటిలోనూ,అందరిలోనూ ప్రపంచ వ్యాప్తంగా ఆలోచనలు మొదలయ్యాయి. మహిళలకు కావాల్సిన ఎజెండా కూడా మగవారు తయారు చేస్తారు. కానీ కుటుంబంలో సంబంధ బాంధవ్యాలు తండ్రిపరంగా కాక తల్లిపరంగాగుర్తించడం జరిగిందని అభిప్రాయపడ్డారు. కానీ స్త్రీల కలలు సాకారం అవుతున్నాయా? అంటే ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. స్త్రీలపై అఘాయిత్యాల పరంపర రోజురోజుకీ పేట్రేగిపోతున్నాయి. మహిళలను అందమైన ఆటబొమ్మలుగా మాత్రమే చూస్తున్నారు. దౌర్భాగ్యం ఏమిటంటే రాజకీయాలలో మహిళా రిజర్వేషన్ ఉన్నప్పటికీ కూడా వారు అనుభవించడం లేదంటే అతిశయోక్తికాదేమో? సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉంది. 1913లో రష్యన్ మహిళలు వారి మొదటి మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకున్నారు. మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు జరిగాయి. మార్చి 8, 1914 నుండే అన్ని దేశాల్లోనూ మార్చి 8నే మహిళా దినోత్సవంగా తీర్మానించారు. ఆ రోజు ఆదివారం కావడం వలన అలా ప్రకటించినప్పటికీ గ్రెగేరియన్ కాలెండరు ప్రకారం ఆ తారీఖు మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మొదలయింది. భారత రాజ్యాంగం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు ప్రసాదించింది. కానీ రిజర్వేషన్లు అయితే లేవు. మహిళలకు ప్రత్యేక సీట్లు అంతకు లేవు. విధాన నిర్ణయాలలో మహిళలు ఎక్కడా కనిపించరు. సాంప్రదాయాలు, కుల ఆచారాలు మూఢనమ్మకాలకు మాత్రం ఎంతో మంది స్త్రీలు బలైపోయిన సంగతి కూడా తెలుసు. సామాజిక సాంస్కృతిక అంశాలకు, మానవ విలువలకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా చేశారు. మహిళల నుండి వచ్చిన తీవ్రమైన నిరసనలకు కారణంగా 1974లో వీణ మజుందార్ కమిటీ వేశారు. 32మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ 1975లో ఒక నివేదిక పార్లమెంటుకు సమర్పించిన సందర్భంలో దేశంలోని మహిళలు ఎటువంటి గుర్తింపు పొందడం లేదు. మహిళలు తృతీయ, ద్వితీయ శ్రేణి పౌరులుగానే గుర్తింపబడుతున్నారు. ప్రధానకారణం మహిళలంటే చిన్నచూపు, నిరక్షరాస్యత కారణమయితే కుటుంబంలోని తల్లిదండ్రులు, కుటుంబ పెద్దల ప్రోత్సాహం లేక మగ బిడ్డ, ఆడ బిడ్డని విడదీసే ధోరణి, పద్ధతులకు చేయూతనిస్తూ రావడం జరుగుతుంది. రాజకీయాల విషయంలోకి వస్తే మహిళల్ని చిన్నచూపుతో, ఏమీ తెలియదు అన్న అహంభావంతో మహిళల పట్ల వివక్షఉందనే అభి



ప్రాయం కూడా లేకపోలేదు. రాజకీయాల్లో మహిళా నాయకురాళ్లు కూడా అరకొరగానే కనిపిస్తుంటారు. పాతిక సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న వారు సైతం వివిధ చట్టసభలలో గెలిచినప్పటికీ పురుషాధిక్యత సమాజంలో నిర్లక్ష్య ధోరణితో ఇంటా బయట గుర్తింపుకోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి దాపురించింది. సమాజంలో మహిళ అనగానే ఆటవస్తువుగా ఉపయోగపడుతుందనే చులకనభావం ఉంది. రాజకీయాల్ని ఒక వృత్తిగా స్వీకరించి సేవా దృక్పథంతో వస్తే గౌరవం దొరకడం లేదు. రాజకీయాల్లో కొన్ని దశాబ్దాల కాలం నుండి నిలబడిన మహిళల శాతం ఎంతమంది ఉన్నారు? నిత్యం విమర్శలతో, ఒడిదుడుకులను మింగి, తిమింగలాలను తట్టుకొని నిలబడిన వారు కూడా అతి కొద్ది మంది మాత్రమే. నామినేటెడ్ పదవుల్లో ఆయా రాజకీయ పార్టీల హోదాలలో సైతం మహిళలు కానరావడం లేదు. సమాజంలో మేము సగం మాకు సగం అని గొంతు చించుకుని గోడు చెప్పుకుంటున్నా పాలక పక్షాలు పట్టించుకోవడం లేదు. పార్లమెంటులో బిల్లు పెట్టుతున్నా బిల్లు పాస్ అయిన దాఖలాలు లేవు. ఈ ప్రయత్నంలో ఏ విధమైన కుట్ర ఉందో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఆర్థిక, రాజకీయ స్వావలంబన కల్పించేలా అడుగులు వేస్తోంది. కెసిఆర్ సర్కార్ మహిళల చేయూతకోసం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, వితంతు పింఛన్, మానవీయకోణంలో జీవనభృతిగా ఒంటరి మహిళకు పెన్షన్ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధువుగా పేరొందింది. తల్లి బాగుంటే ఇల్లు బాగుంటుంది. పిల్లలు బాగుంటే భావిభారతం బాగుంటుందన్న ఆకాంక్షతో తల్లీబిడ్డ సంరక్షణ కోసం సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడ లేనివిధంగా మనరాష్ట్రంలో పథకాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్నారు. బిడ్డ సంరక్షణ కోసం కెసిఆర్ కిట్, తల్లిసంరక్షణ కోసం న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారు. షీటీమ్స్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకు రక్షణ కల్పించారు.అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు, రాష్ట్రప్రభుత్వం వేతనాలను కూడా ప్రభుత్వం పెంచింది. మహిళా ఆధారిత అనేక పథకాలు, కార్యక్రమాలతో, తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం పురుషులు, మహిళల నిష్పత్తిని సమతుల్యం చేయడంతో మంచిఫలితాలను పొందింది. స్థానిక సంస్థల్లో యాభైశాతం రిజర్వేషన్లు కల్పించింది. స్వయంశక్తితో ఎదగాలని మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి సర్కార్ విహబ్‌ను ఏర్పాటు చేసింది. వ్యాపార అభివృద్ధికి ఎలాంటి తనఖాలు లేకుండా స్త్రీనిధి ద్వారా ఒక లక్షకుపైగా రుణాలు ఇచ్చి ఆర్థిక స్వావలంబనతోపాటు మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి భావించారు. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు, వారి హక్కులను పరిరక్షించేందుకు గడచిన దశాబ్ద కాలంగా భారీ సంఖ్యలో చట్టాలు రూపుదిద్దుకున్నాయి. అయితే ఈ చట్టాలు సక్రమంగా అమలుకు నోచుకుని ఉన్నట్లయితే భారతదేశంలో మహిళల పట్ల వివక్ష, అత్యాచారాలు ఇప్పటికే ముగిసిపోయి ఉండేవి.కానీ పురుషాధిక్యత విశృంఖలమైన పరిస్థితులు ఈ అద్భుతం ఆవిష్కరణకు అడ్డుపడుతున్నాయి. అయితే ప్రస్తుతం పూర్తిస్థాయిలో కాకపోయినా కొంత మేరకు ఈ చట్టాలు అమలుకు నోచుకుంటున్నాయి. భారతీయ సంవిధానంలో ప్రతి అంశం కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ రూపుదిద్దుకుంది. ఈ విషయమై మహిళలు సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రబ్రీ దేవి ఇంటికి సిబిఐ అధికారులు



**పాట్నా, మార్చి 6:** బీహార్ రాజకీయాల్లో సోమవారం ఒక్కసారిగా అలజడి రేగింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ బృందం ఒకటి లాలూ ప్రసద్ యాదవ్ సతీమణి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన రబ్రీ దేవి ఇంటికి వెళ్లింది. సోమవారం పాట్నాలోని ఆమె నివాసానికి చేరుకున్న సిబిఐ అధికారులు, ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కాంలో ఆమెను ప్రశ్నించినట్లు తెలిసింది. ఆ సమయంలో తనయులు ఇద్దరూ ఇంట్లోన్నే ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ కుంభకోణానికి సంబంధించి కేవలం ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకే వెళ్లినట్లు సిబిఐ వర్గాలు వెల్లడించాయి. అంతకాకుండా తనిఖీలు, సోదాలు నిర్వహించేందుకు కాదని స్పష్టత ఇచ్చాయి. మరోవైపు ముందు తీసుకున్న అపాయింట్‌మెంట్ ప్రకారమే అధికారులు ఇంటికి వచ్చారని రబ్రీ దేవి అనుచరులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, రాజకీయ ఉద్దేశ్యాలతో దర్యాప్తు సంస్థలను తప్పుడు దోవలో కేంద్రం ప్రతిపక్షాలపై ప్రయోగిస్తోందని ఆరోపిస్తూ, ఎనిమిది ప్రతిపక్ష పార్టీలు తాజాగా ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశాయి. ఈ లేఖలో రబ్రీ దేవి తనయుడు, బీహార్ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్ కూడా సంతకం చేశారు. అంతేకాకుండా దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకున్న నేతల్లో ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ కూడా ఉన్నారంటూ ఆ లేఖలో ప్రస్తావించారు. సిబిఐ ప్రకారం ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం లాలూ కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగింది. 2004-09 మధ్య రైల్వే ఉద్యోగాలు కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా లాలూ కుటుంబం కారుచౌక ధరలను చెల్లించి భూముల్ని కొనుగోలు చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించి మే 2022లో కేసు నమోదు అయింది. ఈ కేసులో లాలూతో పాటు ఆయన భార్య రబ్రీ దేవి, కూతుళ్లు మీసా, హేమలతో పాటు మరికొందరి పేర్లను చేర్చింది. ఆపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది. మరోవైపు భూములు అప్పజెప్పి ప్రభుత్వ ఉద్యోగాలు దక్కించుకున్న 12 మంది పేర్లను కూడా ఎఫ్ఐఆర్‌లో సిబిఐ చేర్చింది. అంతేకాకుండా గతంలో లాలూకు ఓఎస్‌డిగా పినచేసిన భోళా యాదవ్‌ను సిబిఐ అరెస్ట్ కూడా చేసింది. ఇప్పటికే లాలూ కుటుంబాన్ని ప్రశ్నించేందుకు కోర్టు అనుమతి పొందింది సిబిఐ.

## విదేశాల్లో భారత్ పరువు తీసింది

# మోడీయే..నేను కాదు: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 6:** భారత్ గురించి ప్రపంచమంతా కీర్తిస్తుంటే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించేలా మాట్లాడుతున్నారంటూ బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమలం నేతల నుంచి వచ్చిన ఈ విమర్శలను రాహుల్ తిప్పికొట్టారు. 'నాకు గుర్తున్నాయ్' అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన 60 నుంచి 70యేళ్లలో ఏ అభివృద్ధి జరగలేదని విదేశాల్లో ప్రధాని మోడీ ప్రకటించడం నాకు గుర్తుంది. ఆ కాలంలో అపరిమిత స్థాయిలో అవినీతి జరిగిందని ఆయన చెప్పడం నాకు గుర్తుంది. నేనెప్పుడు నా దేశం పరువు తీయలేదు. అలా చేయాలన్న ఆసక్తి కూడా నాకు లేదు. నా మాటలను వక్రీకరించడం బిజెపికి ఇష్టం. ఫర్వాలేదులే? కానీ విదేశాలకు వెళ్లినప్పుడు భారత్ పరువు తీసే వ్యక్తి ప్రధాని అనేది మాత్రం వాస్తవం. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ ఆయన చేసిన ప్రసంగం మీరు వినలేదా? ఆ మాటలతో ఆయన భారతీయులను అవమానించారు అంటూ రాహుల్ గాంధీ స్పందించారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోని గత ప్రభుత్వం నుంచి వచ్చిన సమస్యలున్నాయంటూ 2015లో దుబాయ్‌లో మోడీ చేసిన వ్యాఖ్యలను అప్పట్లో కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. 'గతంలో భారతీయులు ఇక్కడ జన్మించినందుకు చింతిస్తూ, దేశం విడిచివెళ్లిపోయే పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం మాత్రం ఇతర ప్రాంతాలో పోలిస్తే ఆదాయం తక్కువైనా తిరిగి స్వదేశానికి రావడానికే మొగ్గుచూపుతున్నారు. ప్రజల ఆలోచన మారింది' అంటూ అదే యేడాది విదేశీ గడ్డపై మోడీ వ్యాఖ్యలు చేశారు. కాగా భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ కాంగ్రెస్ నేత చేసిన వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. బ్రిటన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆక్షేపించింది. పొరుగు దేశం పాక్ కూడా ఎప్పుడూ ఆ సాహసం చేయలేదని పేర్కొంది.





# యుపిలో ప్రాంతాలకతీతంగా పెట్టుబడులు

## అపోహాలు తొలగించామన్న యోగి ఆదిత్యనాథ్

**లక్నో, మార్చి 6:** యుపిలో సుపరిపాలన, అభివృద్ధి మంత్రాలతో వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం, ఈ సారి పెట్టుబడులపై దృష్టిసారించింది. అంతేకాకుండా ఈ పెట్టుబడులు కూడా రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాంతంలో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలకూ ఆహ్వానిస్తోంది. తాజాగా వెనకబడిన హర్దోయ్ జిల్లాలోని శాండిలాలో బర్గర్ పెయింట్స్ ప్లాంట్‌ను ప్రారంభించిన సిఎం యోగీ ఆదిత్యనాథ్, తాజాగా ఒప్పందాలు జరిగిన వాటిలో వెయ్యి కోట్ల పెట్టుబడులు రావడంపై సంతోషం వ్యక్తంచేశారు. యుపిలో ప్రాంతాలకు అతీతంగా పెట్టుబడులు ఆహ్వానిస్తున్నట్లు సిఎం యోగీ ఆదిత్యనాథ్ ప్రకటించారు. తాజా పెట్టుబడుల సదస్సు నిర్వహణ ద్వారా భారీగా ఒప్పందాలు కుదుర్చుకున్న ఆయన, ఇప్పుడు వాటిలో వెయ్యి కోట్ల మేర పెట్టుబడులు రావడంపై స్పందించారు. బర్గర్ పెయింట్స్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన ఆదిత్యనాథ్, రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం మొదలైందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో యూనిట్లు ప్రారంభించాలని ఈ సందర్భంగా పెట్టుబడిదారుల్ని ఆయన కోరారు. రాష్ట్రంలోని యువతలో నైపుణ్యాల అభివృద్ధికి ఐటిఐల్లో ప్రత్యేక కోర్సులు అమలు చేస్తున్నట్లు యోగీ తెలిపారు. వారికి ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని పారిశ్రామిక వేత్తల్ని ఆయన కోరారు. దేశంలోనే యుపి అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్న రాష్ట్రంగా గుర్తింపు పొందనుందని యోగీ వెల్లడించారు. రాష్ట్రంలోని 150 ఐటిఐలను అప్ గ్రేడ్ చేసేందుకు వీలుగా టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన గుర్తుచేశారు. 2017కు ముందు పెట్టుబడులన్నీ జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సీఆర్)ను దృష్టిలో పెట్టుకుని వచ్చేవన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితి మార్చి అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు.

# యుపిలో 'సాక్షి హత్య' కేసు ప్రకంపనలు

## మరో నిందితుడి ఎన్‌కౌంటర్

**లక్నో, మార్చి 6:** ఉత్తరప్రదేశ్‌లో సంచలనం రేపిన ఉమేశ్ పాల్ హత్యకేసులో మరో నిందితుడిని పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. సోమవారం తెల్లవారుజామున ప్రయాగ్ రాజ్‌లోని కౌంధియారా పోలీస్ స్టేషన్‌లో నిందితుడు విజయ్ అలియాస్ ఉస్మాన్‌ను ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపినట్లు పోలీసులు వెల్లడించారు. ఉమేశ్ పాల్‌పై కాల్పులు జరిపిన ఆరుగురు షార్ప్ షూటర్లలో ఉస్మాన్ ఒకడు. ఇతడే నేరుగా ఉమేశ్‌ను కాల్చాడని పోలీసులు వ్లెలడించారు. కాగా ఈ కేసులో మరో నిందితుడు అర్బాజ్‌ను ఫిబ్రవరి 27న పోలీసులు ఎన్‌కౌంటర్ చేసిన విషయం విదితమే. అతడు పారిపోవడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకొంది. 2005 నాటి బిఎస్‌పి శాసనసభ్యుడు రాజుపాల్ హత్యకేసులో ప్రధాన సాక్షిగా ఉన్న ఉమేశ్ పాల్‌ను గత వారం అతడి అంగరక్షకులతో పాటు నడిరోడ్డుపై కాల్చిచంపిన విషయం విదితమే. ఈ ఘటన యుపి సహా దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఉమేశ్ పాల్ హత్యకు సంబంధించిన సిసిటివి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉమేశ్ భార్య జయపాల్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు మాజీ ఎంపీ, గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రఫ్, భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు అనుచరులు, మరో తొమ్మిది మందిపై కేసులు నమోదు చేశారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో రాజు పాల్ అలహాబాద్ నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో అతీక్ అహ్మద్ తమ్ముడు ఖలీద్ అజీమ్‌పై విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికలు జరిగిన కొన్ని నెలలకే రాజు పాల్ దారుణ హత్యకు గురయ్యారు. 2008లో పోలీసుల ఒత్తిడి కారణంగా అతీక్ అహ్మద్ పోలీసులకు లొంగిపోయాడు. ఆ తర్వాత సమాజ్‌వాదీ టిక్కెట్‌పై విజయం సాధించలేదు. ఆ తర్వాత నుంచి అఖిలేష్ యాదవ్ కూడా అతడిని దూరం పెట్టడం మొదలుపెట్టారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ ప్రస్తుతం గుజరాత్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. రాజు పాల్ హత్య కేసులో ఉమేశ్ పాల్ ప్రధాన సాక్షిగా ఉన్నారు. అయితే గతంలో ఉమేశ్ పాల్ అతీక్ అహ్మద్ అనుచరులు ఓసారి కిడ్నాప్ చేశారు. ఆ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగానే ఇటీవల ఉమేశ్‌ను అతడి ఇంటి వద్దే దారుణంగా హత్య చేయడం రాష్ట్రంలో తీవ్ర దుమారం చూపింది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు ముప్పు ఉందని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యుపి ప్రభుత్వం, ఇటీవల అతీక్ అనుచరుడి ఇంటిని కూల్చేశారు. ఉమేశ్ పాల్ హత్య కేసులో పరారీలో ఉన్న నిందితులపై రివార్డు ప్రకటించారు.

2017లో అతీక్ అహ్మద్ ప్రయాగ్ రాజ్‌లోని ఓ అగ్రికల్చర్ యూనివర్శిటీలో సిబ్బందిపై దాడి చేశారు. ఈ కేసులో అతడిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి డియోరియా జైల్లో ఉండగా, ఓ వ్యాపార వేత్తను కిడ్నాప్ చేయించి, జైలుకు తీసుకొచ్చి దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో అతడిని బరేలీ జైలుకు, ఆ తర్వాత 2019లో అహ్మదాబాద్ జైలుకు తరలించారు. అతీక్ అహ్మద్‌పై పదుల సంఖ్యలో క్రిమినల్ కేసులున్నాయి. ఆయన 2019లో వారణాసి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఇక్కడ ఆయనకు 855 ఓట్లు మాత్రమే వచ్చాయి. అతీక్ అహ్మద్‌పై మొత్తం 70 వరకు క్రిమినల్ కేసులు ఉన్నాయి.



# ఇడి, సిబిఐలను అల్‌ఖైదా, తాలిబన్లవలె ప్రతిపక్షాలపై ప్రయోగిస్తోంది

## కేంద్ర ప్రభుత్వంపై శివసేన(ఉద్ధవ్) ఎంపి రౌత్ మండిపాటు



**ముంబయి, మార్చి 6:** నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపైకి దర్యాప్తు సంస్థలు ఇడి,సిబిఐలను ఉసిగొలుపుతూ భయభ్రాంతులకు గురి చేస్తోందని శివసేన(ఉద్ధవ్ వర్గం) ఎంపి సంజయ్‌రౌత్ విమర్శించారు. అల్‌ఖైదా, తాలిబన్ సంస్థలు తమ ప్రత్యర్థులపైకి ఆయుధాల్ని ప్రయోగించినట్లే కేంద్రం తీరు ఉన్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారంటూ 8 ప్రతిపక్షాలకు చెందిన 9మంది నేతలు ప్రధాని మోడీకి లేఖ రాసిన మరుసటిరోజే రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇది ప్రజాస్వామ్యం కాదని, ఫాసిజానికన్నా అధికంగా కేంద్ర ప్రభుత్వ చర్యలున్నాయని ఆయన దుయ్యబట్టారు. ప్రధాని మోడీకి ఇదే విషయమై 8 పార్టీల నేతలు రాసిన లేఖను ప్రస్తావించిన రౌత్..నిజానికి ఆ లేఖ అవసరం లేదని, ఆ విషయాలన్నీ ప్రధానికి తెలుసునని, ఆయన ఆదేశాలతోనే దర్యాప్తు సంస్థలు దాడులు జరుపుతున్నాయని ఆరోపించారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష నేతలు ప్రధానికి రాసిన లేఖలో సిబిఐ, ఇడి దాడులతోపాటు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరిస్తున్నతీరుపైనా పలు విమర్శలు చేశారు. ఇదంతా చూస్తుంటే మనం ప్రజా స్వామ్యం నుంచి నిరంకుశత్వంవైపు వెళ్తున్నామా..? అనిపిస్తోందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు.

# జనాభా ఇలాగే తగ్గితే.. జపాన్ అదృశ్యం

## ఆ దేశ ప్రధాని సలహాదారు మసాకో మోరీ

**టోక్యో, మార్చి 5:** జననాల రేట్ క్షీణించడాన్ని నిరోధించకుంటే జపాన్ అదృశ్యమవుతుందని ఆ దేశ ప్రధాని సలహాదారు మసాకో మోరీ ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది జనన, మరణాలకు సంబంధించిన నివేదిక ఫిబ్రవరి 28న విడుదలైన నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జపాన్‌లో గతేడాది జననాల సంఖ్య కంటే మరణాల సంఖ్య దాదాపు రెట్టింపుగా నమోదైంది. ఆ యేడాది 8 లక్షల జననాలు రికార్డు కాగా, మరణాలు 15 లక్షల 80 వేలుగా నమోదయ్యాయి. 2008లో జపాన్ జనాభా 12.8 కోట్లు కాగా, ప్రస్తుతం 12.4 కోట్లకు తగ్గింది. ఇదే సమయంలో 65 యేళ్లు పైబడినవారి సంఖ్య 29 శాతానికి పెరిగినట్లు తాజా నివేదిక వెల్లడించింది. జనాభా క్షీణత ముందస్తు అంచనాల కంటే అధికంగా ఉండటం జపాన్ ప్రభుత్వాన్ని కలవరపెడుతోంది. తమ దేశ జనాభా కొంతకాలంగా క్రమంగా క్షీణించడం కాకుండా. .అత్యంత వేగంగా తగ్గడం ఆందోళన కలిగిస్తోందని మసాకో మోరీ అన్నారు. ఈ భారీ క్షీణత భవిష్యత్‌లో పుట్టే పిల్లలకు పలు సమస్యలకు కారణమవుతుందన్నారు. దీనిని అడ్డుకోకపోతే సామాజిక భద్రతా వ్యవస్థ కుప్ప కూలుతుందని, పారిశ్రామిక ప్రగతి దెబ్బతింటుందని ఆమె పేర్కొన్నారు. అంతేగాక దేశ భద్రతకు అవసరమైన సైనిక నియామకాలకూ తీవ్ర ఆటంకం కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో జనాభా క్షీణతకు అడ్డుకట్ట వేసేందుకు జపాన్ ప్రభుత్వం నూతన విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.





# ఏ క్షణమైనా మా భూభాగంలోకి చైనా సైన్యం చొరబడే ప్రమాదం

## తైవాన్ రక్షణమంత్రి చెంగ్

**తైపీ, మార్చి 6:** ఈ యేడాది చైనా సైన్యం ఏ క్షణమైనా తమ భూభాగంలోకి చొరబడే ప్రమాదమున్నదని తైవాన్ రక్షణమంత్రి చూకూ చెంగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య తైవాన్ జలసంధి వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది. తైవాన్ చుట్టుపక్కల ఇటీవల చైనా సైన్యం కదలికలు బాగా పెరిగాయి. అంతేగాక దాదాపు ప్రతిరోజూ చైనా విమానాలు తైవాన్ సమీపంలోకి రావడం ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ పార్లమెంట్‌లో సోమవారం ఆ దేశ రక్షణమంత్రి చెంగ్ మాట్లాడుతూ..తైవాన్ జలాలు, గగనతలంలోకి రావడానికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్ఎ(చైనా సైన్యం)) కారణాలు వెతుక్కుంటోందన్నారు. ఇటీవల తైవాన్..అమెరికా మధ్య సైనిక సహకారం పెరగడానికి ఇది కూడా కారణమని తెలిపారు. చైనా సైన్యం హఠాత్తుగా తైవాన్ భూభాగం సమీపానికి చేరవచ్చునన్నారు. చైనా సన్నాహాలు చేస్తున్నందునే తాను ఈ వ్యాఖ్యలు చేశానని చెంగ్ అన్నారు. వారు అవకాశం చూస్తున్నారనుకుంటే బలప్రయోగానికి దిగుతారని ఆయన అన్నారు. చైనా తమ భూభాగంలోకి చొరబడితే కచ్చితంగా ఎదురుదాడి చేస్తామని తైవాన్ ఇప్పటికే ప్రకటించింది. అంతకుముందే చైనా స్పందన మరో విధంగా ఉంది. చైనా ప్రధాని లీక్వికియాంగ్ ఆదివారం మాట్లాడుతూ..తైవాన్‌తో సంబంధాలను తాము బలపరుస్తామని, శాంతియుత విలీనాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. తైవాన్ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకిస్తామని కూడా ఆయన అన్నారు. చైనా ప్రకటనకు కౌంటర్‌గానే చెంగ్ స్పందించినట్లుగా అర్థమవుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 281

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,88,101

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 281 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,101కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,425 మంది కోలుకోగా 2901 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,870కి చేరగా,79,89,162 మంది వరకు కోలుకున్నారు.1,48,423మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,083కి చేరింది.అందులో 67,58,072మంది కోలుకున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,199కి చేరింది.
అందులో 40,33,473 మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,002కి చేరింది.అందులో 35,56,807 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# వచ్చే నెల నుంచి టోల్ ఛార్జీల బాదుడు షురూ!

**న్యూఢిల్లీ, మార్చి 6:** దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న టోల్ ప్లాజాల్లో ఛార్జీల మోత మోగబోతోంది. ఈ నెలలోనే ఛార్జీల్ని పెంచేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్‌హెచ్ఎఐ సిద్ధమైంది. ఈ మేరకు త్వరలోనే ప్రకటన చేసేందుకు సిద్ధమవుతోంది. పెంచిన ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అంటే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో ఛార్జీలు కనీసం 5 నుంచి 10శాతం పెరగబోతున్నాయి. ఇప్పటికే పలు జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలు మోత మోగిస్తుండగా, ఇప్పుడు వాటిని మరింత పెంచేందుకు ఎన్‌హెచ్ఎఐ సిద్ధమవుతోంది. పలు రాష్ట్రాల్లో టోల్ గేట్ల నిర్వహణపై ఇప్పటికే తీవ్ర వివాదాలు నెలకొన్నాయి. పలు చోట్ల కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. టోల్ ప్లాజాలు గడువు దాటినా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయినా ఎన్‌హెచ్ఎఐ ఇవేవీ పట్టించుకునేందుకు సిద్ధంగా లేదు. జాతీయ రహదారుల సంస్థ నిబంధనల ప్రకారం ప్రతీ యేటా ఛార్జీల్ని సవరించే అధికారం ఉంది. ప్రస్తుత పరస్థితులు, టోల్ ప్లాజాల్ని దాటుతున్న వినియోగదారుల సంఖ్య, గతంలో వసూలు చేసిన టోల్ ఛార్జీల్ని సమీక్షించి ఈ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పుడు దాని ప్రకారమే 5 నుంచి 10 శాతం ఛార్జీల్ని పెంచేందుకు ఎన్‌హెచ్ఎఐ సిద్ధమవుతోంది. రెగ్యులర్ టోల్ ఛార్జీలతో పాటు టోల్ పాస్‌ల ఛార్జీలు కూడా ఈ మేరకు పెరగబోతున్నాయి.

# పాక్‌లో పోలీసు వాహనంపై ఆత్మాహుతి దాడి

## 9 మంది పోలీసు అధికారుల మృతి, మరో 16 మందికి తీవ్రగాయాలు

**క్వెట్టా, మార్చి 6:** నైరుతి పాకిస్థాన్‌లో సోమవారం పోలీసు ట్రక్కుపై ఓ ఆత్మాహుతి బాంబర్ దాడి చేయగా తొమ్మిది మంది పోలీసు అధికారులు మృత్యువాత పడగా ఈ ఘటనలో మరో 16 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. విధినిర్వహణలో ఉన్న పోలీసు అధికారుల వాహనాన్ని మోటార్‌బైక్‌పై వచ్చిన ఆత్మాహుతి బాంబర్ వెనక నుంచి ఢీకొన్నాడని సీనియర్ పోలీసు అధికారి అబ్దుల్‌హై ఆమీర్ మీడియాకు తెలిపారు. కాగా, ఈ ఘటన బలుచిస్థాన్‌లోని క్వెట్టాకు ఆగ్నేయ దిశగా 120 కిమీ దూరంలో ఉన్న కచ్చి జిల్లాలోని ప్రధాన పట్టణమైన దాదర్ వద్ద జరిగింది. ఓ వారం రోజులపాటు నిర్వహించిన పశువుల ప్రదర్శనకు బందోబస్తు కోసం వెళ్లిన పోలీసు అధికారులు ట్రక్కులో తిరిగివస్తుండగా ఆత్మాహుతి బాంబర్ పోలీసు వాహనంపై దాడికి పాల్పడ్డాడని కచ్చి జిల్లా పోలీసు చీఫ్ మహమూద్ నోటేజాయి మీడియాకు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడికి తమదే బాధ్యత అని ఇంతవరకు ఎవరూ పేర్కొనలేదు. ఈ ఘటన గురించి తెలియగానే స్థానిక అధికార యంత్రాంగం, భద్రతా దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కాగా, ఆత్మాహుతి బాంబర్ బలుచిస్తాన్ పోలీసు సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టగానే ఆ పేలుడు తీవ్రతకు అది బోల్తా పడిందని దాంతో 9 మంది పోలీసు అధికారులు మృతి చెందగా మరో 16 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఈ ఘటన తర్వాత పోలీసు అధికారుల మృతదేహాలతోపాటు గాయపడిన వారిని సిబి జిల్లాలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. కాగా చికిత్స పొందుతున్న వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని వారు అన్నారు. ఏదైనా ముఖ్యమైన కార్యక్రమాలకు, సున్నిత ప్రాంతాల్లో, జైళ్లలో బలుచిస్థాన్ కానిస్టబులరీ సిబ్బంది భద్రత కల్పిస్తూ ఉంటుంది.



# మేఘాలయలో నేడు కొలువుతీరనున్న సంగ్మా ప్రభుత్వం

## మరో రెండు ప్రాంతీయ పార్టీల మద్దతు

**షిల్లాంగ్, మార్చి 6:** మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీ అధినేత కాన్రాడ్ సంగ్మా మంగళవారం మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రాంతీయ పార్టీలన్నీ సంగ్మాకు మద్దతు తెలిపాయి. దాంతో సంగ్మాకు మద్దతు ఇచ్చే ఎమ్మెల్యేల సంఖ్య 43కు చేరింది. మేఘాలయ అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 60 అన్నది గమనార్హం. ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత మేఘాలయ రాజకీయాలు అనూహ్య మలుపులు తిరిగాయి. విడిగా పోటీ చేసిన బిజెపి రెండు స్థానాల్లో గెలుపొందింది. ఫలితాల అనంతరం సంగ్మాకు మద్దతు ప్రకటించింది. మరో ఇద్దరు స్వతంత్రులు కూడా సంగ్మాకు మద్దతు ఇచ్చారు. సొంతంగా సంగ్మా పార్టీ ఎన్‌పిపి 26 స్థానాల్లో గెలుపొందింది. హెచ్ఎస్‌పిడిపికి ఇద్దరు సభ్యులు ఉండగా..మొదట మద్దతు తెలిపిన ఆ పార్టీ ఆ తర్వాత ఉపసంహరించుకుంది. శుక్రవారం గవర్నర్‌కు ఇచ్చిన లేఖలో మాత్రం హెచ్ఎస్‌పిడిపికి ఇద్దరు సభ్యులు కూడా సంగ్మాకు మద్దతుగా సంతకాలు చేయడం గమనార్హం. అయితే, ఆ తర్వాత ఆ పార్టీ తరఫున మద్దతును ఉపసంహరిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. ఈ తరుణంలో ప్రధాన ప్రాంతీయ పార్టీలైన యుడిపి, పిడిఎఫ్ సభ్యులు సంగ్మాకు మద్దతు ప్రకటించారు. యుడిపి 11 స్థానాల్లో, పిడిఎఫ్ 2 స్థానాల్లో గెలుపొందాయి. సంగ్మా నేతృత్వంలో ఏర్పాటైన కూటమికి మేఘాలయ డెమొక్రటిక్ అలయెన్స్(ఎండిఎ)గా నామకరణం చేశారు.

# నాపై హత్యాయత్నం జరుగుతోంది

## భద్రత కల్పించండి:పాక్ చీఫ్‌జస్టిస్‌కు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ లేఖ

## ఖాన్ ప్రసంగాలపై ప్రభుత్వ నిషేధం

**లాహోర్, మార్చి 6:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌నిపుడు ప్రాణభయం వెంటాడుతోంది. తనకు భద్రత కల్పించాలని కోరుతూ ఆ దేశ చీఫ్ జస్టిస్ ఉమర్ అట బండియల్‌కు ఖాన్ లేఖ రాశారు. పలు కేసుల్లో విచారణ కోసం కోర్టులకు హాజరయ్యే సమయంలో తనకు భద్రత అవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు. తాను దేశంలో అతిపెద్ద రాజకీయపార్టీకి చైర్మన్‌నని, తనపై 74 కేసులు నమోదయ్యాయని ఖాన్ తెలిపారు. 'నా ప్రభుత్వాన్ని కూలదోసినప్పటి నుంచి పరిస్థితి చాలా దారుణంగా మారింది. నాపై కేసులు నమోదవుతున్నాయి. చివరికి నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నార్ను అని ఆ లేఖలో పేర్కొన్నారు.



# మాజీ సిఎం యెడియూరప్పకు తప్పిన ప్రమాదం

**బెంగళూరు, మార్చి 6:** కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియయూరప్పకు త్రుటిలో ముప్పు తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అంతరాయం ఏర్పడింది. చివరకు పైలట్ సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రమాదం తప్పింది. వివరాల ప్రకారం, బిఎస్ యడియూరప్ప సోమవారం హెలికాప్టర్‌లో కలుబుర్గికి బయలుదేరారు. ఈ క్రమంలో జెవారీలో హెలికాప్టర్‌ను ల్యాండింగ్ చేసే సమయంలో హెలిప్యాడ్ పక్కనే ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, దుమ్ము, కాగితాలు ఒక్కసారిగా గాల్లోకి లేచాయి. దీంతో పైలట్‌కు హెలికాప్టర్ ల్యాండింగ్ ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో కొద్దిసేపు ల్యాండింగ్‌ను నిలిపివేసి ఆకాశంలోనే చక్కర్లు కొట్టారు.
ఇంతలో అక్కడికి చేరుకున్న పోలీసులు, హెలిప్యాడ్ అంతా క్లియర్ చేయడంతో హెలికాప్టర్ సురక్షితంగా ల్యాండ్ అయింది. కాగా దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

వార్త, ఖమ్మం, మంగళవారం 7 మార్చి 2023

# మహిళా వర్సిటీలో మౌలిక వసతులకు త్వరలో శంకుస్థాపన



## దళిత మహిళా ప్రొఫెసర్‌ను విసిగా నియమించిన సిఎంకు లింబాద్రి కృతజ్ఞతలు

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మహిళా విశ్వ విద్యాలయం మొదటి ఇన్‌ఛార్జ్ ఉపకులపతిగా సీనియర్ ప్రొఫెసర్, దళిత మహిళ ప్రొఫెసర్ ఎం విజ్జుల్లత అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే యూనివర్సిటీలో మౌలిక వసతుల కల్పన కోసం శంకుస్థాపన చేయనున్నట్టు ఆయన తెలిపారు. మహిళా యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీగా ప్రొఫెసర్ విజ్జుల్లతను రాష్ట్ర ప్రభుత్వం శనివారం నియమించిన నేపథ్యంలో వర్సిటీ విసిగా ఆమె సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మం డలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఓయూ వీసీ ప్రొఫెసర్ దండెబోయిన రవీందర్ యాదవ్, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ పాల్గొన్నారు. దేశంలోనే అత్యధిక శాతం విద్యార్థినులు, మహిళలు ఉన్నత విద్యలో చేరడం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకునన సంక్షేమ పథకాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ఏర్పాటు వల్లనే సాధ్యమైందన్నారు. చిన్న వయస్సులో పెళ్లిలు చేయకుండా రాష్ట్రంలో షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టడంతో చిన్న వయస్సులో పెళ్లిళ్ల చేయకుండా బాలికలను చదివిస్తున్నారని తెలిపారు. ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ వరకు బాలికలకు ఆశ్రమ విద్య అందుబాటులోకి రావడంతో ఉన్నత విద్యలో దేశ సగటు 27ను దాటి తెలంగాణ రాష్ట్రం 40 శాతంగా నమోదయిందని తెలిపారు.

అందుకే సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా తెలంగాణకు మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీఎం దార్శనికతకు మహిళా విద్యనే నిదర్శనమన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 100 కోట్లను కేటాయించిందన్నారు. మౌలిక వసతుల కోసం త్వరలోనే కోఠిలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో యూనివర్సిటీల్లో మౌలిక వసతుల కోసం రూ. 500 కోట్లను కేటాయించిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. ప్రొఫెసర్ విజ్జుల్లత నేతృత్వంలో మహిళా విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

మహిళా వర్సిటీ ఏర్పాటుకు కృషి చేసిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోఠి మహిళా కాలేజీలో విద్యను అభ్యసించిన విద్యార్థిని నేడు మహిళా విశ్వ విద్యాలయానికి ఉపకులపతి అయ్యారని ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా నియమించి తనపై గురుతర బాధ్యతను మోపారని ప్రొఫెసర్ విజ్జుల్లత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ.. ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెడతానని మరింత కష్టపడి పనిచేస్తానని ఇన్‌ఛార్జ్ వీసీ చెప్పారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ రోజున స్పెషల్ క్యాజువల్ లీవ్

## ఓటు కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపు

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 13న జరగనున్న హైదరాబాద్- మహబూబ్‌నగర్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ఇవ్వనున్నారు. ఓటు కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజైన మార్చి 13న స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ఇవ్వాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్న జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్- మహబూబ్‌నగర్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తోపాటు జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణ్‌పేట్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి జిల్లాల కలెక్టర్లను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్న రోజున ఎమ్మెల్సీ ఓటు కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవును మంజూరు చేయాలన్నారు. వారి ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని సీఈవో లేఖలో పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన హైదరాబాద్‌తోపాటు మిగిలిన 8 జిల్లాల్లోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవును మంజూరు చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అంటే కేంద్ర విద్యా సంస్థలతోపాటు.. రాష్ట్ర విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయ, అధ్యాపకులకు ప్రత్యేక సెలవును మంజూరు చేయనున్నారు. ప్రైవేటు విద్యా సంస్తల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులకు స్పెషల్ లీవ్ మంజూరు చేసే అవకాశం లేనందున.. ఆయా సంస్థల యజమానులు తమ సంస్థల్లో పనిచేస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకున్న వారికి వారి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించేలా జిల్లా కలెక్టర్లు చూడాలని సిఇఒ లేఖలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలి

## సంక్షేమ హాస్టళ్ల విలీనం ఆలోచన విరమించుకోవాలి: ఎఐఎస్ఎఫ్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ కాలేజీలను తెలంగాణ రాష్ట్రంలో నిషేధించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే.. ఆయా కార్పొరేట్ కాలేజీలను పిలిచి విద్యార్థులపై ఒత్తిడి పెట్టవద్దని కోరుతూ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చర్చించడం సరైంది కాదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు ప్రధానంగా కార్పొరేట్ కాలేజీల్లోనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఏడాది ఈ కాలేజీల్లోనేన పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ఆయా కాలేజీలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మణికంఠ, పుట్టా లక్మణ్ మండిపడ్డారు. కార్పొరేట్ కాలేజీల్లో వేధింపులను భరించలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే అధికారులు పట్టించుకోవడం లేదని.. కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్‌ను నిర్వీర్యం చేసే విధంగా 50 మంది కంటే తక్కువగా ఉన్న హాస్టల్స్‌ని సమీపంలో ఉన్న హాస్టల్స్‌లో విలీనం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యాప్రమాణాలు మెరుగుపడటానికి సంక్షేమ హాస్టల్స్ చాలా ఉపయోగపడుతున్నాయని.. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ విలీనం ఆలోచనను విరమించుకోవాలన్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో ఇంకా మౌలిక వసతులను మెరుగుపరచడానికి భవనాలను ఆధునీకరించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటిపై చర్యలు తీసుకోకుండా.. విద్యార్థులు రావడం లేదనే సాకుతో హాస్టల్స్‌ను విలీనం చేయడం తగదన్నారు. సంక్షేమ హాస్టల్స్‌ను విలీనం చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.



ఎఎల్ మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

# గంగపుత్ర సమస్యలపై ప్రభుత్వాలతో పోరాడిన యోధుడు ఎఎల్ మల్లయ్య

## ఎంపి మోపిదేవి వెంకటరమణ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 6, ప్రభాతవార్త:** గంగపుత్ర సమస్యలపై ప్రభుత్వాలతో పోరాడిన యోధుడు ఏ.ఎల్.మల్లయ్య అని ఎంపి మోపిదేవి వెంకటరమణ అన్నారు. సోమవారం గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఎల్.మల్లయ్య సంస్మరణ సభ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని బీ.ఎస్.ఆర్.వి.నాయుడు కాలేజీలో నిర్వహించారు. ఈ సభకు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, జాతీయ బీసీ కమీషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఎం.ఎన్. రావు, తెలంగాణ బీసీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, మాజీ మంత్రి కొల్లు రవీందర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, జననాట్యమండలి విమలక్క, ప్రొఫెసర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొని ఏ.ఎల్.మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గంగపుత్ర జాతీకి పెద్ద దిక్కుగా నిలిచిన మల్లయ్య అకాలమరణంతో జాతి గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలలో మత్స్యకారుల హక్కుల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ఏ.ఎల్.మల్లయ్య అని కొనియాడారు. ఆయన ఆదర్శాలు కొనసాగించాలని, సమస్మరణ సభను పురస్కరించుకుని అవార్డులు ప్రకటించాలని సూచించారున్నారు.

# పెళ్లి చేసుకుంటానని నమ్మించి మహిళపై అత్యాచారం

## ఆ తర్వాత ప్రియుడు నిరాకరించడంతో బాధితురాలి ఆత్మహత్యాయత్నం

**పెద్దేముల్, మార్చి 6, ప్రభాతవార్త:** పెళ్లి చేసుకుంటానని పలుమార్లు మహిళపై అత్యాచారానికి పాల్పడి తీరా పెళ్లికి నిరాకరించడంతో ఓ మహిళ ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్‌కు చెందిన ఓ మహిళకు 15 సంవత్సరాల క్రితం పెళ్లిచేయగా ఆమె భర్త ఆమెను వదిలేసాడు. అప్పటినుంచి ఆమె తన తల్లిదండ్రుల వద్ద పెద్దేముల్‌లోనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నది, అయితే ఇటీవల ఆమె తల్లితండ్రులు కూడా చనిపోయారు. అప్పటి నుంచి ఆమె ఇంటి వద్ద ఒంటరిగా నివసిస్తోంది. పెద్దేముల్ గ్రామానికి చెందిన చిరువాటి అంజయ్య తరచుగా ఆమె ఇంటికి వచ్చే క్రమంలో అతనితో ఆమెకు చనువు ఏర్పడింది. అయితే అంజయ్య ఆమెను నమ్మించి నిన్ను పెళ్లి చేసుకుంటానని మోసగించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అయితే ఈ నెల 4న తనను పెళ్లి చేసుకోమని అంజయ్యను ఆమె అడుగగా, 'నిన్ను పెళ్లి చేసుకోను. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో' అని దుర్భాషలాడాడు. తనను నమ్మించి మోసం చేసాడనే మనస్తాపంతో బాధితురాలు సోమవారం పోలీస్‌స్టేషన్ ముందు గుళికలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో ఆమెను వెంటనే తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు పిర్యాదు మేరకు చిరువాటి అంజయ్యపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. అంజయ్యకు పెళ్లయి ఐదుగురు సంతానం ఉన్నారు.

# ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేస్తోంది

- ప్రజలను చైతన్యపరచడమే కాంగ్రెస్ లక్ష్యం
- 10న జగిత్యాలలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికే కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టడం జరి గిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో విఫలమయ్యాయి. ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతోపాటు కాంగ్రెస్ ఆవశ్యకతను తెలియజేసేందుకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ ఏ హాథ్ జోడో అభియాన్ చేపట్టారన్నారు. సామాన్యులపై పన్నుల రూపంలో కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం పన్నుల భారం వేస్తున్నాయని ఎమ్మెల్సీ అన్నారు.

గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి కేంద్రం 2022-23లో రూ.98 వేల కోట్లు కేటాయించి, 2023-24లో రూ.72 వేల కోట్లకు కుదించారని, ప్రత్యక్షంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ప్రాధాన్యత కల్పించకుండా మెటీరియల్‌కే ఎక్కువ ఖర్చు చేస్తూ, కూలీల హక్కులను కాలరాస్తూ పరోక్షంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా నేటికి రూ.37 వేల వరకే రుణ మాఫీ చేశారని ధ్వజమెత్తారు.

**10న జగిత్యాలలో హాథ్ సే హాథ్ జోడో..**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 10న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో భాగంగా చల్‌గల్ నుండి పాదయాత్ర చేపట్టనున్నారు. చల్‌గల్ నుండి గాంధీనగర్, ఉప్పరి పేట, మంచినీళ్ల బావి, తీన్‌ఖని, టవర్ సర్కిల్, రాంబజార్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. రాజకీయాలకు అతీతంగా రైతులు, మహిళలు, బలహీన వర్గాల ప్రజలు యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పట్టభ్రదుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# గోదావరి మెయిన్‌పైప్‌లైన్ పనులు 24 గంటలపాటు వాయిదా

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరానికి మంచినరు సరఫరా చేస్తున్న గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై మొదటి దశంలో సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి వద్ద చేపట్టాల్సిన గోదావరి మెయిన్ 3000 ఎంఎం దయా పంపింగ్ మెయిన్ పైపు లైన్ బ్రిడ్జి పాసింగ్-బైపాసింగ్, ఇంటర్ కనెక్షన్ పనులు 24గంటల పాటు వాయిదా వేస్తున్నట్లు జలమండలి ఎండి దానకిషోర్ వెల్లడించారు. హోళి పండగ నేపథ్యంలో ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే నూతనంగా కుకునూర్‌పల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే లైన్ నిర్మాణానికి ఆటకం కలుగకుండా గోదావరి మెయిన్‌పైప్‌లైన్‌కు జంక్షన్ పనులు జరపాల్సి ఉంది. వీటిని ఈనెల 8వ తేదిన బుధవారం నుంచి 10వ తేది శుక్రవారం వరకు చేయాలని ముందుగా నిర్ణయించారు. అయితే హోలి పండగ నేపథ్యంలో ప్రజలకు నీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24గంటల పాటు వాయిదా వేయాలని నిర్ణయించారు.

**హోలీ పండగ నేపథ్యంలో ఇబ్బందులు రాకుండా నిర్ణయం**

**9, 10 తేదీల్లో నగరంలో పలు ప్రాంతాల్లో నీటిసరఫరా అంతరాయం**

ఈనెల 9వతేది గురువారం ఉదయం 6గంటల నుంచి 11వ తేది శనివారం 6గంటల వరకు మొదలు పెట్టనున్నారు. ఈ పనులు 48గంటలలో పూర్తిచేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జలమండలి అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

పూర్తిగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

1. ఓ అండ్ ఎం డివిజన్-12 కుత్బుల్లాపూర్: షాపూర్, చింతల్, జీడిమెట్ల, వాణి కెమికల్స్, జగదీర్‌గుట్ట, గాజులరామారం, సూరారం.
2. ఓ అండ్ ఎం డివిజన్-12 మల్కాజిగిరి, అల్వాల్ : డిఫెన్స్ కాలనీ
3. ఓ అండ్ ఎం డివిజన్-19 నాగారం/దమ్మాయిగూడ, కీసర
4. ఓ అండ్ ఎం డివిజన్-23 బొల్లారం: రింగ్‌మెయిన్- 3
5. ఓ అండ్ ఎం డివిజన్-25 కొంపల్లి, గుండ్లపోచంపల్లి ప్రాంతాలు ఆర్‌డబ్ల్యుఎస్ ఆఫ్ టేక్ ప్రాంతాలు కొండపాక-జనగామ, సిద్దిపేట, ప్రజ్ఞాపూర్- గజ్వేల్, ఘన్‌పూర్ మేడ్చేల్, శామీర్‌పేట, కంటోన్మెంట్ ప్రాంతం, ఎంఈఎస్, తుర్కపల్లి బయోటెక్ పార్కు
6. ఓ అండ్ఎం డివిజన్-14 ఉప్పల్ : కాప్రా మున్సిపాలిటీ పరిధి పాక్షికంగాఅంతరాయం ఏర్పడే ప్రాంతాలు
7. ఓ అండ్ ఎం డివిజన్-6. ఎస్ఆర్‌నగర్ బోరబండ, వెంకటగిరి, బంజరా హిల్స్ రిజర్వాయర్ ప్రాంతాలు, ఎర్రగడ్డ, అమీర్‌పేట, ఎల్లారెడ్డిగూడ, యూసుఫ్‌గూడ
8. ఓ అండ్ ఎం డివిజన్-9కుకట్‌పల్లి కెపిహెచ్‌బి, మల్యాసియన్ టౌన్‌షిప్ రిజర్వాయర్ ప్రాంతాలు
9. ఓ అండ్ ఎం డివిజన్-15 శేరిలింగంపల్లి: లింగంపల్లి నుంచి కొండాపూర్ వరకు ప్రాంతాలు, గోపాల్‌నగర్, మయూర్‌నగర్ రిజర్వాయర్ ప్రాంతాలు.
10. ఓ అండ్ ఎం డివిజన్-23 నిజాంపేట ప్రగతినగర్ ప్రాంతం, నిజాంపేట, బాచుపల్లి

# అన్ని ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ నర్సింగరావు

**శివ్వంపేట, మార్చి 6, ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సింగాయపల్లి నర్సింగరావు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద శివ్వంపేటలోని ఉన్నత పాఠశాల, చిన్నగొట్టి ముక్కలలోని ఉన్నత పాఠశాలల సుందరీకరణ అభివృద్ధి పనులకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో కలిసి మన ఊరు-మన బడి, ఉపాధి హామీ, సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాప నలు చేశారు. మందుగా మండల కేంద్రమైన శివ్వంపేటలో 1 కోటి 60 లక్షల 69 వేల ఖర్చుతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణం, పాఠశాలల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చిన్నగొట్టిముక్కులలో సుమారు 87 లక్షలతో నిర్మించి మిషన్ భగీరథ ట్యాంక్‌ను, డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. 1 కోటి 7 లక్షల 43 ఖర్చుతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మత్తులు, శౌచాల యాలు, ప్రహరీ గోడల నిర్మాణం, 2 కోట్ల 28 లక్షల ఖర్చుతో అంగన్వాడీ అదనపు నిర్మాణం, బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందిననాడే ఆర్థికంగా అభివృద్ధి సాధించినట్లని అన్నారు. కొన్ని గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అన్ని మౌలిక సదుపాయలు కల్పించి డిజిటల్ లెర్నింగ్ పద్ధతి ద్వారా బోధన జరిపి వాటి ఫలితాల ఆధారంగా మిగితా ప్రాంతాల్లో అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగరావు సహాయ సహకారాలు, అధికారుల సమన్వయం సహకారాలతో ఎటువంటి మచ్చ లేకుండా నర్సాపూర్ నియోకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు పరుస్తామన్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి 82 కోట్ల మంజూరయ్యాయని, వచ్చే ఏప్రిల్‌లో మరో 40 కోట్లు ముఖ్యమంత్రి ఇవ్వనున్నారని, రోడ్లకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని తరచూ అధికారులతో సమీక్షిస్తూ పనులు వేగవంతంగా నాణ్యతతో చేసేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సర్వీసెస్ అధికారులు, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, బాలమణి నరేందరర్, ఆర్డీవో సాయిరాం, డీఈవో రాధాకిషన్, డీపీఆర్‌వో శాంతకుమార్, మిషన్ భగీరథ అధికారి కమలాకర్, జిల్లా సంక్షేమాధికారి బ్రహ్మాజీ, ఎంపీటీసీ సభ్యులు దశరథ, ఐసీడీఎస్ సీడీపీవో హేమభార్గవి, స్థానిక నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌రావు, దర్శణ్‌రావు, నారాయణరావు, భిక్షపతిరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగరావు

# కెసిఆర్ సర్కారుపై ప్రజల్లో పెరుగుతోన్న వ్యతిరేకత

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కెసిఆర్ సర్కారుపై ప్రజల్లో వ్యతిరేక పెరుగుతుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తమ కష్టాలు తొలుగుతాయని ప్రజలు భావిస్తున్నారన్నారు. అందుకే కాంగ్రెస్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. ఈనెల 9న కరీంనగర్‌లో కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా చత్తీస్‌ఘడ్ సిఎం భూపేష్ భగేల్ హాజరు అవుతున్నారన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా కరీంనగర్‌లో సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెరుకు సుధాకర్‌కు ఫోన్ చేసి బెదిరించడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలు కోమటిరెడ్డికి తగదన్నారు. మేము ఈ అంశాన్ని ఏఐసిసి దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్‌లో హాత్ సే హాత్ జోడో బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. 2004లో కరీంనగర్‌లో జరిగిన బహిరంగ సభలోనే సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటు విషయంలో ప్రకటన చేశారన్నారు. కరీంనగర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర ఉందన్నారు. పొన్నం ప్రభాకర్ ఎంపిగా ఇక్కడి నుంచి కన్వీనర్‌గా పనిచేసి ఉద్యమంలో ఎంతో పనిచేశారన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర మూడు పార్లమెంటు నియోజకవర్గాలలో పూర్తయ్యాయన్నారు. కరీంనగర్ సభను విజయవంతం చేయాలన్నారు. కరీంనగర్ సభకు ఏఐసిసి నుంచి ముఖ్యనాయకులు వస్తుందన్నారని, ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మరో నేత హర్కర వేణుగోపాల్‌రావు పేర్కొన్నారు.

# చెరుకు సుధాకర్‌కు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి : జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు బిసి సామాజిక వర్గానికి చెందిన చెరుకుసుధాకర్‌పై భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర పదజాలంతోదూషించి, చంపుతామని బెదరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కోమటిరెడ్డి నుంచి ప్రాణభయం ఉన్నందున చెరుకు సుధాకర్‌కు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో చెరుకు సుధాకర్‌కు, వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది జరిగినా దానికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బాధ్యత వహించాలని శ్రీనివాస్‌గౌడ్ ఓప్రకటనలో తెలిపారు. అధికారదాహంతో, అగ్రకుల అహంకారంతో విచక్షణ కోల్పోయి వెంకట్‌రెడ్డి ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కోమటిరెడ్డి నేరుగా ఫోన్ చేసి ఒకరౌడీలా బెదిరించిన భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. బిసిలతోజెండాలతో మెయించుకుని ఓట్లు వేయించుకుని శాసనసభ్యుడిగా, ఎంపిగా అధికారాన్ని అనుభవించిస్తున్న వెంకట్‌రెడ్డి బిసిలమీదనే దాడులు చేస్తామని చెపంతామాని అననడం చూస్తే ఆయన బిసి వ్యతిరేకి అని అర్థమవుతుందన్నారు. వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అదేవిధంగా కాంగ్రేస్ పార్టీ సైతం వెంకట్‌రెడ్డివ్యాఖ్యలపై సమాధానం చెప్పాలన్నారు.

# నకిలీ పట్టాలతో ఉద్యోగాలు చేస్తున్న వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోండి

## టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్‌కు విశ్రాంత పోలీసు అధికారి వినతి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖలో కీలకంగా వున్న వ్యవసాయ అధికారుల్లో పలువురు నకిలీ పట్టాలతో ఉద్యోగం చేస్తున్నా వారిపై సంబంధిత శాఖ ఎలాంటి చర్యలు తీసుకోనందున, దీనిపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెంటనే జోక్యం చేసుకుని నకిలీలను ఉద్యోగాల నుంచి భర్తరఫ్ చేయాలని విశ్రాంత పోలీసు అధి కారి, హైకోర్టు న్యాయవాది ఎం. సర్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం సమర్పిం చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖలో 36 మంది వ్యవసాయ అధికారులు గోల్‌మాల్ పట్టాలతో ఉద్యోగాలు పొంది, ప్రభుత్వాన్ని మోసం చేశారని, దీనిపై విచారణ చేయాలని పలువురు నిరుద్యోగులు పలుమార్లు వ్యవసాయ శాఖను, పోలీసు శాఖను కోరినా ఇప్పటి వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు. ఆఖరు కు రాష్ట్ర విజిలెన్స్ విభాగం కూడా దీనిపై విచారణ జరిపి 36 మంది వ్యవసాయ అధికారులు నకిలీ పట్టాలతో ఉద్యోగాలు చేస్తున్న విషయాన్ని నిర్ధారించి, వారిపై చ ర్యలు తీసుకోవాలని సూచించిందని ఆయన వెల్లడించారు. అయినప్పటికీ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంలో మౌనంగా వుండడంతో పాటు నకిలీలను రక్షించడం వెనుక మతలబు ఏమిటనీ ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్షుణ్ణంగా విచారించి నకిలీ పట్టాలతో ఉద్యోగాలు చేస్తున్న వ్యవసాయ అధికారులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారి స్థానంలో అర్హులైన నిరుద్యోగులను వెంటనే భర్తీ చేయాలని సర్వేశర్ రెడ్డి కోరారు.



మహిళా భద్రతా విభాగంలో జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్ తదితరులు

## మహిళా భద్రతా విభాగంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా భద్రతా విభాగంలో సోమవారం నాడు ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. డిజిపి అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మహిళా భద్రతా విభాగం చీఫ్ శిఖా గోయల్, టిఎస్ఎస్‌పి చీఫ్ స్వాతి లక్రా, పోలీసు సంక్షేమం, క్రీడల విభాగం చీఫ్ అ భిలాష్ బిస్త్, మహిళా భద్రతా విభాగం డిఐజి సుమతి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళా భద్ర తా విభాగం మహిళల భద్రతలో దేశానికే తలమానికంగా వుం దని అన్నారు. మహిళల భద్రత కోసం సర్కారు చేబట్టిన అనేక కార్యక్రమాలు నేడు అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాయని ఆయన తెలిపారు. మహిళలకు ఏ సమస్య వచ్చినా నేడు పోలీసులు ముందుగా వుండి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. షి బృందాలు, భరోసా కేంద్రాలు ఇందుకు ఉదాహరణగా ఆయన వెల్లడించారు. ఈ క్రమంలోనే నేడు హైదరాబాద్ నగరం దేశంలోనే సురక్షిత నగ రంగా గుర్తింపు పొందిందని ఆయన అన్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా నిధుల మంజూరు

### వడ్డీలేని రుణాలు, అభయహస్తం నిధులు విడుదల చేస్తాం

### మహిళలకు భద్రత కల్పించేందుకు చర్యలు: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సంఘాలలోని 54 లక్షల మందికి 18 వేల కోట్లను ఆర్థిక స్వావలంబన కింద అందిస్తున్నామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలం, ఎల్ఎండి కాలనీలోని రామ్‌లీలా మైదానంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రభాతభేరి, స్త్రీ శక్తి పురస్కారాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కవిత, మంత్రులు సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదట ఎల్ఎండి కాలనీలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా రామ్ లీలా మైదానానికి చేరుకొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల పాటు నిరంతరాయంగా కరెంటు ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీంతో రాష్ట్రానికి కొత్తగా 20 వేల కంపెనీలు వచ్చాయని, కంపెనీల రాకతో తెలంగాణలో 30 లక్షల కొలువులు పెరిగాయన్నారు. ఆడబిడ్డను చదివిస్తే, ఏ తోడు లేకున్నా తాను చదువుకున్న చదువు ఆమెకు జీవితాంతం తోడుంటుందన్నారు. ఎంత కష్టమైనా సరే ఆడబిడ్డలను వీలైనంత వరకు తల్లిదండ్రులు చదివించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జాతీయ స్థాయిలో తీసుకెళ్లేందుకు టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా మారిందన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరంగా మారాయన్నారు. స్వంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పాలు, పెరుగు, నెయ్యిపై పన్ను వేస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. నిత్యావసర ధరలు బిజెపి పాలనలో ఆకాశానికంటుతున్నాయని విమర్శించారు. అనంతరం రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కవిత అన్నారు. మహిళలకంటూ ఒకరోజు కాదు మహిళ లేనిదే ఒకరోజు కూడా గడవదన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ గడ్డపై ఆడపిల్లగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సామాన్య గిరిజన కుటుంబంలో పుట్టిన తాను ఇప్పుడు మంత్రిగా ఉండటం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకాన్ని యావత్ దేశమే ఆసక్తిగా చూస్తోందన్నారు. గర్భిణీల కోసం 250 కోట్ల కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఇవ్వబోతున్నా మన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష కట్టి ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ లోక్‌సభలో, రాజ్యసభలో, శాసనసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న ఆందోళనకు మద్ధతు ఇవ్వాలన్నారు. ఈ తీర్మానానికి ప్రతి మహిళ మద్ధతు తెలపాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించబడితే లోక్‌సభలో 185 మంది మహిళా ఎంపిలు ఉంటారన్నారు. అనంతరం పలువురు మహిళా కళాకారులను, ఆశ, పారిశుధ్య కార్మికులను, గ్రామ సంఘాల సభ్యులను, గాయనీలను ఘనంగా ముఖ్య అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, సుడా ఛైర్మన్ జి.వి.రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, డిడబ్ల్యూవో సబిత, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సోమవారం కరీంనగర్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రభాతభేరి, స్త్రీ శక్తి పురస్కారాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## 31వేల జిహెచ్ఎంసి బర్త్, డెత్ సర్టిఫికెట్లు రద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 6:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జిహెచ్ఎంసీ)లో నకిలీ జనన(బర్త్),మరణ(డెత్) ధృవపత్రాలు కలకలం సృష్టించాయి. సరైన పత్రాలు లేకుండానే 31వేల జనన,మరణ ధృవపత్రాలను జిహెచ్ఎంసీ అధికారులు జారీ చేశారు. తెల్లకాగితాలు అప్‌లోడ్ చేసిన వారికి కూడా సర్టిఫికేట్లు ఇచ్చేశారు. పొరపాట్లను గుర్తించిన జిహెచ్ఎంసీ దిద్దుబాటు చర్యలను చేపట్టింది. ఎలాంటి నిబంధనలు పాటించకఉండా ఇష్టానుసారంగా సర్టిఫికేట్లను జారీ చేసిన మీ సేవ సెంటర్లపై లాస్ట్ ఇయర్ డిసెంబర్‌లో సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. పోలీసుల చర్యలతో జిహెచ్ఎంసీ అధికారులు హైదరాబాద్‌లోని మీ సేవ సెంటర్లో అధికారులు తనిఖీలు చేశారు. మెహదీపట్నం, చార్మినార్,బేగంపేట్,సికింద్రాబాద్ సర్కిల్‌లో జారీ చేసిన 31వేల జనన,మరణ ధృవపత్రాలను అధికారులు రద్దు చేశారు. మొత్తం 27,328 జనన,4126 మరణ ధృవపత్రాలను బ్లాక్ చేసినట్లు బల్దియా ప్రకటించింది. సరైన పత్రాలు అప్‌లోడ్ చేసి వారికి మళ్లీ ధృవపత్రాలను జారీ చేస్తామని జిహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్ స్పష్టం చేశారు. జనన,మరణ దరఖాస్తులను కూడా పునరుద్ధరిస్తామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరులు

## కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో దళిత గిరిజన విద్యార్థులను కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్ అండ్ కాలేజీ యాజమాన్యాలు మానసిక వేదనకు గురిచేసి వారి ఆత్మహత్యలకు కారణమవుతున్నాయని అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం బంజారాహిల్స్‌లోని జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గురుకులాల హాస్టళ్లు,కాలేజీలు సరిగ్గా లేకపోవడంతో కార్పొరేట్ విద్యాసంస్థలవైపు తల్లిదండ్రులు చూస్తున్నారన్నారు. ముఖ్యంగా హాస్టళ్లలో విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారని,టాయిలెట్స్ ఇతర మౌళిక సదుపాయాలు సరిగ్గా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. అదేవిధంగాగురుకలాల సెక్రటరీ రోనాల్‌నడ రోజ్ సెక్రటేరియట్‌లో ఉండకుండా గురుకులాల విద్యార్థులకు అందుబాటులో ఉండేవిధంగా సోషల్‌వెల్ఫేర్ కార్యాలయంలో ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అంతేకాకుండా అలాగే అన్ని కోర్టుల్లో దళితకుల అన్యాయం జరిగితే వారి పక్షాన నిలబడి పోరాడేందుకు అన్ని కోర్టుల్లో దళిత న్యాయమూర్తులకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మేక వెంకన్న, రాష్ట్ర అధ్యక్షులు జంగ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కరణం ప్రమోద్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, మన్య శ్రీధర్‌రావు, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, శనికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తైవాన్‌కు రండి

≫ అతిథ్యానికి ఆయన సిఎం కెసిఆర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో బస చేసిన సమయం అద్భుతంగా సాగిందని, సిఎం కెసిఆర్ అతిథ్యం తనను బాగా ఆకట్టుకుందని చైర్మన్ తన లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌పై తన లేఖలో ప్రశంసలు కురిపించారు. తన పుట్టిన రోజు సందర్భంగా కెసిఆర్ విషెస్ తెలిపారని, అలాగే స్వదస్తూరితో సిఎం కెసిఆర్ తనకు పర్సనల్‌గా గ్రీటింగ్ కార్డు ఇవ్వడం వ్యక్తిగతంగా అమితానందాన్ని కలిగించిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి దిశగా పురోగమించడానికి కెసిఆర్ చేస్తున్న కృషి,ఆయనకు ఉన్న విజన్, కనబరుస్తున్న దార్శనికత తనకు ఎంతో ప్రేరణ ఇచ్చిందని యంగ్ లియూ తన లేఖలో పేర్కొన్నారు. ఇండియాలో తనకు ఓ కొత్త ఫ్రెండ్ దొరికనట్లు లియూ తన లేఖలో చెప్పారు. భవిష్యత్తులోనూ కెసిఆర్‌తో కలిసి పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు. మార్చి 2వ తేదీన చర్చించినట్లే కొంగర కలాన్‌లో ఫాక్స్‌కాన్ పార్కును ఏర్పాటు చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని చైర్మన్ లియూ తన లేఖలో తెలిపారు. వీలైనంత త్వరగా మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు మీ టీమ్ సహకారాన్ని కోరన్నుట్లు చెప్పారు. ఈ సందర్భంగా వ్యక్తిగతంగా సిఎం కెసిఆర్‌ను తైవాన్‌కు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. తైపిలో అతిథ్య సత్కారాలను అందుకోవాలని తన లేఖలో సిఎం కెసిఆర్‌ను ఆయన కోరారు. యంగ్ లియూ రాసిన లేఖ తెలంగాణ రాష్ట్రంలో వారి సంస్థ పెట్టుబడులు పెట్టడంలోని నిబద్ధతను స్పష్టం చేసింది. తాము వీలైనంత త్వరలో కొంగర కలాన్‌లో తమ సంస్థ ఉత్పత్తిని ప్రారంభిస్తామన్న యంగ్ ల్యూ, అందుకు సిఎం కెసిఆర్ మద్దతు కోరారు. తద్వారా ప్రపంచ ప్రఖ్యాత ఫాక్స్‌కాన్ కంపెనీ తెలంగాణలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయలా?వద్దా? అనే సందిగ్ధంలో ఉందని వొక వర్గం చేస్తున్న పుకార్లకు తెరపడ్డట్లయిందని సిఎంఓ కార్యాలయం పేర్కొంది.

## సంతకాల్లేకుండా ప్రధానికి లేఖ రాయడమా?

- లిక్కర్ కేసులో బిడ్డను అరెస్టు చేస్తారనే భయంతోనే కెసిఆర్ కొత్త డ్రామా
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** సంతకాలు లేకుండా వివిధ పార్టీల నేతలు, ముఖ్యమంత్రుల సంతకాలతో ప్రధానమంత్రి నరేంద్రమోడికి లేఖ పంపినట్లుగా మీడియాకు విడుదల చేయడం హాస్యాస్పదం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. లిక్కలర్‌కేసులో తన బిడ్డ పాత్రపై ఇంత వరకు నోరు మెదపని కెసిఆర్ అదే కేసులో సిసోడియా అరెస్టును ఖండించడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. తన బిడ్డ అరెస్టు చేయడం ఖాయమని విషయం తెలియడంతో ఆమెను కాపాడుకునేందుకు ఈ కొత్త డ్రామాకు తెర దీస్తున్నాన్నారు. సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, కోశాధికారి శాంతికుమార్, ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.కుమార్, కార్యదర్శి ప్రశాష్‌రెడ్డి, అధికారప్రతినిధి పోరెడ్డి కిశోర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆదివారం ప్రధాని నరేంద్రమోడికి పంపినట్లుగా మీడియాకు పంపిన లేఖలో రాస్తూ మీడియాలో గ్రూపులో పెట్టారని, ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియాను అరెస్టు చేశాని గగ్గోలు పెట్టారన్నారు. ఆ లేఖలో సంబందిత నాయకుల సంతకాలు లేవన్నారు. వాళ్లకు అసలు ఈ లేఖలో సంగతి తెలుసో లేదో అన్నారు. కెసిఆర్‌కు ఇలాంటివి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. సిసోడియా నిజాయితీపరుడైతే ఆధారాల్లేకపోతే బెయిల్ ఇచ్చేది కదా అన్నారు. తరువాత కెసిఆర్ బిడ్డను అరెస్టు చేస్తారని తెలిసి తన బిడ్డను కాపాడుకునేందుకు కెసిఆర్ ఎంతకైనా తెగించేందుకు సిద్ధమయ్యారన్నారు. తొమ్మిది మంది నాయకుల పేర్లతో లేఖ రాస్తే మీ కుటుంబ అక్రమాల గురించి నేత పాదయాత్ర చేస్తుంటే లక్షలాది మంది ఫిర్యాదు చేశారన్నారు. కెసిఆర్, ఆయన కొడుకు జిల్లా పర్యటనకొస్తే బిజెపి నేతలందరికి రెండురోజుల ముందుగానే గృహ నిర్భందాలకు పరిమితం చేస్తున్నారన్నారు. కెసిఆర్ కావాలనే ప్రధానిని బదనాం చేయలనుకుంటున్నాడన్నారు. కెసిఆర్‌కు కోర్టుల మీద నమ్మకం లేదు, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నారు. తెలంగాణ సిఎస్‌ను దాదాపు 30 సార్లు కోర్టు ధిక్కారణ కేసుల్లో న్యాయస్థానం మందలించిందన్నారు. 10 ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని మహిళా గరవ్నర్‌ను బదనాం చేస్తున్నారు. కెసిఆర్ తన దగ్గర 10వేల ఫైళ్లు పెండింగ్‌లో ఉంచారని, 50వేల జిఓలులు వెబ్‌సైట్ పెట్టకుండా చీకట్లో పెట్టారని, దీనికిఎలాంటి సమధానం చెప్పారని ప్రశ్నించారు. లిక్కర్ కేసులో నీ బిడ్డ పాత్ర ఉందా? లేదా దమ్ముంటే కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు. నీ బిడ్డపై ఆరోపణలు వస్తే నోరు మెదపని కెసిఆర్, అదే కేసులో ఇతర పార్టీ నేత జైలుకు వెళితే ఖండిచడం విడ్డూరంగా ఉందని, సదరు నేతలను ఆఫ్ పార్టీయే కేబినెట్ నుంచి తొలగించిందని,మరి కెసిఆర్‌కు వచ్చిన నొప్పేందన్నారు.

## మెడికో ప్రీతి కేసును సిఎం నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రీతి కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారంటూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. సోమవారం డికె అరుణ మాట్లాడుతూ కెసిఆర్‌కు మహిళలకు అంటే గౌరవం లేదన్నారు. మంత్రుల కుటుంబ సభ్యులు క్రిమినల్ కేసుల్లో ఉన్నా వారిని కాపాడుకుంటూ వెనకేసుకు వస్తున్న తీరు చూస్తుంటే బిఆర్ఎస్ మాకు అండగా ఉంటుందన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారన్నారు. తన గొప్పతనాన్ని చాటుకునేందుకు దిశ కేసులో ఎన్‌కౌంటర్ చేశారన్నారు. కేఎంసి ఆసుపత్రిలో సిసి కెమెరాలు పనిచేయడం లేదు అంటే నేరాన్ని తప్పించుకునేందుకు ఎలాంటి పకడ్బందీగా ప్లాన్ చేసారో అర్థమవుతుందన్నారు. మొదటి కేబినెట్‌లో మహిళలు లేరని, రెండో కేబినెట్‌లో రాష్ట్రంలో చర్చ జరుగుతుందని ఇద్దరికి చోటు ఇచ్చారన్నారు. ఆడపిల్లలను చదువుకునేందుకు హాస్టల్‌కు పంపాలంటే తల్లిదండ్రులు భయడపతున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా నేరాలే జరుగుతున్నాయన్నారు. మరోసారి అధికారంలోకి రావాలని ఆలోచన తప్పితే మహిళలపై జరుగుతున్న దారుణాలపై ఆలోచన చేయడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఒత్తిడి గురై విద్యార్థులు ఆత్మహత్యలు జరుగుతున్న యజామాన్యాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దీనిపై ఏ రోజైనా దృష్టిసారించిందా అంటూ ప్రశ్నించారు. ప్రీతి హత్య కేసు విషయంలో సిఎం కెసిఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారన్నారు. విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని రంగంలోని దిగి ప్రభుత్వం ఈకేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆపడానికి ముఖ్యమంత్రి ఎలాంటి చర్యలు తీసుకుంటారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి ఘటనపై పూర్తిస్థాయిలో నిజానిజాలు బయటకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## మౌనిక రాజకీయాల్లోకి రావాలనుకుంటే మద్దతిస్తా!

### 12 యేళ్లుగా తనకు పరిచయం

### త్వరలోనే 'వాట్ ద ఫిష్' చిత్రం షూటింగ్

### తిరుమలలో నూతన దంపతులు మనోజ్, మౌనిక

**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** మౌనిక రాజకీయాల్లోకి రావాలనుకుంటే తన సహకారం, ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని సినీ నటుడు మంచు మనోజ్ వెల్లడించారు. ఇద్దరి అభిప్రాయాలు ఒక్కటేనన్నారు. 12ఏళ్ళుగా మౌనికతో తనకు పరి చయం ఉందని, నాలుగేళ్లుగా ఇద్దరం చాలా బాధలు పడ్డామని, ఎన్నో వ్యతిరేకతలు ఎదుర్కొ న్నామని అన్నారు. తాము గట్టిగా నిలబడి నాలు గేళ్ళుగా అందరి దీవెనల కోసం ఎదురుచూశా మని, శివుడి ఆశీస్సులతో ఇద్దరం ఒక్కటయ్యామని తెలి పారు. కలిసి వచ్చే కాలం వస్తే నడిచివచ్చే కొడుకు వస్తాడంటారు అనేది శివుడి ఆజ్ఞతోనే జరిగిందని మనోజ్ ఉద్వేగంతో తెలిపారు. జీవితంలో ఏది ఓడిపోయినా ప్రేమ ఓడిపోకూడదని, తమ ప్రేమ గెలిచిందని అన్నారు.తన తల్లిదండ్రుల ఆశీస్సులు, తన అక్క సపోర్టు,ఆశీర్వాదం, పైనుంచి మౌనిక తల్లిదండ్రుల ఆశీస్సులు ఉన్నంతవరకు తమకు ఏమీ కాదని చెప్పారు. త్వరలోనే తన చిత్రం 'వాట్ ద ఫిష్' షూటింగ్ ప్రారంభమవుతుందని మనోజ్ అభిమానులకు శుభవార్త తెలిపారు. ఎక్కడైతే ఆగిపోయిందో అక్కడ నుంచే మొదలు పెడుతున్నానని, తనకు ప్రజలకు సేవ చేయాలని ఉందని, అయితే రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు.
ఇటీవల మంచుమనోజ్, భూమా మౌనికరెడ్డి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. సోమవారం ఉదయం మనోజ్ నూతన దంపతులు, మంచు లక్ష్మి దంపతులు తిరుమలకు చేరుకున్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కార్పొరేట్ కాలేజీలపై కొరడా

≫ చేయనున్నారు. ఈ కమిటీ వచ్చే ఏడాది 2023-24లో కార్పొరేట్ కాలేజీల ప్రచారం నియంత్రణకు చర్యలు తీసుకోనున్నారు. అలాగే 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్ బోర్డు అడ్మిషన్ల నోటిఫికేషన్‌ను ఇచ్చిన తరువాతనే అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుందని ప్రభుత్వం నుంచి అధికారులు కార్పొరేట్ కాలేజీలకు స్పష్టం చేశారు.
అలా కాదనే ఏ ఒక్క కాలేజీ అయినా నిబంధనలను అతిక్రమించి ముందుగానే అడ్మిషన్లను చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాలేజీల సమయాన్ని కూడా ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకే కొనసాగించేలా చూడాలన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రతి కాలేజీలోనూ విద్యార్థులకు ప్రెషర్స్ కార్యక్రమాన్ని.. ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఇకపై వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు అన్ని జూనియర్ కాలేజీల్లోని టీచర్స్‌తోపాటు సిబ్బందికి బయోమెట్రిక్‌ను అమలు చేయాలని కూడా అధికారులు కాలేజీ యాజమాన్యాలకు సూచించారు.

## సచివాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

### మహిళా సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, దీనిలో భాగంగా అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. మహిళలు సమైక్యంగా, సమన్వయంతో ఉంటేనే తమ హక్కుల సాధారణకు మార్గం ఏర్పడుతుందన్నారు. సోమ వారం బిఆర్‌కెఆర్ భవనంలో సచివాలయ మహిళా అధికారులు, సిబ్బంది నిర్వహించిన అంతర్జాతీమ మహిళా దినోత్సవాలకు సిఎస్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సాహించడానికి, వారికి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక అతిథులుగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని, ఆర్థిక శాఖ కార్యదర్శి టికె శ్రీదేవి,ప్రశాంతి, సచివాలయ మహిళా ఉద్యోగ సంఘం నాయకురాలు చిట్టిరాణి, ఎం మంగమ్మ, ఉమానాగ లక్ష్మి, షైక్ మాలిక, కరుణారెడ్డి, చంద్రకళ, సింధూరి, శైలజ, విజయ నళిని, విజయలక్ష్మి, చందన, అలేఖ్య,స్ఫూర్తిలతో పాటు మహిళా అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## 6.22 కోట్ల మీటర్ల బతుకమ్మ చీరలకు ఆర్డర్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని చేనేత జౌళి శాఖ 6.22 కోట్ల మీటర్ల బతుకమ్మ చీరలకు రాష్ట్రంలోని నేత కార్మికులకు ఆర్డర్ ఇచ్చింది. ఈ మేరకు చీరల రంగులు, డిజైన్లను తెలంగాణ పవర్ లూమ్ టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఖరారు చేసింది. దీనికి సంబంధించి 21 రంగుల్లో 25 డిజైన్లలో బతుకమ్మ చీరలను ఆర్డర్ చేసింది. రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు బతుకమ్మ చీరను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. మాక్స్ సంఘాలు, ఎస్ఎస్ఐ యూనిట్లలోని మరమగ్గాల సంఖ్య ఆధారంగా వస్త్రోత్పత్తిదారులకు బతుమ్మ చీరలను ఆర్డరు ఇచ్చింది.

## రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.13 వేల కోట్ల రాబడి

### ఈ నెలలో మరో రూ.2,500 కోట్ల అంచనా

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 15,600 కోట్ల రూపాయల మేర రాబడి వస్తుందని అంచనా వేయగా, ఫిబ్రవరి నెలాఖరుకు 11 నెలల కాలానికి ఖజానాకు 12,987.26 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. ఈ లెక్కన నెలకు సగటున దాదాపు 1,200 కోట్ల రూపాయల మేర రెవెన్యూ వస్తోంది. ఇందులో వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 940.40 కోట్ల రూపాయలు, మరో 250 కోట్ల రూపాయల వరకూ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చింది. భూముల, స్థలాల క్రమబద్ధీకరణ నేపథ్యంలో ఈ నెలలో మరో 2,000 రూపాయలు దాటే అవకాశం ఉందని అంచనా. కాగా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడంతో చదరపు అడుగు మార్కెట్ విలువతో పాటు, వెంచర్ల నుండి కొనుగోలు చేసే ఖాళీ స్థలాల విలువను ప్రభుత్వం పెంచింది. మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేల కోట్ల రూపాయల విలువైన 220 స్థిరాస్థికి చెందిన పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు ఈ నెలలో మోక్షం కలగనుంది. ఈ నేపథ్యంలో వార్షిక లక్ష్యాన్ని చేరుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందని రెవెన్యూ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## గోదావరి, కావేరి లింక్‌కు ఓకే!

≫ మిగులు జలాలు లేవని కేంద్ర జల సంఘం ఇప్పటికే తేల్చిందని,కానీ వరదల సమయంలో వేల టిఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇక ఎక్కువ భూమి పోతున్నందున గోదావరి-కావేరీ అనుసంధాన ప్రక్రియలో తరలించే నీటిలో సగం తెలంగాణకు ఇవ్వాలని కోరారని తెలిపారు. ఈ విజ్ఞప్తిని పరిశీలిస్తామని చెప్పారు. పోలవరం కాల్వలను ఉపయోగించుకోవాలని ఏపీ ప్రతిపాదించిందని తెలిపారు. ఎన్‌డబ్ల్యూడిఏ సంస్థ చైర్మన్ భోపాల్ సింగ్ మాట్లాడుతూ... నదుల అనుసంధానంపై మంచి చర్చ జరిగిందని తెలిపారు. ఆయా రాష్ట్రాలు తమ అభిప్రాయాలు తెలిపాయని, ఏకాభిప్రాయంపై కసరత్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడుతూ... చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయని తెలిపారు. రాష్ట్రాల అభ్యంతరాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ఆనకట్ట నిర్మించే ప్రాంతాన్ని ఖరారు చేస్తామన్నారు. అందరి అవసరాల కోసం సమ్మక్క ఆనకట్టను వినియోగించుకుంటే బాగుండేదని పేర్కొన్నారు.

# శర్వానంద్ 35 మూవీ అనౌన్స్‌మెంట్



శర్వానంద్.. తనగత చిత్రం ఒకే ఒక జీవితం మూవీతో అందరికీ ఎమోషనల్ ట్రీట్ ఇచ్చారు.. ముందుగా అదనపు కేలరీలను కోల్పోవటానికి షార్ప్ ఫిజిక్ ని బిల్డ్ చేసుకోవటానికి కొంత విరామం తీసుకున్నారు. రెగ్యులర్ స్టఫ్ చేయకూడదని కూడ నిర్ణయించుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేసిన శర్వానంద్ 35వ చిత్రం ఒక యూనిక్ పాయింట్‌తో ఫ్యూచరిస్టిక్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.. టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శ్రీరామ్ ఆదిత్య స్టైలిష్ బెస్ట్ లుక్‌లో శర్వానంద్‌ను ప్రజెంట్ చేయనున్నారు. న్యూస్ పేపర్ యాడ లా రూపొందించబడిన పోస్టర్‌లో శర్వా ఫంకీ, స్లీక్ ఎలిగెంట్‌గా కన్పిస్తున్నారు.. ఇది చాలా ఇంట్రెస్టింగ్ కాంబినేషన్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వప్రసాద్ , శర్వా 35ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ప్రస్తుతం చిత్రీకరణ సాగుతోంది.. మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు.

# 'కస్టడీ' డబ్బింగ్ ప్రారంభం

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లోరూపొందుతున్న తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం యూనిట్‌పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది..



తాజాగా కస్టడీ డబ్బింగ్ పనులు స్టార్ట్ అయ్యాయి.. ఈసందర్భంగా నాగచైతన్య స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న ఫోటోను షేర్ చేశారు. నాగ చైతన్య డబ్బింగ్ మొదలుపెట్టారు. త్వరలోనే ఎక్స ియిటింగ్ టీజర్ అప్‌డేట్..అంటూ మేకర్స్ రప్రకటించారు. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిసోత ంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. అరవింద్‌స్వామి ఇందులో విలన్‌గా కన్పించనున్నారు.. ప్రియమణి పవర్‌ఫుల్ లుక్‌లో కన్పించనున్నారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఈఏడాది మే 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.

# 'రావణాసుర' స్టైలిష్ టీజర్



మంచి క్రైమ్ థ్రిల్లర్‌ను చూడటం కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు ప్రేక్షకులు.. థ్రిల్లర్స్ మెదడుకు కూడ పదుపు పెడతాయి.. మాస్ మహా రాజా రవితేజ రావణాసుర మొదటి పూర్తి క్రైమ్ థ్రిల్లర్‌ని ప్రయత్నించారు.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. టైటిల్‌తోనే క్యూరి యాసిటీని సృష్టించి హీరోలు లేరనే ట్యాగ్‌లైన్‌తో రవితేజ మంచివాడా, చెడ్డ వాడా? అనే ఆసక్తిని మరింత పెంచింది.. మేకర్స్ తాజాగా టీజర్‌తో ముందుకు వచ్చారు. టీజర్ రవితేజను మల్టీపేడెడ్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసింది.. ఒక నేరస్తుడు ఒక అమ్మాయిని వెంబడించ‌డంతో టీజర్ ప్రారంభమవుతుంది... తర్వాత ఫ్రేమ్‌లో ఒక అమ్మాయి శరీరం మొత్తం రక్తంతో విగతజీవిగా పడి ఉన్నట్టు చూపిస్తుంది... ప్రతి క్రిమినల్ వాడు చేసిన క్రైమ్ మీద వాడి సంతకం వదిలేసి వెళ్లిపోతాడు.. ఆ సంతకం కోసం వెతకండి.. అంటూ హత్య కేసును ఛేదించే అధికారిఆ పాత్రలో జయరామ్ చెప్పిన డైలాగ్ మరింత క్యూరియాసిటీని పెంచింది. రరవితేజ పాత్రలో చాలా షేడ్స్ ఉన్నాయి.. తన ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్‌తో అలరించారు. రవితేజ ఎనర్జీకి మారుపేరు.. రావాణాసురుడిగా నెక్స్ట్ లెవల్ పెర్ఫామెన్స్ ఇచ్చారు.. తెరపై రవితేజను అలా చూడటం కనువిందుగా ఉంది.. టీజర్‌లో సుశాంత్ లిమిటెడ్ స్క్రీన్ టైం పొందినప్పటికీ ఇంపాక్ట్ చూశాడు.. జయరామ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఆకట్టుకున్నారు. రవితేజ సరికొత్త గెటప్‌లోకన్పించారు. అభిషేక్ పిక్చర్ ్స, ఆర్టీ టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మించారు. నిర్మాణ ప్రమాణాలు ఫస్ట్‌క్లాస్‌గా ఉన్నాయి.. ఏప్రిల్ 7న థియేట్రికల్ విడుదలకు ముందు రాబోయే రోజుల్లో మరిన్ని ప్రమోషన్ మెటీరియల్‌ను అందించబోతున్నట్టు తెలిపారు.

# చిల్లర ప్రయత్నాలు మానుకోండి: 'బలగం' వివాదంపై వేణు



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రూపందిన చిత్రం 'బలగం'.. ప్రియదర్శి , కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్ రెడ్డి, జయరామ్, మురళీధర్ తదితరులు నటించారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ఎల్డండి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత నిర్మించారు. ఈచిత్రం మార్చి3న థియేటర్లలో విడుదలైంది.. హిట్ టాక్ అందుకుంది.. కాగా ఈసినిమా కథ నాదంటూ పాత్రికేయుడు గడ్డం సతీష్‌అనే వ్యక్తి మీడియా ఎదుట ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై చిత్ర దర్శకుడు వేణు మాట్లాడారు.. తెలంగాణలో పెళ్లైనా, చావైనా పండుగే అన్నారు. చేదు నోరు అనే కాన్సెప్ట్ తెలంగాణలో ఉంటుందని, ఎందుకంటే బాధల్లో ఉన్నవాళ్లకు ఇంత మందుతాపించి వారి బాధను పంచుకుంటామనేది కాన్సెప్ట్ అన్నారు ఇది తెలంగాణ సంస్కృతిలో భాగం అన్నారు. తెలంగాణలో బుడగ జంగమలు అనేవాళ్లు మన పెద్దలు చనిపోయినపుడు పాట పాడుతుంటారని, చనిపోయిన వ్యక్తితోఉన్నఅనుబంధాన్ని జంగమలు చెప్పించి పాట పాడించుకున్నారన్నారు. ఇదొక గొప్పగా అన్పించే విషయం అన్నారు.దీన్ని నేనుచెప్పాలను కున్నానని అన్నారు . ఇపుడొవరో సతీష్‌గారని వచ్చారు. ఇపుడు బలగం కథ తనదని అంటున్నారని అన్నారు. ఆయనెవరో తెలియదని, ఇది తెలంగాణ సాంప్రదాయమన్నారు. ఇది చరిత్ర మనకు ఇచ్చిందన్నారు. ఎవరి సొత్తూ కాదన్నారు.నా సినిమా కథను, సతీష్‌గారి రాసిన కథను చదివి మాట్లాడండి అని అన్నారు. ఈసినిమాను రాసింది, డైరెక్టర్‌ను నేనే అని చెబుతూ ఏదైనా ఉంటే నాతో మాట్లాడాలి కానీ, పెద్ద నిర్మాతను అబాసు పాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి చరిత్రను మనకు ఇచ్చిన అంశంపై ఎవరైనా సినిమాలు చేయవచ్చని, కానీ చిల్లర బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఈవ్యవహారంపై తానే చట్టపరంగా వెళ్దామని నిర్ణయించుకున్నానని, దిల్‌రాజుగారిని మధ్యలోతీసుకొస్తే ఊరుకోనని అన్నారు.





న్యూ ఈవెంట్ లుక్ మహేష్‌బాబు, నమ్రత శిరోద్కర్

# సిఎస్‌ఐ సనాతన్ .. అద్భుతమైన థ్రిల్లర్ :

మాచాగంటి ప్రొడక్షన్ బ్యానర్‌లోమొదటి ప్రాజెక్టుగా వస్తున్న చిత్రం సిఎస్ఐ సనాతన్. ఇది ఓ థ్రిల్లర్ మూవీ అని మేకర్స్ తెలిపారు.. ప్రస్తుతం థ్రిల్లర్ సినిమాల ట్రెండ్ బాగా నడుస్తోందన్నారు.. ఈచిత్రంలో ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ వాల్లు ఎలా నేర నిర్ధారణ చేస్తారు. వారి ఇన్వేస్టిగేషన్ ఎంత క్షుణ్ణంగా ఉంటుందనే పాయింట్‌ను దర్శకుడు శివశంకర్ దేవ్ చెప్పినపుడు నాకు చాలా బాగా నచ్చిందని నిర్మాత అజయ్ శ్రీనివాస్ అన్నారు.. ఇలాంటి సినిమాకు ఆది సాయికుమార్ లాంటినటుడైతే బాగుంటుందని భావించి ఆయన కోసం చాలా కాలం వెయిట్ చేయటం జరిగిందన్నారు.. ఆది సాయి కుమార్‌కు ఈ మూవీ చాలా పెద్ద విజయం ఇస్తుందని కచ్చితంగా చెప్పగలను అని అన్నారు. ప్రతిపాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. సంగీత దర్శకుడుగా అనీష్‌సోలోమాన్‌ను తీసుకోవటం జరిగిందన్నారు.. కేవలం ఇన్వెస్టిగేషన్ మాత్రమే కాదని ప్రస్తుతం ఇండియాలో చాలామందిని సర్‌ప్రైజ్ చేసిన ఓ పెద్ద స్కామ్‌కు సంబంధించిన ఇష్యూ కూడ ఉంటుందనానరు.. ఈచిత్రాన్ని మార్చి 10న విడుదల చేస్తున్నామని తెలిపారు.. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు.. ఈ మూవీ తర్వాత దీనికి సీక్వెల్‌ను కూడ ప్లాన్ చేస్తున్నామని అన్నారు.



# 'ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడు'

యు.మేఘనాద్, ఎం. లోకేష్‌కుమార్ సమర్పణలో ఎల్‌ఒఎల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఇంద్ర, కోమల్ నాయర్,దీపు, స్వాతి శర్మ, ఇమ్రాన్, సీతల్ బట్ నటీనటులుగా లక్ష్మణ్ జెల్ల దర్శకత్వంలో చంద్రాస్ చంద్ర, డాక్టర్ విజయ రమేష్‌రెడ్డి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ట్రెండ్‌మారినా ఫ్రెండ్ మారడు... మోషన్ లోగోను లాంచ్ చేశారు. ఎపి అడిషినల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి , తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్, డైరెక్టర్ రాజుయాదవ్, సీనియర్ నటి జయలక్ష్మి తదితరులు ముఖ్య



అతిథులుగా పాల్గొన్నారు. అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ, సినిమా చూస్తూ పెరిగానని, నాకు ఎఫ్‌డిసి చైర్మన్ పదవిరావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసినిమా ప్రేక్షకలకు మంచి మెసేజ్ ఇస్తుందన్నారు. చంద్ర చేస్తున్న ఈ మూవీ హిట్‌అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమలో నిర్మాత చంద్రశేఖర్, మరో నిర్మాత డాక్టర్ రమేష్‌రెడ్డి, చిత్ర దర్శకుడు లక్ష్మణ్ జెల్ల, హీరో ఇంద్ర, హీరో ఇమ్రాన్, హీరోయిన్ కోమల్ నాయర్ మాట్లాడారు.

# 'పరారీ' మూవీ పోస్టర్

శ్రీ శంకర్‌ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం పరారీ.. ఈచిత్రం పోస్టర్, సెకండ్ టీజర్‌ను ఘనంగా విడుదల చేశారు.. పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి ఆవిష్కరించారు. టీజర్‌ను ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు దామోదర ప్రసాద్ ఆవిష్కరించారు. శ్రీ శంకర ఆర్ట్స్ పతాకంపై గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిథి జంటగా సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది.. ఈసందర్భంగా ఫిలిం ఛాంబర్‌లోజరిగిన కార్యక్రమలో నిర్మాత మాట్లాడారు.. ఒక లక్ష్యంతో ఈసినిమాను



తీయటం జరిగిందన్నారు. చక్రి తమ్ముడు మహిత్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈ సినిమాలో సుమన్ మంచి క్యారెక్టర్ చేశారన్నారు. ఆలీ, షియాజీ షిండే, మకరంద్‌దేశ్‌ముఖ్ కీలకపాత్రల్లో నటిం చారని, మంచి కథ, కథనాలతో తెరకెక్కిన ఈచిత్రం అందరినీ మెప్పిస్తుందని అన్నారు. సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్, ప్రముఖ దర్శకుడు జెజె ప్రకాష్, నిర్మాత ఓలి, డిస్ట్రిబ్యూటర్ శక్తి రమేష్ మాట్లాడారు.

# యంగ్‌టైగర్ ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కన్ఫర్మ్

ఆర్ఆర్ఆర్ వంటి పాన్‌ఇండియా సినిమాతో సెన్సే షనల్ బ్లాక్‌బస్టర్ సాధించిన ఎన్టీఆర్ ఇపుడు ఆస్కార్ వేడుకలోల పాల్గొనటానికి అమెరికా వెళ్లారు. ఈయన నెక్ట్స్ మూవీ ఎన్టీఆర్30పై భారీ అంచనాలున్నాయి. ఎన్టీఆర్‌హీరోగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే.. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్సస, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొసరాజు హరికృష్ణ, సుధాకర్‌మిక్కిలినేని ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. దీనికి సంబంధించి మేకర్స్ మరో అప్‌డేట్ ఇచ్చారు. ఎన్టీఆర్ సరసన బాలీవుడ్‌బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సోమవారం జాన్వీకపూర్‌పుట్టినరోజు సందర్భంగా.. మేకర్స్ ఈవిషయాన్ని వెల్లడించారు.. ఈమేరకు పోస్టర్‌ను విడుదలచేశారు.. మార్చి నెలలోనే సినిమాను లాంఛనంగా ప్రారంభించి, షూటింగ్‌నుకూడ స్టార్ట్ చేయనునానరు. అభిమానులు, ప్రేక్షకులు మెచ్చేలాఅన్ని హంగులతో సినిమానురూపొందించి వచ్చే ఏడాది ఏప్రిల్5న విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు.. అనిరుధ్ ఈచిత్రానికి సంగీతద అందిస్తున్నారు.

# విశ్వక్‌సేన్ 'దాస్ కా ధమ్కీ'

డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియామూవీ దాస్ కా ధమ్కీ. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. విశ్వక్ ఈచిత్రానికి కథనాయకుడు, దర్శకుడు,నిర్మాత కూడ.. ఈచిత్రంలో ఆయనకు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. ఇప్పటి వరకు ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ట్రైలర్ జాతీయస్థాయిలో ట్రెండ్ అయ్యింది. తాజాగా ఈచిత్రం నుంచి ఓ



డాలరు పిలగా.. పాటను విడుదల చేశారు.. లియోన్ జేమ్స్ మంచి సంగీతంఅందించారు.. మంగ్లీ తన వాయిస్‌తోప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు.. విశ్వక్ లుక్స్ స్టన్నింగ్‌గా ఉన్నాయి.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్స్ సినిమాస్ బ్యానర్లపై కరాటేరాజునిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషలోల విడుదల కానున్న ఈచిత్రంలో రావురమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ నటిస్తున్నారు.

# 'పులి' విజువల్ వండర్...

సిజు విల్సన్ ప్రధానపాత్రలో కాయాదు లోహర్ హీరోయిన్‌గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియడ్ డ్రామా సోధోన్‌పథం నూతట్టందు.. వినయన్ దర్శకత ్వం వహించారు. ఈచిత్రం అక్కడ బ్లాక్‌బస్టర్ హిట్‌అ ందుకుంది.. ఆల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యారన్‌పై ప్రముఖ నిర్మాత సిహెచ్ సుధాకర్‌బాబు ఈచిత్రాన్ని పులి పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.. ఎస్‌కె రామచంద్రనాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి



స్పందన వచ్చింది.. మార్చి 10న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదరప్రసాద్ పులి ట్రైలర్‌ను విడుదల చేశారు. అభినవ్ సర్దార్, సురేష్ కొండేటి తదితరులుపాల్గొన్నారు. నిర్మాత సుధాకర్‌బాబు మాట్లాడుతూ, ఈసినిమాను కొనటానికి చాలా కష్టపడ్డానని అన్నారు. ఈసినిమా చూసి ప్రసాద్ నాయక్ తండ్రిగారిపేరుతో సహనిర్మాతగా చేరారని అన్నారు.. పులి కొత్త అనుభూతి నిచ్చే చిత్రమన్నారు. కార్యక్రమంలో కెఎల్ దామోదరప్రసాద్, సురేష్ కొండేటి, అభినవ్ సర్దార్, ఎస్‌కె రామచంద్రనాయక్, ప్రసాద్ నాయక్ మాట్లాడారు.

# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి.. ఫీల్‌గుడ్‌రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , దాసరి ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నాయి.. టీజీ విశ్వప్రాసద్ ,పద్మజ దాసరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



ఈ చిత్రానికి వివేక్ కూచి భొట్ల సహనిర్మాత.. మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటి స్తోంది.. మార్చి 17న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఈచిత్రం నుంచి రెండో పాట టైటిల్ సాంగ్ ఆకట్టుకుం టోంది.. నాయికా నాయకుల మధ్య పరిచయం ఎలా ఏర్పడింది.. వారి ప్రయాణం ఎలా సాంగింది.. అనే విషయాలను తెలుపుతూ సాగే పాట ఇది.. వీరిద్దరి కెమిస్ట్రీ చాలా బాగా కుదరింది.. కార్యక్రమంలో గీత రచయిత భాస్కర భట్ల మాట్లాడుతూ, నాయిక, నాయకులమధ్య పరిచయగీతంగా రాయటం జరిగిందన్నారు. వారిద్దరూ అసలు ఎవరు? ఒకరికొకరు పరిచయం ఎలా ? దాని పరిణామ క్రమం ఏంటి అనేది తెలిపేలా సాగుతుందనానరు. ఈ పాట రాయటం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ఓ మహిళా నీకు వందనం

ఆమె తల్లిగా లాలిస్తుంది, చెల్లిగా తోడుంటుంది. భార్యగా బాగోగులు చూస్తుంది. కుటుంబ భారాన్ని మోస్తు సర్వం త్యాగం చేస్తుంది. ఇలా స్త్రీ మూర్తి తల్లిగా, భార్యగా సోదరిగా, కూతురిగా అత్తగా, అమ్మగా ఎన్నో బంధాలు, అనుబంధాలు పెనవేసు కున్నాయి. అందుకే స్త్రీలేకపోతే జననం లేదు. స్త్రీలేక పోతే గమననం లేదు. స్త్రీలేకపోతే సృష్టిలో జీవం లేదు.

స్త్రీలేకపోతే అసలు సృష్టిలేదు.

మన భారతదేశం సంస్కృతిలో మహిళలకి అపారమైన గౌరవాన్నిస్తు ఉన్నతస్థానాన్ని కల్పించారు. స్త్రీ అంటే మనయింట్లో పెరిగే తులసి మొక్కతో సమానం. స్త్రీ అంటే కల్మషంలేని ప్రేమకు చిరునామ. ఆడపిల్లలు వున్న ప్రతి ఇంట్లో దేవతలు కొలువై వుంటారు అంటారు. మన పెద్దలు లక్షల ఆస్తికన్నా, ఆమెలోని చేయగా.. అంటూ మహిళను తల్లులపై ప్రసంశలవర్షం కురిపించారు. ఈ ప్రసంశల వర్షంలో తడిసి ముద్దయిన మహిళలు విద్యావైద్య వ్యాపారం, బ్యాంకింగ్, క్రీడలు, రాజకీయాలు, అంతరిక్షం, టెక్నాలజి వంటి అనేక రంగాల్లో మహిళలు ఎంతో గొప్పగా రాణిస్తూ మహిళాసాధికార సాధన దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. మానవవనరుల సంపూర్ణ వినియోగంలో కూడ వీరిపాత్ర ఆమోఘం. రంగం ఏదైనా పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తు భారతదేశకీర్తి కిరీటాల్ని విను వీధుల్లో ఎగురవేస్తున్నారు. ఇలా ఎందరో ఇంకెందరో వీరందర్నీ చూస్తుంటే గర్వంగా వుంటుంది. ఓ అతివ సాధించే విజయాలకు హద్దులు లేవనిపిస్తుంది. ఈ మగువల విజయపరంపరలు చూశాక నిజంగా హాట్సేప్ చెప్పాల్సిందే. ఇలాంటి ధీరవనితలను చూసి



గర్వపడంతోపాటు పల్లెటూర్లలో ఎక్కడో మారుమూల దాగివున్న స్త్రీ మూర్తును వెలికితీసి వారి ప్రతిభకు చక్కని ప్రోత్సాహాన్నిచ్చి గుర్తింపునిస్తే మనం నిజమైన సాధికారత సాధించినట్లే. ఇలా ఎందరో ఇంకెందరో వీరందర్నీ చూస్తుంటే గర్వంగా ఉంటుంది. ఓ అతివ సాధించే విజయలకు హద్దులు లేవనిపిస్తుంది. ఈ మగువల విజయపరపరలు చూశాక నిజంగా హాట్సేప్ చెప్పాల్సిందే. ఇలాంటి ధీరవనితలను చూసి గర్వపడడంతోపాటు పల్లెటూర్లలో ఎక్కడో మారుమూల దాగి ఉన్న స్త్రీమూర్తులను వెలికితీసి వారి ప్రతిభకు చక్కని ప్రోత్సాహాన్నిచ్చి గుర్తుంపునిస్తే మన నిజమైన సాధికారత సాధించినట్లే. ఎందరో వీరుల త్యాగ

వ్యక్తిత్వం గొప్పది అంతకు మించి మహిళల జీవితం గొప్పది. ఈ సృష్టిలో భగవంతుని తర్వాత అంతటి స్థానం స్త్రీమూర్తికి లభించింది. అటువంటి స్త్రీమూర్తి యొక్క గొప్పతనాన్ని, గురించి తెలియజేసే పండుగే ఈ మహిళాదినోత్సవం మొదటగా మహిళాదినోత్సవాన్ని, వేరు వేరు తేదిల్లో జరుపుకొనేవారు. చికాగోలో 1908మే 3న, న్యూయార్క్‌లో ఫిబ్రవరి 28న, 1909 ఇంకా 1910 ఫిబ్రవరి 27న జరుపుకొనేవారు. ఆ తర్వాత 1910 ఆగస్టులో అంతర్జాతీయ మహిళా సమావేశం కోపెనహాగెన్‌లో జరిగింది. అమెరికా సామ్యవాదులచే ఉత్తేజితులైన జర్మన్ సామ్యవాది లూయిస్‌జార్ వార్షిక అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరపాలని తీర్మానించగా సహ జర్మన్ సామ్యవాది జర్కిన్ దీనిని బలపరిచారు. ఆ తర్వాత 1911లో అన్ని దేశాలలో 10 లక్షల మందిని పైగా మహిళలు మహిళాదినోత్సవాన్ని ఆచరించారు. 1911లో రష్యా మహిళలు వారి మొట్టమొదటి మహిళాదినోత్సవాన్ని, ఫిబ్రవరి చివరి ఆదివారంలో జరుపుకున్నారు. 1914లో జర్మని జరుపుకున్న మహిళలదినోత్సవాన్ని, మహిళా ఓటు హక్కు కోసం అంకితమిచ్చారు. అన్ని దేశాల ప్రతిపాదనలను పరిశీలించి ఐక్యరాజ్యసమితి 1911 మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. అప్పటినుంచి అన్ని దేశాలు కలిసికట్టుగా మహిళాదినోత్సవాన్ని జరుపుకుంటుంది మహిళల ప్రతిభకు పట్టం కడుతున్నారు. అన్ని రంగాలలో మహిళలు పని చేస్తుంటారు. ప్రతి ఒక్కరికి కూడ వారివారి వృత్తి ఒక సవాల్‌గా వుంటుంది. వారు ఓ గృహిణిగా బాధ్యతల్ని సమయాకం చేసుకుంటూ పిల్లలు, భర్త, అత్తమామలందర్నీ ఒకత్రాటి మీద నడిపిస్తుంటారు. అందుకే ఓ సినీ కవిగారు అంటారు. కార్యేషుదాసి, కరణేసుమంత్రి, భోజ్యేషుమాతా. అపురుపమైనదమ్మ ఆడజన్మ ఆ జన్మకు పరిపూర్ణత ఇల్లాలమ్మ. మగవాని బతుకులో సగపాలు తనదాగి జీవితం అంకితం ఫలం మన నేటి స్వేచ్ఛకు మూల ఫలం' అన్నారు ఓ కవిగారు. అంటే కదండీ మనం నేడుయింత స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నామంటే ఎంతోమంది త్యాగధనులు ఫలితమే. వారిలో మహిళామణులు కూడ అధికంగానే వున్నారని చెప్పాలి. బ్రిటిష్‌వారి దాస్యస్రుంకలాల నుంచి విముక్తి సాధించారు. ఎందరో మహిళలు వీరంతా దేశ స్వాతంత్ర్యంకోసం కుటుంబాన్ని కూడ త్యాగం చేశారు. ఈ తరం యువతకు మహిళాస్వాతంత్ర్య సమరయోధుల త్యాతలను గుర్తుచేద్దాం. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజనీనాయుడు అఖిల భారత కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళ అధ్యక్షురాలు, తొలి మహిళా గవర్నరు కూడ. మంచి కవయిత్రి క్విట్ ఇండియా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. దుర్గాబాయే దేశ్‌ముఖ్ ఈమె గొప్ప స్వాతంత్ర్యసమరయోధురాలు సంఘసంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక కార్యకర్తగా సత్తా చాటిన మహిళ. అలాగే వీరత్వానికి ప్రతిరూపం ఝాన్సీ లక్ష్మిబాయ్. కత్తిపెట్టి శివంగిలా కదనరంగంలోకి దూకింది. 1857లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్పవీర వనిత. ఐరాస్ జేటికి చెందిన మహిళ అనిబిసెంటు. ఆమె మహిళ హక్కుల ఉద్యమవాది రచయిత్రి. పోలీసుల అత్యాచారాలకు గురైన మహిళలకు సేవచేశారు. ఎందరో మహిళలు ధీరవనితలు స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇలా అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్న, మహిళలను చూసి మనవజాతి మనుగడకే ప్రాణంపోసిందిమగువ. రాగంలో అనురాగంలో తరగాని పెన్నిది మగువ. లక్ష్మిగా ఝాన్సి లక్ష్మిగా సమర రంగాన దూకింది. అంటూ మహిళామ తల్లుల్ని కీర్తించారు సినీ మహాకవిగారు. ఇంతటి ఘనకీర్తిని సాధించి భారతమాత ఋణం తీర్చుకుంటున్నా మహిళలు మహారాణులందరికి మహిళాదినోత్సావ శుభాకాంక్షలు,

**- పింగళి భాగ్యలక్ష్మి**



# సప్తవర్ణ శోభితం 'హోలీ'

**ప్రాచీన భారతదేశంలో జరుపుకునే కొన్ని వసంత ఋతు పండుగలలో హోలీ చాలా ముఖ్యమైనది. ఈ పండుగ ఎలా, ఎప్పుడు, మొదలయ్యిందో చెప్పడం కష్టమే. సంస్కృత మరియు ప్రాకృత గ్రంథాలలో కుప్పలు కాల్చే పండుగ (భోగిమంటలహోలీ) మరియు (రంగుల హోలీ) అని పిలువడం మనం గమనించవచ్చు.**

అసలు 'హోలీ' అనే పదం ఉత్పత్తి గమనిస్తే ఇది సంస్కృతం నుండి వచ్చిన పదం. హోలాకా నుండి ఉధ్బవించింది. సంస్కృత నిఘంటువులు 'హు' అనే ధాతువునుండి పొందాయి. అంటే అర్థం అర్పించడం. ప్రత్యేకంగా చెప్పాలంటే యజ్ఞ సమయంలో అగ్నిలో ఉంచడం ద్వారా దేవతలకు నైవేద్యాన్ని సమర్పించడం. ఇది హోలీరోజున వెలిగించే భోగిమంటకు సూచన. అధర్వణ వేదంలోని 'పరిశిష్ట'లోని ఒక శ్లోకం ప్రకారం ఇది భోగి మంటల హోలీగా సూచించబడగా ప్రస్తుతం అది పాల్గుణ మాసం పౌర్ణమి రాత్రి పండుగగా పేర్కొనటం జరుగుతుంది. వేద గ్రంథాలలో రంగుల హోలీకి ప్రత్యక్ష ప్రస్తావనలు అంతగా లేనప్పటికీ 'తైత్తిరీయ అరణ్యక'లోని ఒక శ్లోకం రంగుల హోలికి కొంత పోలికతో వసంత ఋతువును సూచిస్తుంది. వసంతం 'నీటిలో నైపుణ్యం అని భట్ట భాస్కరుడు అంటాడు. ఎందుకంటే వసంత ఋతువులో ప్రజలు నీటిని ఇష్టపడతారు కాబట్టి. ఉత్తర భారత దేశంలో జరుపుకునే హోలీ, తమిళనాడులోని కోయంబత్తూరు ప్రాంతంలో జరుపుకునే ఉల్లి మరియు పురాతన సమీప ప్రాచర్యంలో జరుపుకునే పురుల్లి పేర్లు మరియు ఇతి వృత్తంలో ఒకేలా ఉంటాయి. వసంత ఋతువును స్వాగతిస్తూ దాని ఆగమనాన్ని జరుపుకునే క్రమంలో భారత దేశంలో అత్యంత ప్రాచుర్యం కల్గిన పండుగలలో హోలీ ముఖ్యమైనది. చెడుపై మంచి సాధించిన విజయాన్ని కూడ హోలీ పండుగ సూచిస్తుంది. హిరణ్యకశపుని సోదరి హోలిక చంపబడింది. దీనిని స్మరించుకోవడం కోసం హోలిక దిష్టిబొమ్మను దహానం చేయడం లేదా రాత్రి పూట భోగిమంటలు వేయడం చేస్తారు. ప్రతి సంవత్సరం మార్చిలో వసంత ఋతువు రాకను స్వాగతించడానికి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటారు. అగ్ని దహించడానికే కాదు,



కొత్త ఆరంభానికి సూచిక కూడా అందుకే మనం ప్రతి శుభకార్యాన్ని దీపారాధనతో ప్రారంభిస్తాం. వైదిక కాలంలో ఈ పండుగను నన్నావేష్టి యజ్ఞం అనేవారు పొలంతో సగం పండి, సగం పచ్చిగా ఉన్న ధాన్యం సేకరించి హోమంచేసి ప్రసాదంగా స్వీకరించేవారు. ఆ అన్నం హోలీ అనబడేది. అందువల్లే ఈ పండుగను హోలికోత్సవం అనేవారు. పురాణాల ప్రకారం మన్మథుడు దహింపబడిన రోజే హోలి. ఇది మానవుల్లోని కోర్కెలను దహించివేసే పవిత్ర దినంగా రూపొందింది. ఈ రోజున వసంతోత్సవాన్ని అందరూ వివిధ రంగునీళ్లు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో జరుపుకుంటూ దీనిని కాముని పున్నమి అనే పేరుతో పిలుస్తారు. ఈ రంగుల పండుగను దేశంలోనే కాక నేపాల్, బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర ప్రాంతాలలో 'ధోల్‌యాత్ర' వసంత ఉత్సవం పేరుతో జరుపుకుంటారు. ఆనందం, ఆరోగ్యం కలపోసిన పండుగిది రంగోలి అనగానే వయోబేధం లేకుండా పిల్లలు, యువకులు వృద్దులు ఒకరిపై ఒకరు రంగులు చలుకుని ప్రేమను అనురాగాన్ని పరస్పరం పంచుకుని ఆనందిస్తారు. వసంతకాలం వాతావరణంలో మార్పులు జరగడం వలన వైరల్ జ్వరాలు, జలుబు, కఫసంబంధ వ్యాధులు వ్యాపించడం వల్ల వాటి నివారణకు సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వలన అవి ఔషధాలుగా పనిచేస్తాయని ప్రజల నమ్మకం సంప్రదాయ రంగులను నిమ్మ, కుంకుమ, పసుపు మారేడు ఆకులను ఉపయోగించి తయారు చేసేవారు. ఆ రంగులు ఆరోగ్య పరిరక్షణను ఎంతగానో దోహదం చేసేవి. కాని ఈనాడు తయారుచేసే రంగులన్నీ రసాయనలే. వాటి ఉపయోగం హానికరంగా మారుతుంది. అటువంటి రంగులలోకి పోకుండా ప్రకృతి సిద్ధమైన రంగులను చల్లుకుని ప్రేమానురాగాలను పంచుకుని ఆనందంగా హోలీని జరుపుకుందాం. ప్రపంచంలోని రంగులన్నీ ఒకేచోట కనిపించే పండుగగా హోలీ అందరికీ ప్రియమే. హోలీ రోజు ఒక్క రంగులనే పరిమితం కాకుండా స్నేహితులతో బంధువులతో కలిసి ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేస్తారు అందరూ. పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకుంటూ ఈ పండుగను ఆహ్లాదకర వాతావరణంలో అరమరికలు లేకుండా జరుపు కుదాం పర్యావరణాన్ని కలుషితం కాకుండా ఉంచుతామని ప్రతినబునుదాం.

**- రేపాక రఘునందన్**

# సేంద్రియ రంగులు సులువుగా..



రంగేలి హోలి.. హంగామా ఖేలి సరే.. రక్షణ సంగతేంటి.. మార్కెట్‌లో దొరికే రంగుల్ని నమ్మి సమస్యలు తెచ్చుకుందామా? కాస్త సమయం కేటాయిస్తే.. ఎలాంటి చింతా లేకుండా పండుగ చేసుకోవచ్చు. సమయం దేనికి అంటారా.. అదేనండి రంగులు తయారు చేసుకోడానికి.. వంటింట్లో దొరికే సామాగ్రితో సేంద్రియ రంగులను సులువుగా తయారు చేసుకోవచ్చు. సమయం దేనికి అంటారా.. అదేనండి రంగులు తయారు చేసుకోడానికి.. వంటింట్లో దొరికే సామాగ్రితో సేంద్రియ రంగులను సులువుగా తయారు చేసుకోవచ్చు ఎలానో చూసేయండి మరి..

**గులాబీ..** బీట్‌రూట్‌ను గ్రైండ్ చేసుకుని రసం తీసుకోవాలి. మొక్కజొన్న పిండిలో రసాన్ని కలిపితే గులాబీ రంగు రెడీ. బీట్‌రూట్‌కి బదులుగా గులాబీ, మందార పువ్వులు కూడా వాడొచ్చు.

**ముదురు గులాబీ..** బీట్‌రూట్‌ను, గులాబీ రెక్కలను ఉడకబెట్టి రాత్రంతా నిల్వ ఉంచాలి. పొద్దున దాన్ని పిండిలో కలిపితే ముదురు గులాబీ రంగు వస్తుంది.


**పచ్చ...** పాలకూరను మెత్తగా గ్రైండ్ చేసుకుని రసం తీసుకుని.. దాన్ని మొక్కజొన్న పిండికి కలిపితే సరి.

**నారింజ...** కాస్త ఆరెంజ్ రంగు ఫుడ్‌కలర్‌ని నీటిలో కలిపి.. దాన్ని పిండిలో కలిపితే నారింజ రంగు తయారైపోతుంది. క్యారెట్‌నూ దీని తయారీకి వాడొచ్చు.

**నీలం...** రెడ్ క్యాబేజీ.. సూపర్ మార్కెట్లో దొరుకుతుంది. దాన్ని గ్రైండ్‌చేసి.. పిండిలో కలిపితే నీలం రంగు ఇట్టే వచ్చేస్తుంది.

**పసుపు..** పసుపులేని వంటిళ్లు ఉంటుంది.. నీళ్లలో పసుపు కలిపి దాన్ని పిండిలో వేస్తే సరి. శెనగ పిండిని కూడా వాడొచ్చు. బంతి పూలనూ వాడి రంగును చేయొచ్చు. ఇలా తయారు చేసినవి రెండు, మూడు రోజులు ఎండలో పెడితే.. అదిరిపోయే సేంద్రియ రంగులు తయారైపోతాయి. సువాసన కోసం కాస్త టాల్కం పౌడర్‌ని కలపొచ్చు. మొక్కజొన్న పిండే కాకుండా గోధుమ, ఆరోరూట్ పిండ్లనూ రంగుల తయారీకి వాడొచ్చు. ❑

# మీ దుస్తుల ఎంపికలో చిట్కాలు..



నిత్యం ఆఫీసుకో, కాలేజీకో.. వెళ్లేటప్పుడు మన దగ్గర ఎన్ని దుస్తులు ఉన్నా లేనట్లే అనిపిస్తుంది. ఇలాంటి భావన నుంచి బయటపడాలంటే.. ఈ చిట్కాలు పాటించి చూడండి.

- వీరెలాంటి దుస్తులు వేసుకుంటే ట్రెండీగా కనిపిస్తారన్న సంగతి కాసేపు పక్కన పెట్టండి. ముందు మీ ఒంటి తీరుకు తగ్గట్లు ఏవి సౌకర్యంగా నప్పుతాయో చూసుకోండి. ఇతరులు వేసుకు న్నారనో, ఎదుటివారిలా కనిపించాలనో ప్రయత్నం చేయడం కంటే.. మీకు సరిపోయేవి కడితేనే అందంగా కనిపిస్తారు.
- ఏ రోజుకారోజు కొత్తగా కనిపించాలంటే.. దృష్టిపెట్టాల్సింది దుస్తులమీదే అయినా, కొత్తవి కొనమని కాదు. ఉన్నవాటినే రంగులూ, డిజైన్ల వారీగా విభజించి.. మిక్స్ అండ్ మ్యాచ్ వేసుకోవచ్చు. లేదంటే ఉన్నవాటిని రెండువారాల ప్రణాళికకు సరిపడా సర్ది పెట్టుకోవాలి. ఒకవేళ మీ దగ్గర అన్ని లేవనుకుంటే వారానికైనా ప్లాన్ చేసు కోవచ్చు. ఆ వరుస క్రమం తప్పకుండా వేసుకుంటే.. ఒక సారి వాడిన డ్రెస్‌ని తిరిగి రండువారాల తర్వాతే వేసుకో గలం. అప్పుడు అన్నీ పాతవే అన్న భావన రాదు.
- అందరికీ అన్నీ నప్పవు. మీ శరీరాకృతి, ఛాయ వంటివాటికనుగుణంగా మీకంటూఓ స్టైల్ స్టేట్‌మెంట్ అలవాటు చేసుకోండి. రంగుల్లోనో, డిజైన్లలోనో ప్రత్యేకతను చూపించండి. అప్పుడు మీరేం వేసినా ఇతరులకంటే భిన్నంగా కనిపిస్తారు. కొత్తరకాలు లేవన్న ఇబ్బంది ఉండదు. ❑

# తోకకు వేలాడే గంట

శ్రీరామ వనవాస ఘట్టం. తండ్రి దశరథుడు పినతల్లి కైకకు ఇచ్చిన మాట ప్రకారం తమ్ముడు భరతుని పట్టాభిషేకం కోసం అడవులకు వచ్చాడు రాముడు, తోడుగా సీతమ్మ తల్లి, నీడగా లక్ష్మణుడు, మునుల దర్శనాలతో, ఋషిపుంగవుల దివ్యోపదేశాలతో, పచ్చపచ్చని పరిసరాల్లో సాగుతున్న వనవాసంలో అనుకోని ఘటన సీతమ్మ అపహరణ. ప్రాణప్రదురాలైన భార్యను వెదుకుతూ బయల్దేరిన రామచంద్రునికి వానరులైన సుగ్రీవుడు, హనుమంతునితో స్నేహం కుదరింది. వానరరాజుగా అన్న స్థానంలో కూర్చున్న సుగ్రీవుడు సీతమ్మ జాడ కనిపెట్టడానికి నలుదిక్కులకూ వానరుల్ని పంపాడు. రావణ లంకలో ఉన్న అమ్మ జాడను హనుమన్న కనిపెట్టాడు. యుద్ధం తప్ప వేరే మార్గం లేదని నిర్ణయించిన రాముడు కపిసైన్యాన్ని, భల్లూక పటాలంతో జతకూర్చాడు. ఇద్దరు మానవుల కోసం యుద్ధానికి సిద్ధపడ్డాయి కోతులు, ఎలుగుబంట్లు. రామ-రావణ యుద్ధం ఘోరంగా సాగుతోంది. రామలక్ష్మణుల బాణధాటికి, కపివీరుల ప్రతాపానికి ఎందరో రాక్షస వీరులు రాలిపోయారు. రావణాసురుని కుమారులు కూడ ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఇక మిగిలింది ఇద్దరే. రావణుడు-కుంభకర్ణుడు. హాయిగా నిద్రపోతున్న కుంభకర్ణుడు అన్న కోసం యుద్ధరంగానికి వచ్చాడు. కుంభకర్ణుడు మహాకాయుడు. నేలపై నిలబడితే, తల ఆకాశంలోకి వెళ్లిపోతుంది. అంతటి భారీ దేహం వాడిది. విశాలమైన, ఎత్తైన మహారథంలో కూర్చుని యుద్ధానికి వచ్చాడు. ఆ రథం పైభాగంలో ఉన్న గొడుగుకు చిన్ని చిన్న గంటలు కట్టివున్నాయి. అవి గలగలా శబ్దం చేస్తుండగా, వికటాట్టహాసంతో వానరులపై విరుచుకుపడ్డాడు కుంభకర్ణుడు. ఘోరమైన పోరు తర్వాత రామబాణం దెబ్బకు నేలకూలాడు. రథం నుండి కిందకు పడుతున్న సమయంలో కుంభకర్ణుడి చెయ్యి తగిలి ఒక గంట కింద పడింది. దాని కింది వెయ్యి సింగిలీక కోతులు గుంపుగా ఉన్నాయి. రాముడు హనుమతో కలిసి అక్కడికి వెళ్ళిడు. 'సుందరే సుందరం కపి' ముద్దైన కోతి తోకకు ముచ్చటైన గంట. మురిపెంగా చూసాడు ముగ్ధమోహనుడైన రాముడు. 'హనుమా! రాముడు మాట తప్పడు అనడానికి ఉదాహరణగా నిలిచే ఈ సింగిలీకె కోతుల కథకు గుర్తుగా, తోకతో గంటను కలిగిన నీ రూపాన్ని ఎవరు చేతులారా అర్చిస్తారో, మనసారా ప్రార్థిస్తారో వారికి నా అనుగ్రహం రెండింతలుగా లభిస్తుంద'ని వరమిచ్చాడు శ్రీరాము డు. వాలంలో ఘంటను కలిగిన వానరశ్రేష్టుణ్ణి దర్శించే ప్పుడు, పూజించేప్పు డు ఈ సింగిలీక కథను గుర్తుచేసు కోండి. ' సింగిలీక వరదా.. శ్రీరామచంద్రా' అని ప్రార్థించండి. ❑

ఆధ్యాత్మికం

# డబ్బు పొదుపులో ప్రణాళిక

వంటా వార్పూ పిల్లల పెంపకమే కాదు, పొదుపు ఉద్యమం కూడా ఇల్లాలి బాధ్యతే. ఇంటికి సంబంధించిన వస్తువులన్నీ కొనుక్కోవడం, ఇంటిల్లిపాదికీ ఏ కొరతా లేకుండా చూచుకోవడం, డబ్బువ్యవహారాలు చక్కబెట్టు కోవడం లాంటివన్నీ ఆమె దక్షతకు సంబంధించినవే. ఈ నేపథ్యంలో ఆర్థిక నిపుణుల సూచనలు కొన్ని...



- మీ రాబడి ఎంత, ఖర్చులు ఏమిటి అనేది ప్రణాళిక వేసుకోండి. చేస్తున్న ఖర్చులన్నీ డైరీలో రాయండి. డబ్బు దుబారా అవుతోంది అనిపించినప్పుడు డైరీ చూసి అనవసరం అనిపించినవాటిని తగ్గించేయండి.
- మీ ఆదాయం ఎంతైనా కానీయండి. అందులో 30 శాతం కచ్చితంగా ఆదా చేయండి. లేదంటే రేపటి రోజున ఆర్థిక కష్టాలు తప్పవు. కేవలం పొదుపు చేస్తే సరిపోదు. మీకు తెలిసిన రంగంలో ఆ సొమ్మును పెట్టుబడిగా పెట్టండి. అలాగే మీ పిల్లలు కూడా ప్రతి నెలా కొంత మొత్తాన్ని సేవింగ్ ఎకౌంట్‌లో వేసేలా తర్ఫీద్వండి.
- వెచ్చాల దగ్గర నుంచి పిల్లల చదువులు, వైద్య ఖర్చులు.. ఇలా అన్నిటికీ బడ్జెట్ చేయండి. కోరికలకు, అవసరాలకు మధ్య తేడాను పిల్లలకు వివరించి చెప్పండి. ఇది గనుక తెలిస్తే ఉన్నంతలోనే ఖర్చులు పెంచుకోకుండా సుఖంగా జీవనం సాగుతుందని అర్థం చేసుకుంటారు.
- మార్కెట్‌లో ఆకర్షణీయంగా కనిపించేవాటి మీద మనసు పారేసుకోవద్దు. ఏమేం కావాలో చిట్టా రాసుకుని వెళ్లి అవి మాత్రమే కొనండి. చూపులకు కళ్లాలు వేయకపోతే డబ్బులకు రెక్కలొచ్చేయడం తథ్యం. వీలైనంత వరకూ డెబిట్, క్రెడిట్ కార్డులు ఉపయోగించొద్దు.
- ఎంత రాబడి ఉన్నా సరిపోక అప్పులు చేసేవాళ్లున్నారు. కొద్ది ఆదాయంలోనే పొదుపుగా సంసారాన్ని నడిపే వారూ ఉన్నారు. కచ్చితంగా రెండేవారే మనకు ఆదర్శం కావాలి. ❑

చెలి చిట్కా

చర్మంపై ఎర్రని దద్దుర్లు దురద వచ్చినప్పుడు వేణ్నీళ్లలో ఓట్‌మిల్ పొడిని వేసి అరగంటయ్యాక సమస్య ఉన్నచోట రాస్తే ఉప శమనం లభిస్తుంది. ❑



# రంగుల పండగలో చల్ల చల్లగా..



**పుచ్చకాయ, కీరతో....**

**కావాల్సినవి :** పుచ్చకాయ ముక్కలు - మూడు కప్పులు, కీరా - అరకప్పు, నిమ్మరసం-నాలుగు చెంచాలు **తయారీ :** మిక్సీలో కీరా, పుచ్చకాయ ముక్కలు, నిమ్మరసం వేసి మెత్తగా బ్లెండ్ చేసుకోవాలి. రుచికోసం తేనె కలపొచ్చు లేదంటే.. వడ కట్టుకుని అలానే తాగేయొచ్చు. ఎండ నుంచి చక్కని ఉపశమనం ఇవ్వడంతోపాటు చెమట కారణంగా కోల్పోయిన పోషకాలనీ అందిస్తుంది.

**జల్‌జీరా ...**

**కావాల్సినవి :** పుదీనా ఆకులు-గుప్పెడు, కత్తిమీర-గుప్పెడు, ఐస్‌క్యూబ్స్, అల్లం-చిన్నముక్క, జీలకర్ర, రెండు చెంచాలు, ఆమ్‌చూర్ పొడి-అరచెంచా, నల్లుప్పు-తగినంత, నీళ్ల రెండున్నర గ్లాసులు, నిమ్మ-అరచెక్క, మిరియాల పొడి-అరచెంచా. **తయారీ :** కడాయిలో జీలకర్రని దోరగా వేయించుకోవాలి. చల్లారాక వాటిని మెత్తగా పొడి కొట్టుకోవాలి. మిక్సీలో కొత్తిమీర పుదీనాలని మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఈ




పేస్ట్‌కి తగినన్ని నీళ్లు కలపాలి. ఒక జగ్‌లో తగినన్ని ఐస్‌కూ ్యబ్స్ తీసుకుని.. సన్నగా తరిగిన అల్లం, పుదీనా పేస్ట్, జీలకర్రపొడి, ఆమ్‌చూర్‌పొడి, నల్లుప్పు, రెండు గ్లాసుల నీళ్లు, నిమ్మరసం, మిరియాలపొడి వేసి బాగా కలపాలి. చల్లచల్లని జల్‌జీరా సిద్ధం. దాహార్తిని తీర్చడంతోపాటు వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

**కొబ్బరితో....**

**కావాల్సినవి :** కొబ్బరినీళ్లు-ఈ కప్పులు, లేత కొబ్బరి మీగడ-అర కప్పు, ఫైనాపిల్ ముక్కలు-అరకప్పు, పంచదార-చెంచా, ఉప్పు-చిటికెడు.

**తయారీ :** కొబ్బరినీళ్లు, కొబ్బరి మీగడ, సన్నగా తరిగిన ఫైనాపిల్ ముక్కలు, పంచదార, ఉప్పు వీటిని మిక్సీలో మెత్తగా స్మూథీగా మాదిరిగా చేసుకుని, చల్లగా సర్వ్ చేసుకోవాలి. చెమ్మట కారణంగా శరీరం కోల్పోయిన పోషకాలని తిరిగి అందిస్తుందీ పానీయం. ❑

## సౌతిండియా హీరోయిన్‌పై మనసు పారేసుకున్న శుభ్‌మన్ గిల్!

**న్యూఢిల్లీ:** టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తనకు ఇష్టమైన సెలబ్రిటీ ఎవరో చెప్పాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శుభ్‌మన్‌గిల్ చెప్పిన సమాధానం ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌బ్యూటీ సారాఅలీఖాన్ పేరు చెప్పకుండా సౌతిండియన్ స్టార్ హీరోయిన్ రష్మిక మంధన్న అంటే తనకు చాలా ఇష్టమని గిల్ పేర్కొన్నాడు. దాంతో ఫ్యాన్స్ రష్మిక, గిల్ ఫొటోలతో నెట్టింట వైరల్ చేస్తున్నారు. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్, రష్మిక పేర్లు ట్రెండింగ్‌లో నిలిచాయి. టాలీవుడ్ టాప్ హీరో విజయ్ దేవరకొండ లవర్‌పైనే శుభ్‌మన్‌గిల్ మనసు పారేసుకున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఓ చానెల్‌లోమాట్లాడిన శుభ్‌మన్‌గిల్ ఇష్టమైన నటిఎవరు? అని అడగ్గా ముందుగా సమాధానం దాటవేయడానికి ప్రయత్నించాడు. కానీ హోస్ట్ పట్టుబట్టడంతో ఓపెన్ అయ్యాడు. తనకు రష్మిక మంధన్న అంటే ఇష్టమని స్పష్టం చేశాడు. ఇక రష్మిక రియాక్షన్‌కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్‌తో శుభమన్‌గిల్ ప్రేమాయణం నడుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఒకరినొకరు ఫాలో అవడంతో పాటు ఒకే తరహా పోస్ట్‌లు పెట్టడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. అయితే కొద్ది రోజులకు ఈ ఇద్దరూ విడిపోయారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత గిల్ బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్‌అలీఖాన్ కూతురు సారా అలీఖాన్‌తో డేటింగ్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ రూమర్లను నిజం చేస్తూ ఈ ఇద్దరూ కలిసి కాఫీ షాపులకు వెళ్లడం, డిన్నర్లు చేయడం వంటి పనులు మీడియాకు చిక్కడంతో ఇద్దరిమధ్య ప్రేమ నిజమేననే ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలోనే శుభ్‌మన్‌గిల్ తన క్రష్ రష్మిక మందన్న అని తెలపడం మరో చర్చకు దారి తీసింది. అయితే సారా అలీఖాన్‌తో ఉన్న ప్రేమాయణాన్ని సైడ్ ట్రాక్ ఎక్కించడానికే గిల్ ఇలా రష్మిక పేరు చెప్పాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. కన్నడ సినిమా కిరాక్ పార్టీతో నటిగా ఆరంగేట్రం చేసిన రష్మిక తెలుగు సినిమాలతో పాపులర్ హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. గీతాగోవిందంతో పాటు పుష్ప సినిమా ఆమెను స్టార్ చేసింది. ఇక పుష్ప సినిమాలోని శ్రీవల్లి కారెక్టర్ ఆమెను ప్యాన్ ఇండియా స్టార్‌గా నిలబెట్టింది. బాలీవుడ్‌లో పలు సినిమాలు నటించినా సక్సెస్ కాలేకపోయింది. ఇక రష్మిక మందన్న విజయ్ దేవరకొండతో డేటింగ్ చేస్తున్నట్లు రూమర్లు ఉన్నాయి.

## సెలెక్టర్లు రాజీనామా చేయాలి: గవాస్కర్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా సెలెక్టర్లపై టీమిండియా మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశాడు. జట్టు ఎంపిక సరిగ్గా చేయనందుకు బాధ్యత వహిస్తూ వారు రాజీనామా చేయాలని సూచించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మొదటి రెండు టెస్టుల్లో ఆస్ట్రేలియా ఘోరంగా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. పిచ్‌లను భారత్ తమకు అనుకూలంగా మార్చుకుందని, అందుకే విజయం సాధించిందని ఆసీస్ మాజీ అటగాళ్లు, ఆ దేశ మీడియా అక్కసు వెళ్లగక్కింది. అయితే ఇండౌర్‌లో జరిగిన మూడో టెస్టులో కంగారులు విజయం సాధించడంతో వారి నోళ్లకు తాళం పడింది. అయితే ఆస్ట్రేలియా సెలెక్టర్లను భారత మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఇటీవల తీవ్రంగా విమర్శించాడు. ఆస్ట్రేలియా మాజీ ఆటగాళ్లు, కొన్ని మీడియా సంస్థలు పిచ్‌ల గురించి ఆలోచించడం మానేసి సెలెక్టర్లు ఏం చేస్తున్నారో గమనించాలని సూచించాడు. చాలా మంది ఆసీస్ మాజీ ఆటగాళ్లు కొన్ని మీడియా సంస్థలు తమ ఆటగాళ్లను విమర్శిస్తున్నాయి. నిజానికి వాళ్లు టార్గెట్ చేయాల్సింది సెలెక్టర్లను మొదటి రెండు టెస్టులకు అందుబాటులో ఉంటారో లేదో తెలియనప్పుడు ఆ ముగ్గురు ఆటగాళ్లను ఎలా ఎంపిక చేస్తారు? అంటే సగం సిరీస్‌కు కేవలం 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారన్నమాట. అప్పటికప్పుడు హడావుడిగా స్పిన్నర్ మాథ్యూ కునెమన్‌ను రప్పించారు. అలాంటి స్పిన్నర్ అప్పటికే జట్టులో ఉన్నాడు. ఒకవేళ ఆ ఆటగాడు జట్టుకు అవసరం లేదనుకుంటే అతడిని ఎంపిక చేయడం ఎందుకు. తర్వాత అతడి స్థానాన్ని మరొకరితో భర్తీ చేయడం ఎందుకు? అంటే టీమ్ మేనేజ్‌మెంట్ 12 మంది ఆటగాళ్ల నుంచి 11 మందిని ఎంపిక చేసుకుంటుందా? ఇది మరీ విచిత్రంగా ఉంది. సెలెక్టర్లకు నిజంగా చిత్తశుద్ధి, బాధ్యత ఉంటే వారు రాజీనామా చేయాలి అని సునీల్ గవాస్కర్ వ్యాఖ్యానించారు. మార్చి 9 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆసీస్ మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది.

# ప్రధానుల రాకతో టిక్కెట్లు బ్లాక్ చేయలేదు

## అవన్నీ గాలి వార్తలే!: జిసిఎ




**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్ తొలి రోజు టికెట్లు ఆన్‌లైన్ వేదికగా అందుబాటులో ఉన్నాయని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. ఈ టెస్ట్ మ్యాచ్ చూసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌లు ముఖ్య అతిథులుగా రానున్నారు. ఇక ప్రధానుల రాక నేపథ్యంలో తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లను జిసిఎ బ్లాక్ చేసిందని ప్రచారం జరుగుతోంది. భద్రత నేపథ్యంలో టికెట్లు బ్లాక్ చేశారని కొందరంటే బిజెపి బిజెపి కార్యకర్తల కోసమే టికెట్లు అమ్మడం లేదని మరికొందరు కామెంట్ చేశారు. అయితే ఈ ప్రచారాన్ని జిసిఎ ఖండించింది. ఇవన్నీ గాలి వార్తలేనని స్పష్టం చేసింది. ప్రేక్షకులు లేకుండా టెస్ట్ మ్యాచ్‌ను నిర్వహిస్తే తమకు ఏం వస్తుందని ప్రశ్నించింది. టికెట్ల విషయమై జిసిఎ సెక్రటరీ అనిల్ పాటిల్ మీడియాతో మాట్లాడారు. నాలుగో టెస్ట్ తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లు బ్లాక్ చేశారని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదు. ఈ మ్యాచ్ తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లు బుక్‌మై షో యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే భద్రతా కారణాల వల్ల కొన్ని ఎంపిక చేసిన సీట్లలో మాత్రం ప్రేక్షకులను అనుమతించడం లేదు. మిగిలిన సీట్లు అభిమానులు యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు అని స్పష్టం చేశారు. మరోవైపు క్రికెట్ ఆస్ట్రేలియా సైతం అహ్మదాబాద్ టెస్ట్‌కు సంబంధించిన టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉన్నాయని ట్వీట్ చేసింది. ఇరు దేశాల ప్రధానులు రానున్న నేపథ్యంలో అహ్మదాబాద్ టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం అయిన నరేంద్రమోడీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుండగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటారని జిసిఎ భావిస్తోంది.

అంతేకాకుండా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఈ మ్యాచ్ ఫలితంతోనే సిరీస్ విజేత తేలనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు 2,1తో ఆధిక్యంలో ఉన్న భారత్, చివరి మ్యాచ్ గెలిస్తే సిరీస్‌తో పాటు వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోనుంది. ఇక ఇండోర్‌లో పూర్తిగా టర్నింగ్ ట్రాక్ తయారుచేసి ఐసిసిఆగ్రహానికి గురైన బిసిసిఐ చివరి టెస్ట్‌లో ఎలాంటి వికెట్ తయారు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వ్యక్తిగత కారణాలతో ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ స్వదేశం పయనం కాగా స్టీవ్ స్మిత్ తాత్కాలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. ఇండోర్ టెస్ట్‌లో తనదైన సారథ్యంతో జట్టుకు విజయాన్నందించాడు. నాలుగో టెస్ట్‌కు కూడా కమిన్స్ దూరమవడంతో స్మిత్ సారథ్యంలోనే ఆసీస్ బరిలోకి దిగనుంది.

## టెస్టుల్లో పూర్వపు ఫామ్ అందుకోని కోహ్లీ



**అతను త్వరలోనే భారీ స్కోర్లు చేస్తాడని నా నమ్మకం**

**మద్దతుగా నిలిచిన ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ రికీ పాంటింగ్**

**న్యూఢిల్లీ:** టీమిండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లి తన పూర్వపు ఫామ్ అందుకోలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మళ్లీ ఫామ్ అందుకున్నట్లే కనిపించినా కూడా టెస్టుల్లో మాత్రం అతని చెత్త ఫామ్ కంటిన్యూ అవుతూనే ఉంది. అయితే ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ రికీ పాంటింగ్ మాత్రం కోహ్లికి మద్దతుగా నిలిచాడు. టెస్టుల్లో కూడా కోహ్లి తన పూర్వపు ఫామ్ త్వరలోనే అందుకుంటాడని తేల్చి చెప్పాడు. గతంలో దాదాపు మూడేళ్లపాటు కోహ్లి ఫామ్‌లో లేడు. అప్పుడు కూడా పాంటింగ్ మాత్రం అతనికి మద్దతుగానే నిలిచాడు. కోహ్లి ఒక ఛాంపియన్ ప్లేయర్ అని, అలాంటి వాళ్లు కచ్చితంగా తిరిగి ఫామ్ అందుకుంటారని చెప్పాడు. ఇప్పుడు కూడా అతను అదే విషయం చెప్పాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లి పెద్దగా రాణించని సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు మూడు టెస్టులు ఆడిన కోహ్లి మొత్తమ్మీద కేవలం 111 పరుగులు మాత్రమే చేశాడు. అంతేకాదు, అంతకుముందు 50పైగా ఉన్న అతని టెస్టు సగటు కూడా 48కి పడిపోయింది. దీంతో అతన్ని కూడా జట్టులో నుంచి తీసేయాలని కొందరు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే వీళ్లందరికి భిన్నంగా పాంటింగ్ మాత్రం కోహ్లికి అండగా నిలిచాడు. ఖచ్చితంగా అతను పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వచ్చినట్లే టెస్టుల్లోనూ ఫామ్ అందుకుంటాడని స్పష్టం చేశాడు. కోహ్లి విషయంలో నేను ఎప్పటి నుంచో ఒకటే మాట చెప్తున్నా. అతని వంటి ఛాంపియన్ ప్లేయర్లు ఎలాగోలా మళ్లీ గాడిలో పడతారు. ప్రస్తుతానికి కొంచెం కరువులో ఉండొచ్చు. అతను పరుగులు చేయాలని మనం అంతా అనుకుంటాం. కానీ అతను చెయ్యలేకపోవచ్చు. కానీ కోహ్లి కూడా రియలిస్టే. ఒక బ్యాటర్ పరుగులు చేయలేకపోతుంటే అతనికి కూడా విషయం అర్థం అవుతుంది. అందుకే ప్రస్తుతం పరుగులు లేకపోవడం గురించి నేను పెద్దగా పట్టించుకోను. అతను త్వరలోనే భారీ స్కోర్లు చేస్తాడని నా నమ్మకం అని పాంటింగ్ తేల్చేశాడు. అలాగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇరు జట్లలోని బ్యాటర్లు అంత గొప్ప ఫామ్ చూపించడం లేదు. ఎవరూ భారీ స్కోర్లు చేయలేకపోతున్నారు. దీనిపై కూడా పాంటింగ్ మాట్లాడాడు. ఈ సిరీస్‌లో ఎవరి ఫామ్ గురించి నేను పట్టించుకోను. ఎందుకంటే ఈ పిచ్‌లు బ్యాటర్లకు పీడకలలు. మొదటి రెండు టెస్టుల్లో ఓడిన తర్వాత మూడోది గెలవడానికి ఆసీస్ అద్భుతంగా పుంజుకుంది. ఈ పిచ్‌లపై బ్యాటింగ్ ఎంత కష్టంగా ఉందో మనకు కనిపిస్తూనే ఉంది. ఇది జస్ట్ కొంచెం టర్న్ ఎక్కువ ఉండటం వల్ల వచ్చిన సమస్య కాదు. ఈ పిచ్‌లపై బౌన్స్ ఎలా ఉంటుందో ఎవరికీ తెలియడం లేదు. దీంతో ప్రతి బంతికీ బ్యాటర్లు గెస్ చేస్తూ ఉండాల్సి వస్తోంది. దీంతో పిచ్‌పై బ్యాటర్లకు నమ్మకం పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాటింగ్ చేయడం మామూలు విషయం కాదు అని పాంటింగ్ వివరించాడు.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 6:** ప్రపంచ దేశాలలో బంగారాన్ని అమితంగా కొనుగోలు చేసే దేశంగా భారత దేశానికి ఒకప్రత్యేకమైన స్థానం ఉంది. అయితే ఇటీవల కాలంలో బంగారం ధరల దూకుడుతో బంగారం కొనుగోలు చేయాలంటే భయపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి.



అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల కారణంగా బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. రెండేళ్ల గరిష్టానికి బంగారం ధరలు పెరిగి కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక ఈ సంవత్సరం ప్రారంభం నుంచి విపరీతంగా పెరిగిన బంగారం ధరలు, మధ్యలో అప్పుడప్పుడు కాస్త తగ్గినట్లుగా అనిపించినా, ఆ సంతోషం ఎంతోకాలం నిలవడం లేదు. మళ్లీ బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,550గా ఉంది. విజయవాడలో 10గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,550గా కొనసాగుతుంది. విశాఖ పట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,550గా ఉంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,950గా ఉండగా, 24క్యారెట్లు రూ.56,700లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,550గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,900లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,600లుగా ఉంది. ఇక బంగారంతో పాటు వెండి ధరలు హైదరాబాద్‌లో కిలో వెండి రూ.70వేలుగా కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69,900లుగా ఉండగా, ముంబైలో, బెంగళూరులో, చెన్నైలోనూ కేజీ వెండి ధర రూ.70వేలుగానే నమోదు అవుతోంది.

## టాప్-20 కంపెనీలపై ఆర్‌బిఐ నజర్!

**ముంబై, మార్చి 6:** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం తర్వాత రిస్క్‌లను ముందుగానే గుర్తించేందుకుబ్యాంకుల నుంచి అత్యధికంగా రుణాలు తీసుకున్న కంపెనీలపై ఫోకస్ పెట్టాలని ఆర్‌బిఐ నిర్ణయించింది.



దీంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అత్యధికంగా రుణాలు కలిగిన టాప్-20 వ్యాపార సంస్థలను నిశితంగా గమనిస్తోంది. వాటి లాభదాయకత, పనితీరు, ఆర్థిక లావాదేవీలపై ఎక్కువగా ఫోకస్ పెట్టింది. బ్యాంకుల నుంచి లేదా బయట ఇతర మార్గాల్లో రుణాలు, కంపెనీపై ఒత్తిడికి సంబంధించిన విషయాలను సెంట్రల్ బ్యాంకు గమనిస్తోంది. ప్రస్తుతం ఉన్న సాధారణ పర్యవేక్షణకు అదనంగా ప్రస్తుత పరిశీలనను రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేసింది. దీని వల్ల భారీ రుణాలకు సంబంధించిన సమాచారం రిపోజిటరీకి అందుతుంది. తాజా పర్యవేక్షణ విధానం ద్వారా వ్యాపారాలపై ఏదైనా ఒత్తిడి ఏర్పడుతున్నప్పుడు ముందుగా వాటిని కట్టడిచేసేందుకు ఉపయోగపడుతుందని రిజర్వ్ బ్యాంకు భావిస్తోంది. పైగా ఈ చర్యల వల్ల భవిష్యత్తులో బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లకు వాటి వల్ల నష్టం జరగకుండా కాపాడుకునేందుకు వీలుందని వారు అభిప్రాయపడుతున్నారు. కంపెనీలకు చెందిన వ్యాపార నమూనాతో పాటు వాటి పనితీరును వివిధ పారామితులను వినియోగించి లోన్ పోర్ట్‌ఫోలియోను అధ్యయనం చేయడానికి ఆర్‌బిఐ పర్యవేక్షణ తోడ్పడుతుందని తెలుస్తోంది. ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడానికి బ్యాంకింగ్ రంగం, వ్యక్తిగత బ్యాంకులపై నిరంతరనిఘా ఉంచుతున్నట్లు ఆర్‌బిఐ గత నెలలో ఒక ప్రకటన ద్వారా వెల్లడించిన విషయం విదితమే. దేశంలో వరుస బ్యాంకు మోసాలు నమోదు కావడం, ఐఎల్‌అండ్ ఎఫ్ఎస్ డిఫాల్ట్‌ల తర్వాత బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలపై నిఘాను రిజర్వ్ బ్యాంకు పెంచింది. ఇలాంటి వాటి పర్యవేక్షణ, నియంత్రణ కోసం సెంట్రల్ బ్యాంకు 2019లో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆయా విభాగాలు ఇలాంటి మోసాలు పెరగకుండా చూసేందుకు వ్యవస్థలను అప్రమత్తం చేసేందుకు కృషి చేస్తుంటాయి.

## వాహన రిటైల్ విక్రయాల్లో వృద్ధి



**న్యూఢిల్లీ, మార్చి 6:** ఫిబ్రవరి వాహన రిటైల్ విక్రయాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ద్విచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహన విభాగాల్లో గణనీయ అమ్మకాలు అందుకు దోహదం చేశాయని వాహన డీలర్ల సమాఖ్య ఫాడా వెల్లడించింది. అన్ని విభాగాల్లో కలిపి రిజిస్ట్రేషన్ల సంఖ్య 17,75,424 యూనిట్లకు చేరింది. 2022 ఫిబ్రవరిలో ఈ సంఖ్య 15,31,196గా ఉండగా, తాజాగా 16శాతం వృద్ధి నమోదైంది. ప్రయాణికుల వాహన రిటైల్ విక్ర యాలు 11శాతం పెరిగి 2,87,182 యూనిట్లకు చేరాయి. కొత్త మోడళ్ల విడుదల, సరఫరాలో వృద్ధి, బుకింగ్‌ల రద్దు తగ్గడం, పెళ్లిళ్ల సీజన్ ఆరంభం వంటి అంశాలు విక్రయాలు పెరగడానికి దోహదం చేసినట్లు ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. కొత్త ఉద్గార ప్రమాణాలు ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుండడం, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడం వల్ల ద్విచక్ర వాహనాలకు డిమాండ్ పెరిగినట్లు తెలిపారు. వాణిజ్య వాహన విక్రయాలు ఫిబ్రవరిలో 17శాతం పెరిగి 79,027 యూనిట్లకు చేరాయి. కొవిడ్‌కంటే ముందుతో పోలిస్తే మాత్రం ఇంకా 10శాతం పుంజుకోవాల్సి ఉంది. త్రిచక్ర వాహన విక్రయాలు 81శాతం పెరిగి 72,994గా నమోదయ్యాయి. ట్రాక్టర్ల విక్రయాలు కూడా 14శాతం పెరిగి 68,988 యూనిట్లకు పెరిగాయి.

## జీరో మోటార్స్‌తో హీరో మోటోకార్ప్ డీల్

**వాషింగ్టన్, మార్చి 6:** దేశీయ ద్విచక్రవాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ అమెరికాకు చెందిన జీరో మోటార్ సైకిల్స్‌తో జట్టు కట్టింది. ఈ రెండు సంస్థలూ కలిసి ప్రీమియం ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను ఉత్పత్తి చేయనున్నాయి. ఈ మేరకు హీరో మోటార్ కార్ప్, జీరో మోటార్ సైకిల్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ల తయారు చేయడంలో నైపుణ్యం ఉన్న హీరో మోటార్ సైకిల్స్ సంస్థ ఈ ఒప్పందం ద్వారా ప్రీమియం ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాల తయారీలో హీరో సంస్థకు సహకారం అందిస్తుంది. హీరో గతేడాది సెప్టెంబర్‌లో జీరో మోటార్ సైకిల్స్ సంస్థలో 60 మిలియన్ డాలర్ల మేరకు ఈక్విటీ పెట్టుబడి పెట్టింది. ఈ తాజా ఒప్పందం గురించి హీరోమోటోకార్ప్ చైర్మన్, సిఇఒ పవన్ ముంజాల్ మాట్లాడుతూ, జీరో మోటార్ సైకిల్స్‌తో తమ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన మైలు రాయి అని అభివర్ణించారు. ప్రపంచంలో అతిపెద్ద మోటార్‌సైకిల్ తయారీ సంస్థ అయిన హీరో మోటోకార్ప్‌ను తమ భాగస్వామిగా కలిగి ఉన్నందున సంతోషిస్తున్నామని జీరో మోటార్‌సైకిల్స్ సిఇఒ శామ్ పాస్చెల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో హీరో లక్ష్య సాధనకు మరింత దోహదం చేస్తుంది. హీరో సంస్థ ఇప్పటికే విడా వి1 పేరుతో ప్రీమియం ఎలక్ట్రానిక్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు అండగా నిలిచాయి. ఇన్ఫోసిస్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి వంటి దిగ్గజ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 456.88 పాయింట్లు పుంజుకొని 60,265.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 124.65 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కేన్సర్ చికిత్సలో ఉపయోగించే ఓ ఔషధానికి అలెంబిక్ ఫార్మాకు అమెరికా వైద్య నియంత్రణా సంస్థ అనుమతినిచ్చింది. దీంతో కంపెనీ షేరు సోమవారం 4.57 శాతం పుంజుకొని 525.75 రూపాయల వద్ద నిలిచింది. అదానీ గ్రూప్ కంపెనీ షేర్లలో ర్యాలీ కూడా కొనసాగింది. ఎసిసి, అంబుజా సిమెంట్స్ తప్ప మిగిలిన కంపెనీల షేర్లన్నీ కూడా లాభపడ్డాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ విల్మార్, ఎన్‌డిటివి వంటి షేర్లు భారీగా లాభపడ్డాయి.




# వాణిజ్యం

## అదానీ వ్యవహారంలో సెబీ తీరుపై రాజన్ స్పందన

**న్యూఢిల్లీ, మార్చి 6:** అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా రీసెర్చ్ సంస్థ సంచలన రిపోర్ట్ విడుదల చేసిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆ విధ్వంసం నుంచి గ్రూప్ కంపెనీలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. ఈ క్రమంలో వ్యవహారం దేశంలోని అత్యున్నత న్యాయస్థానం గడపకు చేరుకుంది. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ఈ వ్యవహారంలో జరుగుతున్న దర్యాప్తుపై ప్రశ్నలు లేవనెత్తాయి. మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. పన్నులను తప్పించుకునేందుకు చాలా మంది మారిషస్, కేమన్ ఐలాండ్ వంటి చోట్ల డమ్మీ కంపెనీలను ఏర్పాటు చేస్తుంటారని ఇప్పటికేచాలా సందర్భాల్లో ఈడీలాంటి సంస్థలు గుర్తించాయి. అయితే అదానీగ్రూప్‌కు సంబంధించిన కేసులో మారిషస్‌కు చెందిన అనుమానాస్పద సంస్థల యాజమాన్యంపై ఇంకా విచారణ చేయకపోవడంపై మార్కెట్ రెగ్యులేటర్ సెబీని ఆర్‌బిఐమాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ప్రశ్నించారు. నాలుగుమారిషస్ ఆధారిత ఫండ్స్ తమ మొత్తం 6.9 బిలియన్ డాలర్ల మూలధనంలో 90శాతం డబ్బును అదానీగ్రూప్ కంపెనీల్లోనే ఇన్వెస్ట్ చేసినట్లు తెలుస్తోందని ఈ విషయంలో ఎలాంటి విచారణ జరగనప్పుడు, దీనికి కూడా దర్యాప్తు సంస్థల సహాయం సెబీకి అవసరమా అని ప్రశ్నించారు. బూటకపు కంపెనీలకు డబ్బు మళ్లించి వాటిని తిరిగి దేశంలోకి తెచ్చారన్నది అమెరికా రీసెర్చ్ సంస్థ చేసిన అతిపెద్ద ఆరోపణల్లో ఒకటి. మారిషస్‌కుచెందిన ఎలారాఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, క్రెస్టా ఫండ్, అల్బులా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, ఎపిఎంఎస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ షెల్ కంపెనీలనీ ఆరోపణలు రావడంతో గత రెండేళ్లుగా స్కానర్‌లో ఉంది. అదానీ గ్రూప్ తన షేర్ల ధరను పెంచేందుకు షెల్ కంపెనీలను ఉపయోగించుకుందని హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ఆరోపించడంతో గత యేడాది జనవరిలో ఈ కంపెనీలు మళ్లీ వార్తల్లోకి వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ కొట్టి పారేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.